VOL. II.
No 3.

2ND MARCH, 1966
(WEDNESDAY)
14TH PHALGUN, 1887 S. E.

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

## CONTENTS

| | Pages |
|---|---|
| ORAL ANSWERS TO QUESTIONS .. .. | 177—203 |
| SHORT-NOTICE QUESTION AND ANSWER | 203—204 |
| WRITTEN ANSWERS TO QUESTIONS . . | 205—207 |
| MESSAGES FROM THE COUNCIL · | |
| *re* : The Andhra Pradesh (Telangana Area) Abolition of Inams Bill, 1966 .. . .. | 207 |
| *re*: The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1966 .. .. . .. | 207 |
| *re* : The Andhra Pradesh Shops and Establishments Bill, 1966 .. .. | 207 |
| POINTS OF INFORMATION: | |
| *re* : Centenary of late Sri Konda Venkatappayya Pantulu | 208 |
| *re* : Supply of Stationery articles etc , to M L.As .. | 208 |
| CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE: | |
| *re* Strike by the workers of the A C S. Mills, Guntakal | 208—211 |
| *re* . Dispute between the management and workers of Koutha Steel Products .. . | 211—212 |
| *re* : Hunger strike by Sri Chokalingam, General Secretary of the Praga Tools Ltd | 213—217 |

[P.T O]

PRINTED BY THE DIRECTOR OF PRINTING AND STATIONERY
AT THE GOVERNMENT SECRETARIAT PRESS
HYDERABAD, ANDHRA PRADESH
1966

Pages

PAPERS LAID ON THE TABLE:

Rules relating to the posts of Attenders, Peons and Ministerial staff under Local Library Authorities . 217—218

Special Rules regulating the appointment and conditions of Service of the Municipal Medical Officers of the Hyderabad Municipal Corporation under the Hyderabad Municipal Corporations Act, 1955 .. .. 218

Rules under Sub-Section (2) of Section 327 of the Andhra Pradesh Municipalities Act, 1965 .

1. Rules for the payment of honorarium to the Chairman and Conveyance Allowance to the Councillors .. .. 219

2. Rules for the grant of permissions to persons who have entered into leases or contracts with municipal councils .. .. .. 219

3. Rule for the temporary diversion of ear-marked funds .. .. .. .. 219

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1966-67 (General Discussion)—Not Concluded. 219—262

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

*OFFICIAL REPORT*

---

*Twenty-fifth day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## Wednesday, the 2nd March, 1966

The House met at Half-past Eight of the Clock

(MR. DEPUTY SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS

### ASSIGNMENT OF LAND FOR CULTIVATION IN BADANGI VILLAGE, BOBBILI TALUK

**682—**

* 1772 Q —*Sri P Gunnayya (Kothuru)* —Will the hon Minister for Revenue be pleased to State

(a) whether any proposal is under consideration of the Government to assign on lease-pattas to the landless poor for cultivation (for the purposes of greater food production in the present situation) nearly 200 acres of land previously taken for aerodrome in Badangi village Bobbili taluk which remains unused, and

(b) whether any applications for the assignment of the said lands have been received?

*The Minister for Revenue (Sri N Ramachandra Reddy)* —
(a) No, Sir

(b) No, sir

శ్రీ పి గున్నయ్య —అధ్యక్షా, బాడంగిదగ్గర 200 ఎకరాలు ఉన్నమాట వాస్తవమేనా? అక్కడ భూమిలేదు, దరఖాస్తులులేవని అంటున్నారు అక్కడ భూమి ఉన్నది అక్కడ ఉన్న హరిజనులు, పేదవారు 50.60 సంతకాలతో కలెక్టర్‌కు దరఖాస్తులుపెట్టి పంపించారు. కాబట్టి ప్రభుత్వం

పునర్విచారణ జరిపించి అధికాహారోత్పత్తికొరకు, పేదవారికి ఆ భూమి ఇప్పించటానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి —ఇది ప్రభుత్వభూమికాదు ఇది ఎయిర్‌ఫోర్స్‌కు సంబంధించిన భూమి అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారి స్వాధీనంలోఉంది ఈ ప్రభుత్వ స్వాధీనంలోలేదు

శ్రీ పి గున్నయ్య .—అధికాహారోత్పత్తికి కృషిచేయుమని ప్రతి చాలులోను పది విత్తనాలువేసి హెచ్చుపంట పండించమని ఇండియా గవర్నమెంట్‌వారుకూడ చెబుతున్నారు ఒక ఎకరంలో 10 బస్తాల చొప్పున ఆ 200 ఎకరాలలో ఎంతపంట పండించవచ్చునో ఆలోచించండి. మన ప్రభుత్వం రాయిమీదకూడ మొక్కలు మొలిపిస్తామంటున్నారు. ఇప్పుడు అక్కడ 200 ఎకరాలు నిరుపయోగంగాఉంది హెచ్చుపంట పండించటానికి, మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి రికమెండ్‌చేసి ఆ భూమి పేదవారికి ఇప్పిస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి :—అది 2 ఎకరాలుకాదు. 246 ఎకరాలు అది డిఫెన్స్‌కు ఎంతవరకు అవసరం ఉంటుందన్నది గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు తేల్చుకోవాలి అది వెంటనే అవసరము లేకపోతే, అది లీజ్‌కు ఇవ్వమని వారు ఎస్టేట్ మిలిటరీ ఆఫీసర్‌కువ్రాసి పంపిస్తారు. 1369–70లో మాత్రం 64 ఎకరాలు గ్రోమోర్‌ఫుడ్‌క్రింద లీజుచేసినమాట వాస్తవమే. కాని 65లో లీజు ఇవ్వకూడదని వ్రాసి పంపించారు. మరల ఒకవేళ లీజు కావాలంటే, స్టేట్ గవర్నమెంట్ మళ్ళీ ఇండియా గవర్నమెంట్‌కువ్రాసి అక్కడనుండి వారి అనుమతి పొందినట్లయితే లీజు ఇవ్వటానికి వీలవుతుంది. డిఫెన్స్ రిక్వయిర్‌మెంట్‌కు ఎంత అవసరం ఉంటుంది. ఇమీడియట్ రిక్వయిర్‌మెంట్‌కు ఎంత అవసరం ఉంటుంది అన్నది డిఫెన్స్ మినిస్ట్రీ తేల్చవలసిన అవసరం ఉంది

శ్రీ పి సుబ్బయ్య (యర్రగొందిపాలెం).—భూమిలేని పేదవారికి భూమి ఇవ్వమని అడిగినవుడల్లా, డిఫేన్స్‌వారికి రిజర్వ్ చేశామనిచెప్పి, పేదవారికి ఎక్కడా ఎసైన్‌మెంట్ జరగటంలేదు రెవిన్యూ ఆఫీసియల్స్ "అన్నిపనులు మమ్మల్నే చేయమంటున్నారు, మాకు పని ఎక్కువైంది. ఎసైన్‌మెంట్ చేయుమంటే ఎక్కడ చేస్తాము" అని అంటున్నారు. ఇట్టి పరిస్థితిలో ఎక్కడాకూడ పట్టాలివ్వటమన్నది జరగటంలేదు ఎడిషనల్ స్టాఫ్ ఇవ్వవలసిందిగా అడిగామని, కాని ప్రభుత్వం ఇవ్వటంలేదని వారు అంటున్నారు కాబట్టి వెంటనే ఎడిషనల్ స్టాఫ్‌వేసి, డిఫేన్స్‌వారికి ఎంతభూమి ఇస్తారో అది ఇతమిద్ధంగాతేల్చి, మిగిలిన భూమి పేదవారికి ఇవ్వటానికి ప్రభుత్వం ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అసలు ప్రశ్నకు గౌ. సభ్యులు అడిగిన ప్రశ్నకు సంబంధంలేదు. ఇది డిఫేన్స్‌కు సంబంధించినభూమి. వారు అడిగింది డిఫెన్స్‌కు సంబంధించిన పర్సనల్ విషయము. ఈ రెండూ మిక్సప్ చేస్తున్నారు. స్టేటు గవర్నమెంట్ స్వాధీనంలో ఉన్న భూమికూడ డిఫెన్స్ పరసనల్‌కు ఇవ్వవలసినదని ఉన్నది. ఆ విధముగా ఇవ్వవచ్చును. అయితే ఈ ప్రశ్న డిఫెన్స్ స్వాధీనంలో ఉన్న భూమి విషయము. ఇది ఎంతవరకు వారికి అవసరం ఉంటుంది, ఇప్పుడు ఇమీడియెట్ రిక్వయిర్‌మెంట్ ఏమిటి అన్నది డిఫెన్స్ మినిస్ట్రీ తేల్చవలసి ఉన్నది. అయితే ఇప్పుడు గౌ. సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ప్రతి జిల్లాలో ఎంతమంది డిఫేన్స్ పర్సనల్ ఉన్నారో వారికి భూమి కేటాయింపు చేసి, మిగిలింది లాండ్‌లెస్‌పూర్‌కు ఎసైన్ చేయవలసినదని ప్రభుత్వం ఉత్తర్వుచేసింది. అందులో ఎక్కడైనా జాప్యం జరిగితే దానిని త్వరగా జరిపించటానికి ప్రయత్నం చేయవచ్చును.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ).—రెండవ ప్రపంచ యుద్ధకాలంలో చాలాచోట్ల విమానాశ్రయాలు కట్టారు అవి ఇప్పుడు ఉపయోగంలేకుండాపోయాయి అక్కడ రోడ్స్ బ్రద్దలు కొట్టటం జరిగింది సెంట్రల్ గవర్నమెంట్ డిఫెన్స్ మినిస్ట్రీవారు ఆ విమానాశ్రయాలస్థలం రాష్ట్రప్రభుత్వాన్ని తీసుకోమని అడిగితే, ఆ భూములలో ఏవైనా ఎంతో ఎంక్రోచెన్ ఉంటే అవి వెకేట్ చేయించి మాకు ఇవ్వండి, అంతవరకు మేము తీసుకోము అని మన ప్రభుత్వం ఏమైనా చెప్పిందా? అలాకాకుండా, వెంటనే ఆ ప్రకారం భూమి తీసుకొని దేనికి ఉపయోగమైతే దానికి ఉపయోగించ టానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —అసలు ప్రశ్నకు మీ ప్రశ్నకు ఎట్లా సంబంధం ఉన్నది?

శ్రీ వంకా సత్యనారాయణ.—విమానాశ్రయాలలో ఉన్న భూములను గురించిన ప్రశ్న ఇది. రాష్ట్రంలో మొత్తంమీద విమానాశ్రయాలు చాలా ఉన్నవి అక్కడకూడ ఇట్లాంటి భూములు ఉన్నవి. ఈ విషయంలో సెంట్రల్‌గవర్నమెంట్ రాష్ట్ర గవర్నమెంట్ మధ్య కరస్పాండెన్స్ జరిగింది రాష్ట్రప్రభుత్వం అందులో ఎంక్రోచెన్ ఖాళీచేసి ఇస్తేగాని మేము పుచ్చుకోమని చెప్పారా లేదా అని అడిగితే, అది ఈ ప్రశ్నకు సంబంధం లేదని అంటారేమిటి?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ —ప్రత్యేకంగా దీనిని గురించి జరిగింది మీకు ఏదైనా గుర్తుఉందా? జనరల్‌గా అడిగితే ఉప ప్రశ్నలు ఎక్కువ అవుతాయి పర్‌టిక్యులర్, పర్‌టెయింట్ క్వశ్చన్ ఏమి ఉన్నదో అది అడిగితే బాగుంటుంది

శ్రీ వంకా సత్యనారాయణ.—విమానాశ్రయాలకు చెందిన భూములకు సంబంధించిన క్వశ్చన్ ఇది రాష్ట్రం మొత్తంమీద ఈ సమస్యఉంది ఈప్రభుత్వం ఈ అభిప్రాయాన్ని కేంద్ర ప్రభుత్వానికి వ్యక్తంచేసిందా అని అడిగితే, ఇది అసలు ప్రశ్నకు ఎలా సంబంధంలేదో అర్థం కావటంలేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) —సెప్టెంబరు 65 లో సైనికులకు భూములు ఇచ్చే విషయంలో ఒక జి ఒ ఇష్యూచేశారు. ఎన్నో సంవత్సరాలనుండి సాగుచేస్తున్న పేదవారిని ఆ భూములనుండి తొలగించి సైనికులకు ఇవ్వమని చెబుతున్నారు. బీదవారు సాగుచేసుకొంటున్న భూములనుండి వారిని తొలగించటంకాకుండా, ఆయా ప్రాంతాలలో ఉన్న భూస్వాములనుండిగాని, లేక పట్టాలు పొందటానికి అర్హతలేనటువంటివారినుండిగాని భూమి తీసుకొని వారిని ఆ భూములనుండి తొలగించి సైనికులకు ఇవ్వటానికి ప్రయత్నం చేస్తారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అసలు ప్రశ్నకు ఆ ఉపప్రశ్నకు సంబంధంలేదు. పర్‌టెయినింగ్ క్వశ్చన్ గురించి అడిగితే బాగుంటుంది

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):— ఈ గ్రామంలో ఉన్నటువంటి 246 ఎకరాల భూమిలో ఉన్నటువంటి ఎంక్రోచెన్ తీసివేస్తేగాని మేము ఆ భూమి స్వాధీనం చేసుకోమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి ఏదైనా చెప్పిందా?

శ్రీ ఎమ్. రామచంద్రారెడ్డి :—చెప్పలేదు.

శ్రీ పి. గున్నయ్య :—ఆ 246 ఎకరాలు నిరుపయోగంగా ఉంది కనీసం ఒక సంవత్సరం వరకైనా పేదవారికి ఆ భూమి లీజుకు ఇస్తే, ఆ ఒక సంవత్సరంలో పంట పండించుకోటానికి అవకాశం ఉంటుంది ఒక సంవత్సరం లీజు ఇవ్వటానికి ఏమిటి అభ్యంతరం ? ఆ ఒక సంవత్సరం ఆ భూమి దున్నుకొని, పంట పండించుకొని, తర్వాత విడిచిపెడతారు. అవిధమైన షరతులతోనైనా ఆ భూమి వారు సాగుచేసు చేసుకొనే అవకాశం కలుగజేస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి :—ఒక సంవత్సరం ఇవ్వటానికి అభ్యంతరంలేదు 10 సంవత్సరాలు ఇవ్వటానికి అభ్యంతరంలేదు అయితే ఆ భూమి గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారి స్వాధీనంలో ఉంది డిఫెన్స్ పర్పస్‌కు ఎంత భూమి ఉపయోగం ఉండదో అది లీజవుట్ చేయవచ్చును 1369-70 ఫసలీలో అట్లా చేసినారు ఇప్పుడుకూడ అట్లా చేయటానికి మీరు ఏదైనా అనుజ్ఞ ఇస్తారా అని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఇక్కడనుండి రికమెండ్ చేయవచ్చును వారు పర్మిషన్ ఇచ్చినప్పుడు అవి ఎసైన్‌మెంట్ చేయటానికి ఎలాంటి అభ్యంతరంలేదు

### ASSIGNMENT OF PATTAS TO HARIJANS IN RUSTUMBADA

683—

* 1615 Q.—*Sri P Shyamsunder Rao* (*Achanta*) :—Will the hon Minister for Revenue pleased to state:

(a) whether the Government have decided to give pattas to Harijans living in Government porambokes bearing R.S. Nos 504/3, 552/2 A, 608/3-B, 129, 38 and 550 in Rustumbada and 254/1 in Vilamparru village, Narasapuram taluk, West Godavari district,

(*b*) whether pattas have been given for the said lands; and

(c) if not, when that will be completed?

Sri N *Ramachandra Reddy* :—(a) There are proposals for the assignment of small plots of lands under occupation in all the survey numbers in Rustumbada and not in respect of R.S. No 254/1 of Ullamparru.

(*b*) No, Sir.

(c) In respect of the plots in Rustumbada, conversion proposals and sanction of lay-out plans, are being finalised for the issue of pattas.

శ్రీ పి. శ్యామసుందరరావు :—బ్రిటీష్ ప్రభుత్వ హయాములో వారు ఈ చెరువులకు సంబంధించి ఒక భాగానికి పట్టాలు ఇవ్వటం జరిగింది. అది జరిగి 18 ఏళ్ళు అయింది. ఇప్పుడు అక్కడ చెరువులులేవు. అవి పూడిపోయాయి. అక్కడ ఇండ్లు వేసుకొని ఉంటున్నారు. ఈ 18 ఏళ్లలో మనం రివాకి ఎందుకు పట్టాలు ఇవ్వలేదు. ఈరిప్రజెంటేషన్ ఇచ్చికూడ సంవత్సరం అయినది, కాని

ఇంతవరకు పట్టాలు ఇవ్వటం ఎందువల్ల జరగలేదు ? అవి తొందరగా పట్టాలు ఇవ్వటానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —ఏడు కేసులు రిఫర్ చేసినారు ఆరు కేసుల విషయంలో ఏమీ అభ్యంతరంలేదు కార్యక్రమం జరుగుతున్నది తొందరగా పట్టాలు ఇవ్వబడతాయి ఒక కేసులో మాత్రం అభ్యంతరం ఉన్నది

శ్రీ పి శ్యామసుందరరావు —అభ్యంతరం ఉన్నది చెప్పి పెట్టండి అది అభ్యంతరం లేనటువంటిది అయినప్పటికీ అభ్యంతరం అంటున్నారు అది క్రమంలోనికి తర్వాత తెలియజేస్తాను కాని మిగతావాటి విషయంలో సర్వే అయిన తర్వాతకూడ పట్టాలు ఇవ్వటానికి ఎందుకు ఆలస్యం చేస్తున్నారు ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —ఇప్పుడేమీలేదు ఒప్పు ఫార్మాలిటీస్ పూర్తి అయ్యాయి వీలైనంత త్వరలో పట్టాలు ఇవ్వబడతాయి

### Assignment of Gairan Lands of Papagai Village, Nagarkurnool Taluk

**684—**

* 1669 *Q*—*Sri P Mahendranath* (*Nagarkurnool*).—Will the hon Minister for Revenue be pleased to state

(a) whether it is a fact that the Revenue Divisional Officer, Nagarkurnool had passed orders for the assignment of gairan lands bearing S No 87 and 376 of Papagal village, Nagarkurnool taluk, Mahbubnagar district to the local Harijans as patta under Circular No 14 of 1954 through his office Proceedings No B/2784/61, No B/3443/61 and No B 2785/61, dated 9-4-1962; and

(b) if so, what are the reasons for not allotting the pattas to the allottees so far?

*Sri N Ramachandra Reddy*—(a) No, Sir

The Tahsildar, Nagarkurnool in his proceedings No B1-2784/61 assigned 26 acres 31 guntas out of S No 87/6, 7, 9 of Papagal village to six Harijans of the same village and in his proceedings No B1-2785/61 assigned 25 acres 27 guntas out of S No 376/4, 5, 6, 7 of Papagal village to another five persons Proceedings No B/3443/61 does not relate to assignment of lands but it is a current forwarded to the Tahsildar, Achampet in original for disposal.

(b) The patta granted to the Harijans jointly was recorded in the village records and the Harijans are in possession of the land. No action was however taken by the Tahsildar for granting patta to each of the individuals The Revenue Divisional

Officer, Nagarkurnool has further reported that when the cases were remanded to the Tahsildar, Nagarkurnool, he has taken action with regard to the lands occupied by Sri Venkat Reddy and Sita Reddy

Regarding the joint pattas granted to the Harijans, the Revenue Divisional Officer has reported that the Harijans did not insist for grant of patta on individual basis when the matter was enquired afresh

GAIRAN LAND

**685—**

* 1654 Q—*Sri P Mahendranath* —Will the hon Minister for Revenue be pleased to state·

(a) whether it is a fact that the gairan land bearing S No 344 of Gundur village, Kalwakurthy taluk, Mahbubnagar district is being cultivated by the local Harijans since last 15 years and their laoni applications are pending with the concerned Tahsildar from the year 1955, and

(b) if so, the reasons for this undue delay in disposing of these cases?

*Sri N Ramachandra Reddy*.—(a) It is a fact that the gairan land bearing S No 344 of Gundur village, Kalwakurthy taluk, Mahbubnagar district is being cultivated by six Harijans and that an extent of 25 acres 30 guntas out of the same has been granted to them and that the same has been implemented in the jamabandi of 1963.

(b) In view of (a) above this does not arise

శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఈ నంబరులో మిగతా భూమి assign చేయవలసింది లేదా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —25 ఎకరాల 30 కుంటలు యిచ్చినారు. పట్టా యిచ్చారు. జమాబంది అమలు అయింది

శ్రీ పి నారాయణరెడ్డి (మైదుకూర్) —పట్టా యిచ్చేటప్పుడు conditional పట్టా యిస్తున్నారు. ఆ కండిషనల్ పట్టావల్ల subsidy బావులు తీసుకోవాలన్నా, రైతులు ఆ భూమి డిక్లమేషన్ చేయాలన్నా, ఆ భూమి ఆయకంపెట్టి డబ్బు తీసుకొనేదానికి లేదు. ఆ భూమిని develop చేసుకొనే దానికి అవకాశం లేదు కాబట్టి conditional పట్టా రద్దు చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—ఈ భూమికి conditional పట్టా యిచ్చినారా ? దీనికి గౌరవ సభ్యులు వేసే ప్రశ్నకు సంబంధం లేదు. conditional pattas అని general

గా ఏమీ లేవు ఏమైనా, ఎక్కడైనా ఉంటె nature of the land ఎట్టి condition ఉంటే ఉండవచ్చు గాని general గా ఎటువంటి conditional pattas లేవు

శ్రీ ఎస్ వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం).—పూర్తి విస్తీర్ణం ఎంత ? 344 లొ యిచ్చినది ఏమి ఉన్నది మిగతావి కూడ సాగుకు లాయికీగదా, దానిని కూడ ఎందుకు యివ్వడానికి వీలు పడలేదు

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —పూర్తిగా యిచ్చినట్లు లేదు బహుశః అంతే ఉండవచ్చు

శ్రీ జి సి వెంకన్న (ఉరవకొండ) —ప్రతి అసెంబ్లీలొ పట్టాలు యివ్వడంలో జాప్యం జరుగుతూ ఉన్నదని తెలుస్తూ ఉన్నది ప్రతి జిల్లాలో Government lands, Government poramboks తాలూకా వైజ్‌గా call for చేసి అటంతా lists తయారు చేశారు శ్రద్ధ తీసుకొని ఎంతో interest ఉంటే తప్ప పట్టాలు జరగవు. General గా District Collector review చేసేటప్పుడు తాసిల్దారు, డిప్యూటి తాసిల్దార్ల work review చేసేటప్పుడు ఎంత మందికి పట్టాలు యిచ్చారు ఆ విధంగా landless poor కు యివ్వకుండా పోతే action తీసుకొనే దానికి ప్రభుత్వం general policy గా ఆలోచన చేస్తుందా ?

*Sri N Ramachandra Reddy* —Monthly reports are called for as to how much extent has been assigned Of course, so many formalities have to be gone through. There is cretain delay in some cases

శ్రీ డి సీతారామయ్య (మదనపల్లి) —పట్టాలు యిచ్చేదానికి అన్ని formalities పూర్తి కాబడ్డాయి అని ఉత్తరువులు కూడ జారీచేశారు అని చెప్పారు కొన్ని జిల్లాలలో ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో ఇంతవరకు పట్టాలు యివ్వడం ప్రారంభం కాలేదు రెండు మూడు సంవత్సరాలనుంచి application పెట్టుకొన్నప్పటికీ అవి విచారణ పరిస్థితిలోనే ఉన్నాయి వెంటనే ఆ జిల్లా కలెక్టరుకు కొన్ని instructions పంపించి యిప్పుడు పూర్తిఅయినటువంటి వాటికి పట్టాలు యిచే దానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి —అభ్యంతరం ఏమీలేదు కాని యిదివరకు అభ్యంతరం పెట్టింది ఎవరు ? అప్పుడు ban మాత్రం ఒక సంవత్సరం ఉండెను ఆ ban లోగా assignment జరగలేదు Ban ఎత్తేసిన తరువాత......

"The Collector is competent The Tahsildar is competent according to the existing rules They are empowered to grant patta. If there is objectionable land, they are helpless; otherwise, special orders are not necessary from Government They are themselves competent to issue pattas."

శ్రీ డి సీతారామయ్య —మిలిటరీ వారికి యిచ్చేంతవరకు landless poor కు యిచ్చే దానికి వీలులేదు అని అక్కడ officers తెలియజేశారు. అందువల్ల దీనిని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — Military వాళ్ళకు preference యివ్వవలసిందని జారీ చేసినమాట వాస్తవం. ప్రతి జిల్లాలో ఆ జిల్లాకు సంబంధించిన మిలిటరీ వాళ్ళు ఎంతమంది ఉన్నారో వాళ్ళకు కొంత reserve చేసిన తరువాత వాళ్ళకు preference యిచ్చి మిగతాది assign చేయమన్నాము. కనుక ప్రతి జిల్లాలోకూడ reserve చేసినారు దానిని అనుసరించి మిగతాది assign చేయవచ్చు

శ్రీ టి బాలకృష్ణ (సత్యవేడు) —మిలిటరి వాళ్ళకు reserve చేసిన భూములు పోగా మిగతా భూములు యివ్వడానికి త్వరగా staff ను వేసి assign చేయిస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —అది assign చెయడానికి పెద్ద scale లొ భూమి ఉన్నదని అనుకొన్నప్పుడు ఆలోచన చేయవచ్చు General గా మొత్తం state లో special staff వేయాలంటే సాధ్యం కాదు అనవసరం

శ్రీ పి మహేంద్రనాథ —మహబూబ్‌నగర్ జిల్లాలొ కొన్నివేల కేసులు లావోనికి సంబంధించినవి పెండింగ్‌లో ఉన్నాయి ఈ జిల్లాలో అయినా ఈ పని పూర్తి చేయడానికి ప్రత్యేకసిబ్బంది వేస్తారా ?

*Sri N Ramachandra Reddy* —I shall call for the particulars from the Collector.

శ్రీ పి. బాపయ్య (తిరువూరు) —ఇది వరకు assign చేసినవారు కొందరు ఉన్నారు, వారు ఎవరు ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి :— Assign అయిన వారు ఉంటే యిదివరకు ఎప్పుడో యిచ్చి ఉండవచ్చు. ఈ తగాదాలకు సంబంధించిన soldiers వాళ్ళకు యింతకుముందే యిచ్చి ఉండవచ్చు

శ్రీ వి విశ్వేశ్వరరావు — పట్టాలు యివ్వడం వచ్చినప్పుడు కలెక్టర్స్‌ను reports అడుగుతున్నాము అవసరం అయితే staff ను వేస్తాము అని చెపుతున్నారు కాని యిదివరకే Collectors ను అడిగారు మీ జిల్లాకు ఎంత staff కావాలని, దానినిబట్టి ఎందుకు నిర్ణయం జరగలేదు. ఎందుకు జాప్యం అవుతున్నది ? దానిని బట్టి నిర్ణయం తీసుకొని staff ను ఎందుకు allot చేయలేదు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి —Collectors ను అడిగాము కలెక్టర్సు చాలమంది బోర్డుకు పంపించినారు. బోర్డు వారు పరిశీలన చేసి అవసరం ఉన్నదో లేదో గవర్నమెంటు వారికి recommend చేస్తారు దానిని అనుసరించి ఆ విధంగా చర్యతీసుకోబడుతున్నది

శ్రీ పి. గున్నయ్య .—శ్రీకాకుళం జిల్లాలో పెద్దింపేట అకులకట్ట దగ్గర 150 ఎకరాలు, 200 ఎకరాలపైన బంజరు భూమి ఉన్నట్టు Sub-Collector report గవర్నమెంటుకు పంపించారు అని నేను జిల్లా పరిషత్ meeting లో తెలుసుకున్నాను. ఆ బంజరు భూమి అంతా నిరుపయోగంగా ఉన్నది. పోనీ మీరు ఉన్నవాళ్ళకే యివ్వండి, పేదవాళ్ళకు యివ్వండి. అది సాగు అయ్యే ఏర్పాటు తొందరగా చేస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —వద్దని ఎవరు అన్నారు ప్రభుత్వ పర్మిషన్ ఆవసరం లేదు. అక్కడ కలెక్టరు చేసే అధికారం ఉన్నది అక్కడ బంజరు భూమి unobjectionable అయితే అతను assign చేయవచ్చు దానికి ఏమీ అభ్యంతరరం లేదు

శ్రీ ఎన్. మోహనరావు (ఖానాపూర్) —ఇప్పుడు అటువంటి ban ఏమీలేదని మంత్రిగారు అంటున్నారు. నేను వరంగల్‌లో కలెక్టరును తాసిల్దారులను కనుక్కుంటే యిప్పటికీ ban ఉన్నది ఇవ్వడానికి వీలులేదని, political sufferers అయిన వాళ్ళకు యిస్తున్నారు. తరువాత జవాన్స్ పేరుమీద పొజిషన్ ఉన్నటువంటి వాళ్ళకు ఎవరికీ దొరకకుండా పోతుంది రాజకీయ బాధితులకు జవాన్స్‌కు యివ్వదలచుకుంటే ఎవరి స్వాధీనంలో లేనటువంటి భూమి, ఎక్కడైనా అడవులలో ఉన్న భూములు కేటాయిస్తే బాగా ఉంటుంది గాని అనాదినుంచి స్వాధీనంలో ఉండి వాళ్ళ కబ్జాలో ఉండే భూములు వీళ్ళకు కేటాయించడం సరైనది కాదు ఇప్పటికైనా వీటిని dispose చేయడం కొరకు quick గా జరిగేటందుకు fresh గా order ఏదైనా జారీ చేస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —ఇదివరకు ఉన్న preferential order ప్రకారం జరగాలిగదా అడవులు ఖాళీచేసి యివ్వాలంటే కష్టం సాధ్యంకాదు అడవులు ఒకసెంటుకూడ మిగలవు ఉన్నదానిలోనే preferential order ప్రకారం యిస్తారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) —ప్రశ్న చాలదూరం పోతున్నది గైరాన్‌నుంచి శ్రీకాకుళంలోని బంజరు భూములలోకి వెళ్ళారు అక్కడినుంచి forest lands కి పోతున్నారు అందులో మానత్తెనపల్లి forest కు కూడ వస్తారా ? తమరు ఆ ప్రశ్నకే confine అవాలి అది తమ notice కు తీసుకురావాలి అలా అయితే time చాల save అవుతుంది.

మిస్టర్ డిప్యూటీస్పీకర్·—ప్రశ్న ఒకటి ఉన్నది supplementaries వేరే వచ్చినచో ఆ supplementaries కు కొత్త supplementaries వస్తాయి దానితో ఆలస్యం అవుతుంది If they restrict themselves to the question and the answer, we need not enter into so much discussion

### Stoppage of Rice Supply from Srikakulam

**686—**

* 892 (1545) Q—*Sarvasri K. Govinda Rao, K. Appala Naidu (Revidi) and B Sreerama Murthy (Vijayanagaram)*—Will the hon Minister for Irrigation and Agriculture be pleased to state·

(a) whether it is a fact that in the month of June, the supply of rice from Srikakulam district has been stopped due to the restriction imposed by the Collector, Srikakulam, against the supply of rice to Visakhapatnam district,

(b) if so, what alternate arrangements have been made by the Government to ensure supply of adequate stocks of rice required by the public in Visakhapatnam district;

(c) whether the arrangement is working satisfactorily, and

(d) what varieties of rice have so far been supplied since June, 1965 (including June)?

*The Minister for Irrigation and Agriculture* (Sri A C. Subba Reddi) —(a) No, Sir

(b) and (c) Do not arise

(d) B T raw S K K (Raw), other fine and coarse varieties

శ్రీ కె గోవిందరావు —ఇప్పుడు విశాఖపట్టణం జిల్లాకు జిల్లా అధికారులు ఎంత బియ్యం కావాలని కోరుతున్నారు ఎంత ప్రభుత్వం యివ్వడానికి అంగీకరిస్తున్నది ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —అది యింకా finalise కాలేదు

శ్రీ వి. విశ్వేశ్వరరావు —విశాఖ పట్టణానికి rationing పెట్టారుగదా. Rationing పెట్టినప్పుడు ఎంత బియ్యం కావాలని estimate చేశారు అది ఎక్కడనుంచి తీసుకురావాలని ప్రభుత్వం plan తయారు చేసినదో చెపుతారా ?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి —విశాఖపట్టణంలో rationing కొరకు decide చేసినాము. దాని కొరకు buffer stock కూడ పెట్టినాము. శ్రీకాకుళం జిల్లానుంచి లేదుగాని తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలనుంచి తీసుకు పోతున్నాము. దాదాపు 16,075 టన్నులు we stock not only for this—జిల్లా కొరకు కూడ stock పెట్టినాము

శ్రీ బి. శ్రీరామమూర్తి —ఇంతవరకు శ్రీకాకుళం జిల్లానుండి విశాఖ జిల్లాకు ఆహారధాన్యాలు రవాణా చేసినందుకు ప్రత్యేకించి కలెక్టరు ఎటువంటి నిర్బంధాలు ప్రవేశపెట్టలేదని మంత్రిగారు తమ సమాధానములో చెప్పారు, కాని కలెక్టరు అటువంటి నిర్బంధాలు పెట్టినమాట నిజం. కనుక మంత్రిగారు తిరిగి పరిశీలించి యధార్థమును అంగీకరిస్తే, ఇటుపైన అటువంటి పరిస్థితి వుండడమా, లేదా అనేది ఆలోచించవచ్చు, గనుక వారు తిరిగి పరిశీలన జరుపుతారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి .—ఇక్కడ ప్రశ్న ఏమిటి ? జూన్‌నెలలో అన్నారు. జూన్‌నెలలో లేదు. తరువాత, లీన్ మన్త్సులో కొన్ని రెస్ట్రిక్షన్స్ చేయడమైనది. తరువాత, ప్రతినెలా వెయ్యిన్ని అయిదు వందల టన్నుల బియ్యం పంపించవలసినదని ఒక టార్గెట్ నిర్ణయించడమైనది. ఆ విధంగా పంపిస్తున్నారు.

శ్రీ పి. గున్నయ్య :—శ్రీకాకుళం, విశాఖ, తూర్పు గోదావరి జిల్లాలను మూడింటిని కలిపి ఒక ఆహారమండలంగా గనుక ఏర్పాటు చేసినట్లయితే ప్రక్కనవున్న జిల్లాలు అధికాహారోత్పత్తిని చేసేవి గనుక విశాఖ జిల్లాలో కరువు రావడానికి అవకాశముండదు. కనుక, ఆ మూడు జిల్లాలను కలిపి ఒక జోన్‌గా ఏర్పాటుచేసి ఈ కరువును నివారించడానికిగాను ప్రభుత్వ ఆలోచన వున్నదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఆలోచనలో ఏమీ లేదు.

శ్రీ కె గోవిందరావు .—అది ఆలోచనలో లేనప్పుడు, ప్రభుత్వం దగ్గర వున్న సమాచారం ప్రకారం విశాఖ జిల్లా ప్రజలకు అవసరమైన క్వాంటిటీని సప్లయి చేయడానికి ప్రభుత్వం పూచీ పడుతుందా ?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి —క్వాంటిటీ ఎంతకావాలో అంతకు పూచీ పడలేదు గాని, కొంతవరకు పూచీ తీసుకునే యివన్నీ పెట్టుకున్నాం తప్పకుండా అక్కడి ప్రజలకు రైస్ యివ్వడానికే అరేంజిమెంటు జరుగుతున్నది.

శ్రీ పి వి రమణ (కొండకర్ల) —విశాఖపట్నం జిల్లాకు ఎంత సరుకు కావలసి వుంటుందని కలెక్టరు రిపోర్టు పంపించారు ? అందులో ఎంత సరుకు సరఫరా చేస్తున్నారు ? మిగతా వారికి ఏవిధంగా ఆహారధాన్యాలను సరఫరాచేయాలని ఆలోచిస్తున్నారు ? కలెక్టర్స ఎంతకావాలన్నారు, ప్రభుత్వం ఎంత చేయదలచుకున్నది నిర్దిష్టంగా చెబుతారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —వేరే ప్రశ్న వేయాలి

శ్రీ బి. శ్రీరామమూర్తి —రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్య నిర్బంధాలు లేకుండుటకు గాను ఈ జోనల్ సిస్టం పోవాలని ఆలోచిస్తున్నప్పుడు, రాష్ట్రంలోని జిలాకు మధ్య ఈ విధమైన రెస్ట్రిక్షన్స్ వుండడం అవసరమని ప్రభుత్వం భావిస్తున్నదా ? ప్రత్యేకంగా విశాఖ జిల్లాకు అవసరమైన రిక్వయిర్‌మెంటు ఎంతో ప్రభుత్వం ఎసెస్ చేయడం జరిగిందా ? తీసుకొచ్చే మార్గం తరువాత ఆలోచించవచ్చు, ముందు రిక్వయిర్‌మెంటు ఎంతో ఎసెస్ చేయడం జరిగిందా ?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి —రాష్ట్రాలకు, రాష్ట్రాలకు మధ్య పోయినప్పుడు యిది కూడా పోతుంది. ఎసెస్ చేయడమనే విషయంలో—14,15లలో కలెక్టర్సు వచ్చారు, ఈచ్ కలెక్టరు ఎంతెంత కావాలనే విషయంలో, మన రాష్ట్రంలో ప్రతిజిల్లా కలెక్టరు అడిగినదాని ప్రకారం మొత్తం ఎనిమిది లక్షల టన్నులు కావలసిన వస్తుంది. అందులో కొంత ఎగ్జాగరేషన్ వుందేమోనని బోర్డును విచారించ మన్నాం బోర్డు తనఖీ చేస్తున్నది

శ్రీ ఎ పర్వేశ్వరరావు (ఏలూరు) —విశాఖపట్నమునకు సంబంధించినంతవరకు ఆహారం విషయంలో కొంతవరకు పూచీ పడతామన్నారు. గవర్నమెంటుయొక్క ప్రైమరిటాస్క్ ప్రజలకు తిండిపెట్టడం, అందులో కూడా సగానికే పూచీ పడతామంటున్నారు. అదేమిటో అర్థం కావడంలేదు మిగతావారిని ఎక్కడనుండి తెచ్చు కోమంటారు ? లేకపోతే మాడి చావమంటారా ? పూర్తిగా తిండి గింజల సప్లయికి ఎందుకు పూచీపడరు ?

ముఖ్యమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) —విశాఖపట్నం టౌన్‌కు సంబంధించి స్టాట్యుటరీ రేషనింగ్‌వుంది అంతవరకు పూచీపడతామని అర్థం. జిల్లాలో అంతటా స్టాట్యుటరీ రేషనింగు ఏమీలేదు ఆ జిల్లాలో ప్రోడక్షన్ ఎంతవుంది, ఎంతకావలసి వస్తుంది, ఎంత సర్దుబాటు చేసుకొన డానికి అవకాశమున్నది. సాధారణంగా డెఫిషిట్ ఎంత ? అదంతా కలెక్టరు నుండి తెలుసుకుని, మిగతా దానికి సర్‌ప్లస్ ఏరియా నుండి ప్రొక్యూర్ చేసి డిస్ట్రిబ్యూట్ చేయడమనే విషయం ఆలోచించడం జరుగుతూ వుంటుంది. అది దాని అర్థం, స్టాట్యుటరీ రేషనింగు వున్నంతవరకూ పూచీపడడం జరుగుతున్నది. స్టాట్యుటరీ రేషనింగ్ అంటే అర్థం.— Government takes the responsibility to give certain amount of ration to all the inhabitants of that locality

జిల్లా యొక్క ప్రొడక్షన్ లెక్కలోనికి తీసుకొని, తరుగు ఎంతో చూసుకుని దానిబట్టి అరేంజిమెంటు చేస్తారు.

శ్రీ పి నారాయణరెడ్డి :—కలెక్టరు రిపోర్టు ప్రకారం ఎనిమిది లక్షల టన్నులు కావాలి అంటున్నారు. కాని యిప్పుడు ప్రభుత్వం లెవీ ద్వారా యితర్రా ఎన్ని లక్షల టన్నులు కలెక్టు చేసినది ?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి —వేరే ప్రశ్న వెయ్యాలి, లెవీ ఎత్తేశాముగదా

శ్రీ టి కె ఆర్ శర్మ (కర్నూలు) :—లెవీ ఎత్తివేశారు అన్ని జిల్లాలకు కలిసి, ఎనిమిది లక్షల టన్నులు అవసరమవుతాయని అన్నప్పుడు, ఆ ఎనిమిది లక్షల టన్నులు మనవద్ద స్టాకు పెట్టుకుని, వారికి సప్లయి చేయడం కొరకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —8 లక్షల టన్నులు కలెక్టర్సు కోరినది. 'ఇస్తే నేము సర్దుకుంటామన్నారు' అయితే దీనికి ముందు మన రాష్ట్రంలో ఆయా ప్రాంతాలలో ప్రొడక్షన్ ఎంత వుంటుందో చూసుకోవాలి మన ఫుడ్ మినిస్టర్‌గారి ఆలోచన ఏమిటంటే—నాలుగు లక్షల టన్నుల రైస్, రెండు మూడు లక్షల టన్నుల వరకు వీట్ పెట్టుకుని సప్లయి చేయాలని. ఆ ఉద్దేశంతో వారు ఉన్నారు

*Sri T. Balakrishnayya* —Mr Speaker, Sir, there is restriction for movement of rice and paddy within the State from one district to another district On account of this, we are unable to get good rice from our State Good rice is going to other States. Therefore, we want that this restriction should be removed

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —లేదని ఇందాకనే చెప్పాను

శ్రీ వంకా సత్యనారాయణ :—స్టాట్యుటరీ రేషనింగువున్నచోట ప్రభుత్వం పూచీ పడుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు లేనిచోట, పేచీ పడడానికి వారు సిద్ధంగా వున్నట్లుగా కనబడుతున్నది. ఎందుకంటే విశాఖజిల్లాలో కావలసిన బియ్యం నిల్వలకుగాను ప్రభుత్వంచే చేయబడిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏమిటని ప్రశ్న అడిగితే అందుకు మంత్రిగారు ప్రత్యేక ప్రశ్నవేస్తే చెబుతామంటున్నారు; వేసిన ప్రశ్నలోని భాగానికి ర్రెలెవేంట్‌గాకుండా. మళ్ళీ ప్రత్యేక ప్రశ్నవెయ్యమంటే ఎట్లాగండి ? ఆ జిల్లాకు, వాస్తవంగా ఎంతకావాలి ? ఆ జిల్లా కలెక్టరు రిపోర్టు ఇచ్చాడా ? ఆ వివరాలను బయటపెట్టి, ప్రజలతో పేచీపడకుండా, వారికి కావలసిన ధాన్యం సరఫరా చేయడానికిగాను ప్రభుత్వం తక్కిన ఏర్పాట్లు ఏమి చేస్తున్నదో తెలియజేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—వేరే ప్రశ్న వెయ్యమనలేదు. కలెక్టరునుండి వచ్చినతర్వాత బోర్డువారు ఫైనల్‌గా నిర్ణయించలేదని చెప్పాను—ఎంతకావాలనేది అదిగాక, బఫర్‌స్టాక్ అరవైవేల టన్నుల చొప్పున రైస్‌గోడౌన్స్‌లోపెట్టి వుంచినాము అక్కడనుండికూడా తరలిస్తున్నాము. ఆ డెఫిసిట్‌ను పూర్తిచేయడానికే ఇవన్నీ పరిశీలించబడుతున్నవి

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల).—మా విశాఖపట్నం చాలా నెగ్లెక్టె అవుతున్న డిస్ట్రిక్టు. బుజావు అవుతున్నదికూడా. మా రిక్వయిర్‌మెంట్ ఎంతో ఎన్నాళ్లు ఆలోచిస్తారు కలెక్టరు? ఇదివరకునుండి వున్న గ్రోత్ ఆఫ్ పాపులేషన్ వివరాలున్నాయిగదా కలెక్టరుకు తెలుసు, నాన్‌అఫిషియల్స్‌కు కూడా తెలుసు ఎన్నాళ్లు ఆలోచిస్తారు మా రిక్వయిర్‌మెంటు ఎంతో తెలుసుకోడానికి?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి —రిక్వయిర్‌మెంటే కాదు, అక్కడ పండినపంటకూడా తెలుసుకోవాలి గదా. అదికూడా తీసుకుని 12 ఔన్సులు ఇవ్వాలా, 13 ఔన్సులు ఇవ్వాలా, మిగతాది ఎట్లా కలెక్టు చేయాలి ఈ విషయాలన్నీ ఆలోచించవలసి వుంటుంది. సాధారణంగా జాస్తిగా అడుగుతూ వుంటారు పండింది తక్కువ చెబుతూ వుంటారు ఇవన్నీకూడా ఆలోచించి ఒక నిర్ణయానికి రావలసి ఉంటుంది

శ్రీ తెన్నేటి విశ్వనాథం —ఆ కన్సిడరేషన్స్ అన్నీ డిసెంబరు నెలలోనే తేలితాయి జనవరినెల నాటికైనా తేలకతప్పదు ఏమి పండిస్తున్నారు, ఎంత పండిస్తున్నారు అనేవితేలక తీరదు మాకు ఎన్ని ఔన్సులు ఇస్తారో ఇంకా నిర్ణయిస్తున్నాం. నిర్ణయిస్తున్నాం అని ఎంతకాలం ఆలోచిస్తూ వుంటారు. ఇది రెండువూటలూ వుండవలసినదిగదా ప్రతిరోజు సమస్యగదా ఇంకా ఎంతకాలం ఆలోచిస్తూ గడువుతారు?

శ్రీ ఎ.సి సుబ్బారెడ్డి —అది నిర్ణయంకాకముందే కావలసిన స్టాకు ఇచ్చారు దానికొరకు ఎదురుచూస్తూ కూర్చోలేదు. స్టాకు పంపిస్తున్నాం 17000 టన్నులు అక్కడ పెట్టుకుని వున్నాం విశ్వనాథంగారు ఇప్పుడు బియ్యం కావాలంటేకూడా పంపిస్తున్నాం

శ్రీ తెన్నేటి విశ్వనాథం —కావాలని అడగడానికే కదా మేము ఇక్కడ వున్నాము 17 వేల టన్నులు stock ఇచ్చినట్లయితే మార్కెట్టులో ఎంతకు దొరుకుతున్నదో చూడాలి 130,150 దమ్మిడీలు ఇస్తే గాని 80% జనానికి బియ్యం దొరకడంలేదు

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి :—Town లో అట్లా వుండడానికి వీలులేదు విశ్వనాథంగారికి కూడ తెలుసు అక్కడ 200 గ్రాములరైస్, 100 గ్రాముల గోధుమ ఇస్తున్నాము. Poor people కు ఇంకా 40 గ్రాములు జాస్తి ఇస్తున్నాము రైసు 8 ఔన్సులు, గోధుమ 2 ఔన్సులు, plus another two ounces మొత్తం 12 ఔన్సులు ఇస్తున్నాము 5–6 అని చెప్పడం మంచిదికాదు

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అనేక statements లో 7 ఔన్సులు ఇవ్వడమా 5 ఔన్సులు ఇవ్వడమా అని రోజూ పత్రికలలో పడుతున్నాయి

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి .—వారు విశాఖపట్నం టవునుకుపోయి విచారించినట్లులేదు అక్కడి వారినే ఎన్నిఇస్తున్నాయని అడిగితే తెలుస్తుంది; పత్రికలు ఎందుకు?

శ్రీ కె. గోవిందరావు —గత నవంబరునుంచి శ్రీకాకుళంనుంచిగాని, ఈస్ట్ గోదావరి జిల్లా నుంచిగాని ఒక టన్నుకూడ రాలేదనే విషయం ప్రభుత్వానికి తెలుసు. అటువంటప్పుడు కొంతవరకు పూచీపడతామని మంత్రిగారు చెబుతున్నారు. ఆవిధంగా 25 పర్సెంటు పూచీ పడడం కంటే శ్రీకాకుళం, విశాఖ పట్టణం, తూర్పుగోదావరి జిల్లాలమధ్య బారియర్స్ పెట్టకుండా సరుకు తెచ్చుకోడానికి అవకాశం ఇవ్వకూడదా? ప్రభుత్వానికి చేతకావప్పుడు?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—చేతకానప్పుడు అట్లా యివ్వడం విషయం చూడవచ్చు, కాని ప్రభుత్వానికి చేతనవుతుంది.

### RATES OF "KESARI WHITE" AND "KESARI RAO"

**687—**

* 881 (1487) Q —Sri G C Kondiah (Put by Sri Visweswara Rao (Mylavaram)] —Will the hon Minister for Irrigation and Agriculture be pleased to state.

(a) whether the Nellore district ryots sent in any representation to the hon Minister for Agriculture with regard to the fixation of rates for the "Kesari White" "Kesari Red" on 1-6-1965 and again on 21-6-1965,

(b) what is the nature of each representation and the rates they wanted to be fixed, and

(c) what is the difference between the rates fixed by Government and demanded by the ryots?

Sri A C Subba Reddy —(a) Yes, Sir

(b) and (c).—

| | Rates requested by ryots | Rates fixed by the Govt. | Difference. |
|---|---|---|---|
| for White Kesari. | Rs 37.00 (per quintal) | Rs. 37.00 | Nil. |
| for Red Kesari. | Rs. 36.10 (per quintal) | Rs. 35.25 | 0.85 paise (per quintal). |

### ASSISTANCE TO RICE MILLERS FOR IMPROVED PROCESSING TECHNIQUES

**688—**

* 951 (1692) Q —Sarvasri A. Sarveswar Rao and V. Satya narayana —Will the hon Minister for Irrigation and Agriculture be pleased to state·

whether there is a proposal under the active consideration of the Government to give assistance to private rice millers for introducing improved processing techniques and to avoid wastage?

*Sri A. C. Subba Reddy.*—No, Sir.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు.— ఇంతవరకు ఈ విషయంలో ఎవరూ ఆలోచించలేదా? ఒకప్రక్క కో ఆపరేటివ్ మిల్స్ పెడుతున్నాము, దానివల్ల కొంత ఇబ్బంది వస్తుందని వారు అంటున్నారు. ఇప్పుడు వారిదగ్గరవున్న మిల్లులో కొత్త టెక్నిక్స్ అప్లై పెట్టినట్లయితే వాటి ప్రొడక్షనుకూడ

ఎక్కువ కావడానికి అవకాశం వుంటుంది బెజవాడనుంచిగాని, తెనాలినుంచిగాని డెప్యుటేషను వచ్చారా ?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి —వచ్చినట్లు వున్నది అయితే గవర్నమెంటు పాలసీ ఏమంటే కో ఆపరేటివ్ మిల్సును ఎంకరేజు చేయాలని

శ్రీ వి విశ్వేశ్వరరావు —ఇప్పుడున్న రైస్‌మిల్స్ టెక్నిక్స్ ఇంప్రూవ్ చేయడానికి చర్యలు తీసుకుంటారా ? అవికూడ కొంతకాలం మార్కెటులోవుండక తప్పదుకదా ? ప్రభుత్వం ఈ విషయం కన్సిడరేషనులోకి తీసుకుంటారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —లాభాలువచ్చే ట్రేడ్ ఇది వారే కొత్త టెక్నిక్స్ పెట్టుకోవచ్చుకదా, వారే సులభంగా రిమోడల్ చేసుకోవచ్చు ప్రభుత్వం ఆలోచనలో అటువంటిదేమీలేదు కాని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారు ఆలోచిస్తున్నారు వారు ఏమైనా ఇచ్చి చేసుకుంటే చేసుకోవచ్చు.

శ్రీ వంకా సత్యనారాయణ .— ప్రతిజిల్లాలోనుకూడ కో ఆపరేటివ్ మిల్స్ కట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. అవి జపాన్‌నుంచి వచ్చేవి, ఎక్కువ దిగుబడినిచ్చేవి కాదు. ఇక్కడ సామాన్యంగా వున్న మిల్లులవంటివే మనకు ఇప్పుడున్న మిల్లుల మిల్లింగ్ కెపాసిటీ మనకు సరిపోతుంది. ఎవరైనా ఈమిల్లులను అమ్ముతామంటే కో ఆపరేటివ్ సెక్టారులో ప్రభుత్వం తీసుకోడానికి ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి .—అటువంటి ప్రపోజిషన్ వున్నచోట కో ఆపరేటివ్ డిపార్టుమెంటు కొంటూవున్నది ఎక్కడనో పనికిరాని మిల్లు కావాలంటే మాత్రం కొనడానికి వీలులేదు.

శ్రీ బి. హెచ్. వాగభూషణరావు (వరంగల్):— మోడరన్ మెషినరీలో కావలసిన స్పేర్ పార్ట్సుకు కనీసం పర్మిట్స్ ఇప్పించగలుగుతారా ?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి .—మోడరన్‌మిల్స్ మనరాష్ట్రంలో ఎక్కడాలేవు ఒక్క తాడేపల్లి గూడెంలో మాత్రం ఇప్పుడే కట్టబోతున్నారు. ఇంకా కంప్లీట్‌కాలేదు. మనరాష్ట్రంలో రైస్‌మిల్సుకు కావలసిన స్పేర్‌పార్ట్సు ఇక్కడనే చేస్తారు

శ్రీ ఎం రామగోపాలరెడ్డి (మైదారం).—ఇది చాలా లాభాలువచ్చే ట్రేడ్ అన్నారు మంత్రిగారు. ఇట్లా చాలా లాభాలురాకుండా న్యాయమైన లాభాలు వచ్చేటట్లు చేస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—ఈకాలంలో న్యాయమంటేనే చాలా లాభం.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ( నందిగామ ) .—కో ఆపరేటివ్ సెక్టారులో కొత్త మిల్సు పెట్టుతున్నారు పాత మిల్లులకు ఎంత రైస్ ప్రొడక్షను వున్నదో అంచనావేసి కొత్తమిల్లులకు లైసెన్సులు ఇవ్వడం జరిగిందా ? ఇప్పుడు ప్రత్యేకంగా కోఆపరేటివ్ సెక్టారులో పెట్టే వుద్దేశం ఏమిటి ? ఎఫిషియంట్ మెషినరీ తీసుకురాలేదు, ఫారిన్ మెషినరీ తెచ్చుకోలేదు. ఉన్న మెషినరీనే తీసుకుపోయి కో ఆపరేటివ్స్ పేరుతో స్వార్థపరులకు కొంత మందికి లైసెన్సులు ఇవ్వడం జరుగుతోంది. ఇప్పుడున్నవాటిమీద కావాలంటే కంట్రోల్ ఎక్కువచేసుకోవచ్చుకదా. ఆటూ కాకుండా కో ఆపరేటివ్

సెక్టారులోపెట్టి—కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలలో నాలుగు సంవత్సరాలలో కోటి 20 లక్షలు నష్టం వచ్చింది ఇదికూడ అదేపద్ధతిలో పోవలసిన అవసరం ఏమి వచ్చింది. ?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి —ప్రభుత్వ ఉద్దేశం కోఆపరేటివ్ సెక్టారును ఎంకరేజి చేయాలని ఏ మర్చంటు అయినా రైస్‌మిల్లు అమ్మేసుకోవాలంటే కోఆపరేటివ్ సెక్టారు కొనడానికి ప్రయత్నం చేస్తుంది కోఆపరేటివ్ కామన్‌వెల్తే వారికి మాకుకూడ అల్టిమేట్ ఎయిమ్

శ్రీ ఎ సర్వేశ్వరరావు —కోఆపరేటివ్ సెక్టారులో మిల్సు పెట్టబోతున్నారు తాడేపల్లి గూడెంలో పెట్టేది జపానునుంచి వచ్చిన కొత్త మెషినరీతో, కొత్త టెక్నిక్‌లో వుంటుందంటున్నారు మిగతాచోట్ల కొత్త మెషినరీ ఇంప్రూవ్డ్ టెక్నిక్స్‌తో వుంటుందా లేక మామూలుగా ఇప్పుడున్న మిల్సువలెనే వుంటాయా ? ప్రయివేటువారుకూడ స్పీడప్ చేయడానికి టెక్నిక్స్ అభివృద్ధి చేసు కోడానికి సహాయపడతారా అంటే లేదంటున్నారు ధర్మతేజవంటివారికి అనేకరకాలుగా సహాయపడు తున్నారు. ఫుడ్‌కు సంబంధించిన వ్యవహారాలలో ఎందుకు సహాయపడకూడదు ?

శ్రీ ఎ.సి సుబ్బారెడ్డి —పడకూడదు అనలేదు. పాత మిల్లులైతే అరిగి వుంటాయి కాబట్టి రవంత తక్కువ వస్తుంది, కొత్త మిల్లులైతే రవంత ఎక్కువ వస్తుంది ఇవన్నీ మనకు తెలియని టెక్నిక్స్‌కాదు పాతకాలంనుంచి వున్నవే. కోఆపరేటివ్ సెక్టారులో కొత్తమిల్సు పెట్టుతున్నాము, మిల్లర్సు దగ్గర పాతమిల్సు మంచివి వుంటే కొనుక్కుంటాము ప్రభుత్వందగ్గర ధనం లేక కాని ధనం వుంటే సహాయం చేద్దామనేవుంది. ధనంలేదు కాబట్టి చేయడంలేదు

శ్రీ వంకా సత్యనారాయణ :—దేశంలో అసలు ఎన్ని మిల్సు వున్నాయి. ఎంత ధాన్యం ఉత్పత్తి అవుతోంది మిల్లుల కెపాసిటీ ఎంత అనేలెక్కలు ప్రభుత్వందగ్గర వున్నాయా? మాకు తెలిసిన ప్రకారం ఇప్పుడు మనకున్న మిల్లుల కెపాసిటీ సరిపోతుంది. అటువంటపుడు అదనంగా కో ఆపరేటివ్ సెక్టారులో పెట్టుబడిపెట్టి కైంకర్యం చేయడానికి చూపించేమార్గం ఎందుకు ? వేస్ట్‌కాదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి .—వేస్ట్‌కాదు. మిల్స్ ఇంకా చాలా కావాలి నాదగ్గర ఆ స్టాటిస్టిక్స్‌కూడ వున్నాయి. ఎన్ని మిల్లులున్నాయి ఎంత ఉత్పత్తి అవుతోంది మిల్లు ఎంత ఆడుతుంది అనే వివరాలు కావాలంటే వేరే ప్రశ్నవేస్తే చెబుతాము. ఇప్పుడు పంటకూడ జాస్తి అవుతోంది. ఇంతకుముందు పది బస్తాలు పండేది ఇప్పుడు 25 బస్తాలు పండుతున్నాయి, వారి జిల్లాలోనే. ధాన్యం ఉత్పత్తి జాస్తి అవుతోంది, మిల్స్‌కూడ జాస్తి అవుతున్నాయి

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—కైంకర్యం మొదలైన మాటలు వాడడం చాలా objection-able గా ఉంది. ఏదైనా సందర్భంలో ఆమాటలువాడితే బాగుంటుంది కాని ఇది మంచిదికాదు. అసలు వారి పాలసీ ఏమిటో చెబితే బాగుంటుంది, ప్రయివేటు మిల్లర్లే దేశంలో ఉండాలని కోఆపరేటివ్ మిల్సుకు సహాయంచేయకూడదని వారి ఉద్దేశమా ? అది స్పష్టంగా చెబితే బాగుంటుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—పాలసీ కావాలంటున్నారు కమ్యూనిస్టుపార్టీ పాలసీని ఇదివరకే విశదీకరించాము. ఎరువుల ఫ్యాక్టరీలవంటి పెద్ద పరిశ్రమలున్నాయి, పబ్లిక్ సెక్టరుతో ఉండవలసినవాటిని ప్రయివేటు సెక్టరుకు కైంకర్యంచేస్తున్నారు. ఇక్కడ కోఆపరేటివ్ సెక్టరును

అభివృద్ధిచేయకూడదనికాదు, సరియైన కోఆపరేషన్ అయితేతప్పకుండా కావలసిందే. కోఆపరేటివ్ సెక్టరుకు పెట్టుబడిపెట్టి .....

*Sri K Brahmananda Reddy*—I did not want a speech. I only wanted to know whether they want the co-operative sector to grow or whether the Government should go on issuing licences to private parties as before

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—మా పాలసీ కో ఆపరేటివ్ సెక్టరు డెవలప్ కావలసినదే. ఇప్పుడు మీరు అనుసరిస్తున్న పద్ధతులవల్లకాదు 120 లక్షలు నష్టంతెచ్చిన ఏపాలసీని మమ్మల్ని ఏవిధంగా ఒప్పకోమంటారు ? They are encouraging all black-marketeers to come into the co-operative sector

## PERMITS FOR SELLING DHAL

**689—**

* 1382 Q—*Sri P Rajagopal Naidu (Tavanampalli)*—Will the hon Minister for Irrigation and Agriculture be pleased to state:

(a) whether permits were given for selling dhal in our State; and

(b) if so, the basis on which the permits were given?

*Sri A. C Subba Reddy.*—(a) No, Sir

(b) Does not arise

శ్రీ జి.సి. వెంకన్న :— 'Drought affected areas' లో పప్పుల ధరలు విపరీతంగా పెరిగిగాయి. అటువంటిచోట్లకు పప్పులను పండినచోట్లనుంచి ఏవిధముగా సప్లైచేస్తారో సెలవిస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—పంజాబు, రాజాస్థాన్, మధ్యప్రదేశలనుంచి బెంగాల్‌గ్రామ్‌ను import చేసుకుంటున్నాము. దాదాపు 30 వేల టన్నులవరకు import చేస్తున్నాము, దానిని జిల్లాలలో కలెక్టర్లకు స్వాధీనంచేస్తున్నాము. వారు రిటేలర్సును అప్పాయింట్‌చేసి ఇస్తున్నారు

శ్రీ టి. బాలకృష్ణ :—ఇటీవల వచ్చిన వప్పుధాన్యాల పంపకం చిత్తూరు జిల్లాలో సరిగ్గాలేదని ఏమైనా complaints వచ్చాయా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి :—లేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —బెంగాల్‌గ్రామ్, సెనగలు ఇతరరాష్ట్రాలనుంచి తెప్పిస్తున్నారు కలెక్టర్లు పర్మిట్లుద్వారా తెప్పిస్తున్నారు పర్మిట్లు ఇచ్చేటప్పుడు కొన్నిచోట్ల వ్యాపారస్తులు సిండికేట్లు పెట్టుకుంటున్నారు వారికి మోనపలీ ఇస్తున్నారు వారు బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముతున్నారు This is the real picture. ఈ information ను మంత్రిగారు దృష్టిలోనికి తీసుకుని, మేజర్ పంచాయితీలలో పంచదారకు పర్మిట్లు ఇచ్చారు కాబట్టి వాటిపై distribute చేసేపద్ధతి అవలంబిస్తారా?

శ్రీ ఎ పి సుబ్బారెడ్డి —బెంగాల్‌గ్రామ్ అంటే సెనగలే డిమాండు ఉంది. Proper distribution కొరకు ఏమైనా సలహాలు ఇస్తే వీలైనంతవరకు పాటించడానికి నాకు అక్షేపణలేదు

శ్రీ టి కె. ఆర్ శర్మ —బెంగాల్‌గ్రామ్ విషయంలో ఇతర రాష్ట్రాలనుంచి తెప్పించి కలెక్టరుకు అందిస్తున్నాము అంటున్నారు, మీ జిల్లాకు ఇంత అనిచెప్పి కలెక్టరును తెప్పించుకోవాలని చెబుతున్నారు ఆవిధంగావస్తే కర్నూలుజిలా కలెక్టరు అక్కడవుండే హోల్‌సేలరుకు అప్పగిస్తే ఆయన తెప్పిస్తే మూడునెలలైన తరువాత కూడా అమ్మడానికి వీలులేని పరిస్థితి ఏర్పడి వడ్డీలతోసహా తెప్పించిన ప్రయివేటు డీలరుకు ఇచ్చుకోవలసిన సందర్భాలున్నాయి ఈ విషయాలు ప్రభుత్వం ఆలోచించి సక్రమముగా అందరికి అందుబాటులో ఉండేటట్లు చేస్తారా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —ఆలోచించాము, ఈసంవత్సరం ఎమర్జెన్సీ కారణంగా పంజాబునుంచి రావడం ఆలస్యమైనది, అందువల్ల కష్టాలువచ్చాయి, ఈ డిమాండు వచ్చినప్పుడు సలహాలు ఇవ్వండి. ఈమాదిరి జరుగుతోంది, ఈమాదిరిచేస్తే బాగుంటుందని సలహాలు ఇవ్వండి, మంచి సలహాలు ఇస్తే ఒప్పుకోడానికి ఆక్షేపణలేదు

శ్రీ ఎన్ రామస్వామి చౌదరి (వేమూరు) —పప్పుధాన్యాలకు పర్మిట్లు ఇవ్వడం గుంటూరులో అవినీతికరంగా, అల్లరిగాఉంది దానిని విచారిస్తారా ?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి —నానోటీసుకువేస్తే తప్పకుండా విచారిస్తాము

శ్రీ ఎమ్. రంగోపాలరెడ్డి :—పప్పుధాన్యాలు store చేసినచోట చెడిపోతున్నాయని అంటున్నారు, వాస్తవమేనా ? గోడవున్సులో ముక్కిపోతున్నాయని అంటున్నారు.

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి :—చాలాదినాలు పెడితే ముక్కుతాయి, అందుకే త్వరగా అమ్మడానికి ప్రయత్నంచేస్తున్నాము.

### SUPPLY OF DIESEL OIL OR KEROSENE TO THE RYOTS IN NALGONDA DISTRICT

**690—**

* 1095 Q—Sarvasri A. Ramachandra Reddy (Bhongir) and N. Mohan Rao (Ghanapur).—Will the hon. Minister for Irrigation and Agriculture be pleased to state.

(a) the steps taken by Government to supply diesel or kerosene to the ryots at controlled rates for oil engines in Nalgonda district;

(b) whether the kerosene supplied by the Indian Oil Company is being supplied at controlled rates by the dealers and agents of the Company, and

(c) whether Government has issued any instruction to Tahsildars to supervise whether the kerosene is sold at controlled rates and issue permits to the ryots for the purpose of the oil engines?

*Sri A C Subba Reddy*—(a) The Collector, Nalgonda district was instructed to make immediate arrangements for the adequate supply of high speed diesel oil or kerosene, for agricultural pumpsets by contacting the local agents of oil companies

Government have delegated powers under sub-clause (1) of clause 4 of the Kerosene (Restriction on Use) Order, 1965 to all Collectors to permit use of kerosene for power tillers and small irrigation pumpsets used for agricultural purposes.

(b) Kerosene supplied by the Indian Oil Company is being supplied at fixed rates by the dealers and agents of the company and no complaints have been received so far by the Collector in this regard.

(c) The Collector, Nalgonda had issued necessary instructions to all the Tahsildars in the district to see that the kerosene is sold at fixed rates in accordance with the Andhra Pradesh Kerosene (Price Control) Order, 1963

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి — ఇండియన్ ఆయిల్‌కంపెని సప్లై చేసిన కిరసనాయిల్ అమ్మడంలో ఎలాంటి కంప్లయింటు రాలేదని మంత్రిగారు చెబుతున్నారు ఆ కార్పొరేషన్ ఏజెంటు బ్లాక్‌లో అమ్ముతున్నట్లు floor మీద చెప్పడం జరిగింది. 9,200 లీటర్లు బ్లాక్‌లో అమ్మినట్లు విచారణలో రుజువైనది. ఇంత గందరగోళమైన తరువాతకూడా కంప్లయింట్లులేవు అంటున్నారు. గతసారి మంత్రిగారిచేతికి call attention నోటీసుఇస్తే, action తీసుకుంటామని స్పీకర్‌గారిముందు అన్నారు ఇపుడు complaints లేవు అంటున్నారు, ఇది ఎట్లా?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి.—పరిశీలించాము, పిటిషన్‌పై కలెక్టరుగారు విచారణచేయడం జరిగింది. ఒక్కరుమాత్రం ఒక్క డబ్బా రు 12 లకు అమ్మారని ఒక స్టేటుమెంటు ఇచ్చారు. అయినప్పటికీ ముగ్గురిమీద కేసులుపెట్టడమైనది, 12-2-1966 కు వాయిదాకూడా ఉన్నది. ఏమైనదో తెలియదు, విచారించడమైనది, కేసుపెట్టటడమైనది.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి.—నేను చెప్పిన విషయం విచారణ జరిగింది, బైటపడిందికూడా, దానిపై కేసులుపెట్టలేదు, 9,200 లీటర్లు బ్లాక్‌మార్కెట్‌లో అమ్మినట్లు రుజువైనది, దానిపై కేసులుపెట్టలేదు. జూన్11 నాడు నేను బలరామిరెడ్డిగారికి ఇవ్వడం జరిగింది. కలెక్టరుకు సెంట్రల్ మినిష్టర్లకు పంపడం జరిగింది. ఇంతా అయిన తరువాత కేసు పెట్టడం జరుగలేదు,

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి :—ముగ్గురిపై కేసు పెట్టారు

Mr Deputy Speaker —He says a particular case was referred and it has been admitted

*Sri A C Subba Reddy* —This has also been referred by Sri A Ramachandra Reddy and we have enquired into it One Mr Narayan Reddy lodged a complaint and on that we have conducted an enquiry. He says a tin was sold for Rs 12

9,200 లీటర్ల గురించి ఏమైనా ఉంటే మరల విచారణ చేస్తాం.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :—విచారణ జరిగింది బ్లాకు మార్కెట్టుదార్లు మంత్రులచుట్టు తిరుగుతున్నారు కేసు పెట్టకుండా ఉండడానికి దానిగురించి ఏమిచెబుతారు

(No answer)

DECREASE IN SUGARCANE AREA IN NIZAMABAD DISTRICT

**691—**

* 1589 Q —*Sri K Satyanarayana* [*put by Sri A Ramachandra Reddy*] —Will the hon Minister for Irrigation and Agriculture be pleased to state·

(a) whether the Government are aware that there is substantial decrease of sugarcane area in Nizamabad district this year, and

(b) if so, what is the acreage of decrease and the reasons therefor?

*Sri A. C Subba Reddy* —(a) The area planted (adsali crop) under Nizamsagar Canal between June 1965 and September 1965 is estimated at about 13,000 acres as against about 22,000 acres in 1965-66 thus showing a shortfall of about 9,000 acres This short-fall is mainly due to lack of sufficient rains in the monsoon months and uncertainty of water supply from Nizamsagar Project consequent on the silting up of the reservoir

(b) Due to insufficient water in Nizamsagar, planting of Eksali suarcane, i e, planting from December 1965 to March 1966 has been prohibited Thus, the estimate in the area under reduction in Eksali is about 3,000 acres in the Nizamsagar ayacut as compared to about 6,000 acres in 1965-66 Thus, there is a short-fall of about 3,000 acres under rotation in Eksali. The total area under sugarcane in the two sugar factory zones is estimated to be about 12,000 acres less than that in the previous years In the other cane-growing taluks outside the Nizamsagar area the cane areas are expected to be normal. Plantings are still going on and it is too early to furnish the areas planted.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :—నిజామాబాదు జిల్లాలో చెరుకు growing area తగ్గడానికి మంత్రిగారు చెప్పిన కారణాలు వాస్తవంకాదు. బోధన్ ద్వారా ప్రాంతాల్లో చెరుకు పంట కొన్ని వేల ఎకరాలు పెరుగుతోంది. నేను ఒక specific గ్రామం పేరు చెబుతాను. పంటకరువు అనే గ్రామంలో సర్వే నంబర్లు 401 నుంచి 403 గల భూమిలో 1960 నుంచి 1965 వరకు cane growing చేశారు. Cane growing assessment వసూలు చేశారు. తహసీలులో paddy growing అని false figures యిస్తూ డబ్బు కొట్టేస్తున్నారు. ఇటువంటివి అనేక వందల గ్రామాలున్నాయి. దాని గురించి విచారణ చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—వేరే ప్రశ్నవేయండి.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి :—మంత్రిగారు చెప్పిన కారణాలు సరియైనవి. ఇంకొక కారణం ఉంది. Sugar growing areas కి యింతవరకు sugar factories యిచ్చే facilities తగ్గించిన కారణంగా area తగ్గింది. దాని విషయం మంత్రిగారు విచారిస్తే బాగుంటుంది. ఆ విధంగా చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఎప్పుడైతే sugar factories కి చాలినంత cane grow చేయరో అప్పుడు ఆలోచిస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కొన్నిచోట్ల సాగు చేస్తున్నారు. లెక్కలు వ్రాయకుండా వసూలు చేసి జేబులో వేసుకుంటున్నారు. Expansion ఎక్కువ యినందుకు అభ్యంతరం లేదు కాని account సరిగా వ్రాయనందు వల్ల గవర్నమెంటుకి డబ్బు నష్టం వస్తున్నది. దానిగురించి enquiry చేసి ఆ విధముగా జరుగకుండా చూస్తారా ?

*Sri A. C. Subba Reddy* :—I shall request my colleague, the Revenue Minister to go into the matter.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అదికాదు అధ్యక్షా, Food, Irrigation రెండున్నాయి. ఇరిగేషనకు వాటరు తీసుకుంటున్నారు. Agricultural production ఏమయినదో తెలియదు. వారు కావాలంటే రివిన్యూ మంత్రిగారికి refer చేయవలసి ఉన్నది.

*Sri A. C. Subba Reddi* :—I said I shall refer the matter to the Revenue Minister.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :—వేరే ప్రశ్నవేయాలన్నారు. ఆ గ్రామంగురించి specific గా అడిగితే 272 similar question ఉందని disallow చేశారు. Specific గా అడిగినా సమాధానం రావడంలేదు. అవతల 80 లక్షల డబ్బు గ్రామాలలో కొట్టేస్తున్నారు. Assembly floor నుంచి అంగీకరించకపోతే అక్కడ జరుగుతున్న * * * * అరికట్టడం ఎట్లా ?

*Mr. Deputy Speaker* :—I expunge that word.

---

* Expunged as ordered by the Chair.

## Lady Constables and Sub-Inspectors

692—

* 205 (1879) *Q*.—*Sri P V Ramana*.—Will the hon Minister for Home be pleased to state

(a) how many Lady Constables and Lady Sub-Inspectors of Police are there in Andhra Pradesh, and

(b) what are their duties?

*The Minister for Home (Sri Mir Ahmed Ali Khan)*.—(a) There are one Lady Sub-Inspector, 6 Lady Head Constables and 32 Lady Police Constables

(b) The Women Police Force is primarily used for dealing with matters pertaining to women, such as guarding and escorting prisoners, tracing missing girls, abducted women, kidnapped children and juvenile offenders (girls), searching culprits, hospital guard duty for women, arrangements on the occasion of satyagrahas and processions by women, enquiries in connection with issue of passports of Pardha Nasheen ladies, enquiries concerning the arrival and departure of Pakistani ladies, verification of character and antecedents of ladies and watching the activities of women organisations etc

*Sri A. Sarveswara Rao (Eluru)*.—Is the Government satisfied with the force on hand in view of so many demonstrations in which a large number of women are participating Don't they think that if the women police are used they can handle the situation better because we hear about a lot of brutalities when the situation is handled by men police?

*Sri Mir Ahmed Ali Khan*.—The increase in the Police Force is not under consideration in view of the emergency and I think what is being continued will continue

شری پی ۔ شیام سندر راؤ ( اچنتہ ) ۔ اب تک کتنے کیس پکڑے گئے کیا آپ بتا سکتے ہیں ؟

*Sri Mir Ahmed Ali Khan*.—What I said was that due to the emergency, the increase in the women police is not being considered.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య—ఎమర్జెన్సీలో లేడీస్‌వార్‌ఫ్రంటుకి వెళ్లారా? Is it for want of money or for want of women?

*Sri Mir Ahmed Ali Khan*.—Not for want of women. For want of funds.

## EXPENDITURE ON HOUSING SCHEMES

**693—**

* 287 (3980) Q —*Sri P Rajagopal Naidu* [*put by Sri Ramachandra Rao Deshpande (Narayankhed)*] —Will the hon Minister for Panchayati Raj be pleased to state

(a) whether the State Government spent all the amount given by the Centre for the housing schemes in our State during the first three years of the Third Five-Year Plan, and

(b) if not, the reasons therefor?

*The Minister for Panchayat Raj* (*Dr M N Lakshminarasayya*) —(a) and (b) —Since the Central assistance is released on the basis of the actual amount spent by this Government on the out-lay approved by the Government of India, the question of not spending any amount received from the Centre does not arise

శ్రీ ఎం రామగోపాలరెడ్డి :— ప్రభుత్వం ఎంత ఖర్చు పెడితే కేంద్రప్రభుత్వం అంత యిచ్చి వారన్నారు. ఇంకా ఎక్కువ ఖర్చు పెడితే ఎక్కువయిచ్చే అవకాశం ఉన్నదా ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :— ఎక్కువ ఖర్చుపెడితే యిచ్చే అవకాశం ఉంది అయితే ఖర్చు పెట్టడానికి కొన్ని యిబ్బందులున్నాయి.

*Sri Ramachandra Rao Deshpande* —He said he has got certain difficulties Can we know the nature of the difficulties?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ముఖ్యంగా land difficulty చాలా ఉంది

## ACTIVITIES OF THE HOUSING BOARD

**694—**

* 447 (5388) Q.—*Sri Bh Nagabhushan Rao* —Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(a) whether the Housing Board activities are limited to the twin cities or extended to districts also,

(b) how many Engineers are working in districts under the Board at present, and

(c) are they staying at district headquarters or in the capital city.

*Dr. M. N Lakshminarasayya.*—(a) The activities of the Housing Board are at present limited to the twin cities of Hyderabad

and Secunderabad only though the jurisdiction of the Andhra Pradesh Housing Board extends over the entire State

(b) Nil

(c) Does not arise

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు :—జిల్లాలలో ఇండ్లకొరత ఎక్కువగా ఉంది కేవలం హైదరాబాదులోనే కాకుండా జిల్లాల గురించి కూడా శ్రద్ధ తీసుకుంటారా ?

డాక్టర్ ఎం ఎన్. లక్ష్మీనరసయ్య.—ఎమర్జెన్సీ మూలాన ఆగినాము. Districts లోకి కూడా enlarge చేయాలని ఆలోచనలో ఉంది

శ్రీ వి విశ్వేశ్వరరావు :— Housing Board లో opposition party కి స్థానం ఉన్నది. దానిని ఎందుకు భర్తీ చేయలేదు ?

డాక్టర్. ఎం ఎన్ లక్ష్మీనరసయ్య :—అటువంటివి నా దృష్టికి రాలేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు —ఇప్పుడు భర్తీ చేస్తారా ?

డాక్టర్. ఎం. ఎన్ లక్ష్మీనరసయ్య :—అవసరం ఉంటే భర్తీ చేస్తాము

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఇప్పుడు Housing Board మెంబర్లు ఎవరు ?

Dr M N. Lakshminarasayya.—Separate question may be put, Sir

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరు .—ఇన్ని ప్రశ్నలకు సమాధానము చెప్పినప్పుడు, మఖ్దూం మొహియుద్దీన్ గారి పేరు లేదని చెప్పిన వారికి పేర్లు తెలియకుండా వున్నవా ? Is he afraid to reveal the names of members? Why does he require a separate question?

Dr M. N Lakshminarasayya.—We are not afraid at all.

Sri Pillalamarri Venkateswarlu.—Then why............

Dr. M. N Lakshminarsayya :—Allow me to answer.
ఏదో భయపడడముకాదు. అందరిని చెబుతారా అన్నారు. కొందరిపేర్లు చెప్తమంటే చెబుతాము.
1. మూర్తిరాజుగారు, 2. రహింతుల్లాగారు, 3. అచ్యుతరెడ్డి గారు

Mr. Deputy Speaker.—The replies to other questions except Q. No 696, 698 and 700 will be placed on the Table of the House.

## BRIDGES ON ENUMULERU, ETC

698—

* 1157 Q—*Sri E Balarami Reddy (Giddaluru)*.—Will the hon Minister for Public Works be pleased to state

(a) whether the Government propose to construct bridges (i) on Enumuleru at Mundlapadu village, (ii) on Sagileru on Giddaluru-Cuddapah road at Giddalur in Giddalur taluk,

(b) if so, the estimated expenditure for the construction of the said bridges separately, and

(c) when the construction of the bridges will be taken up?

*The Minister for Public Works (Sri T V Raghavulu)*—(a) Yes, Sir

(b) The estimate for construction of the two bridges is being recast with current schedule of rates,

(c) The work will be taken up next year as a spill-over work of the Third Plan

(ఎ) అవును (బి) పెరిగ్యాల్సు రేట్సు అనుసరించి ఎస్టిమేటు తయారవుతున్నది

(సి) Spill-over work గా తీసుకోడానికి ప్రభుత్వము సంకల్పించినది

## TELEVISION STATION AT HYDERABAD

700—

* 1520 Q—*Sarvasri A Sarveswara Rao and V Satyanarayana*—Will the hon Minister for Labour and Transport be pleased to state·

whether Centre has accepted our request to open a Television Station at Hyderabad in Fourth Plan?

*The Minister for Labour and Transport (Sri B V Gurumoorthy)*—Yes, Sir

శ్రీ ఎ. విశ్వేశ్వరరావు —అధ్యక్షా, మంత్రిగారు yes అని చెప్పారు ఈ సంవత్సరము ప్రారంభిస్తారా ?

శ్రీ బి వి. గురుమూర్తి — ఒక master plan కేంద్ర ప్రభుత్వము తయారుచేసి సిద్ధపరుస్తున్నది ప్రతి స్టేటు సెంటరులో ఒక స్టేషను వుండాలనే ఆలోచన వుందని చెప్పారు ఆ విధంగా హైదరాబాదు ఆంధ్ర రాష్ట్రానికి capital కనుక ఇక్కడ కూడ ఒకటి వస్తుంది అనే ఆశాభావము వుంది ఆ ప్లాను ఇంకా formative stage లో వుంది

శ్రీ [illegible] —[illegible] ఇస్తుందా? [illegible] ప్రశ్నలు [illegible] చెప్పండి?

శ్రీ [illegible] —[illegible] చాందా కమిటీవారు వచ్చారు [illegible] strengthen [illegible] హైదరాబాదు [illegible]

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —దరఖాస్తు పెట్టారు అది కేంద్రప్రభుత్వము మంజూరు చేసినట్లు లేదు. Waste paper basketలో పారవేశారేమో finalise అయిన సర్కు వచ్చినవి ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు వున్నవి రాంతదేశములో హైదరాబాదు అనే ఒక పట్టణము వుందని కేంద్ర ప్రభుత్వము పూర్తిగా మరచి పోయినట్లు కన్పిస్తున్నది మిగిలిన పెద్ద పట్టణాలకు వచ్చిన సందర్భములోనే ఇక్కడకూడ రావాలని మంత్రివర్గము గట్టిగా పట్టుబట్టి ప్రయత్నము చేయబోతున్నారా?

శ్రీ పి. వి. గురుమూర్తి —నేను వ్రాయడమేకాదు. ముఖ్యమంత్రిగారి నేతకూడా అక్కడ మంత్రి గారికి వ్రాయించడము జరిగింది అది తీసుకొని రావడానికి పోతున్నాము

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —మన కాగితాలన్నీ ఢిల్లీలో Waste paper basketలో పడవేస్తున్నారు లేకపోతే ఎందువల్లరాదు?

శ్రీ పి. వి. గురుమూర్తి —ముఖ్యమంత్రిగారు వ్రాసినది Waste paper basketలో పడవేస్తున్నారంటే అది సబబు అయిన విషయముకాదు

శ్రీ ఎ. కె. ఆర్. శర్మ.—చాందా కమిటీ సిఫార్సులు ప్రకటించారు చాందా కమిటీ రిపోర్టు final గా ఇచ్చారని తెలుసుకదా ఆ కమిటీ రిపోర్టులో మన హైదరాబాదు విషయము mention చేశారా? ఆ కమిటీ రిపోర్టు ఇక్కడ పెట్టడానికి వీలు అవుతుందా?

శ్రీ పి. వి. గురుమూర్తి —ఆ రిపోర్టు కాపీ మాకు కూడా రాలేదు. మేముకూడా పేపర్సులో చదివినాము ఇక్కడకు వచ్చినపుడు వారు అడిగిన ప్రశ్నలకు నేను సమాధానము యిచ్చాను. చాల సంతృప్తికరముగా వున్నవి చాల బాగా వున్నవి అని appreciative letter వచ్చినది. కాని వారి రిపోర్టు మా వరకు రాలేదు కనుక ఆ రిపోర్టులోని వివరాలు చూడనిదే చెప్పలేను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం —అధ్యక్షా. మన గవర్నమెంటు తరఫున జవాబులు చాలసంతృప్తిగా ఇచ్చాము అన్నారు ఆ జవాబులు చెప్పిన వారికి ఒక రిపోర్టు కాపీ తెచ్చుకొనే అదృష్ట ములేదా?

శ్రీ పి. వి. గురుమూర్తి —అదృష్ట ము, దురదృష్ట ముకాదు. అందరికి పంపినప్పుడు మనకు వస్తుంది.

## SHORT NOTICE QUESTION AND ANSWER

### MISAPPROPRIATION IN DENDIGUNDLAPALLI VILLAGE PANCHAYAT

701—

S.N. Q. No 2743-L —*Sri Y Peddaiah* (Devarakonda).—Will the hon Minister for Panchayati Raj be pleased to state·

(a) whether it is a fact that Sri Narendra Kishan, President of Dendi Gundlapalli village panchayat, Devarakonda taluk, Nalgonda district has misappropriated an amount of Rs 8,000,

(b) if so, when, and

(c) the steps taken to recover the amount from him?

Dr *M N Lakshminarasayya* —(a) The Collector, Nalgonda has reported that Sri Narendra Kishan has to account for a sum of Rs 6,890 and it cannot be said at this stage whether he has misappropriated or misused any amount

(b) The amounts were withdrawn between 18-8-64 and 7-9-1965 ·

(c) As the records have not been handed over by Sri Narendra Kishan, action is being taken by the Collector to obtain them for investigation

(ఎ) —కలెక్టరు అది 8 వేల రూపాయలుకాదు, 6890 రూపాయలు ఎకౌంట్ సర్పంచ్ ఇంకా ఇవ్వలేదు అని చెప్పారు అది మిస్ అప్రొప్రియేషనా మిస్‌యూజా అనేది ఇంకా తెలియదన్నారు

(బి) ఈడబ్బును 18-8-64—7-9-65 మధ్య డ్రా చేశారు

(సి) సరెండరకిషన్ ఈరికార్డులు ఇంకా hand over చేయలేదు కనుక దానికి action తీసి కొంటున్నాము

శ్రీ వై పెద్దయ్య:—ఇతడు దాదాపు 8 వేలుతిన్నట్లుగా ఇతనిమీద విశ్వాసరాహిత్య తీర్మానం రేపుకాక ఎల్లుండి ప్రవేశపెడతారనగా 3 వేల రూపాయలు తీసికొని తన స్వంతలారి బాగుచేసుకొని అవిశ్వాస తీర్మానం అయిన తరువాత జిల్లా అధికారులు రికార్డులు hand over చేసుకొటానికి వెడితే వారిని లెక్కచేయకుండా వున్నాడు పేర్వాల గ్రామంలో పంచాయితీ అధ్యక్షుడు 8 వేలు తీసికొంటే అక్కడ ఆఫీసర్లు వ్రాసి పంపినప్పటికి, రుజావు అయినప్పటికి ఇక్కడవున్నవారు ఏమిచర్యతీసికోవటంలేదు మరి వారిపై ఏమి యాక్షన్ తీసికొంటున్నారు ?

డాక్టర్ ఎం. ఎన్ లక్ష్మీనరసయ్య —ఆయనపై కోర్టుకు వెళ్ళి stay తెచ్చుకొన్నాడు stay order తెచ్చుకొంటే సర్పంచ్‌గా ఆయనే వుంటాడు అది తేలిన తరువాత తప్పకుండా యాక్షన్ తీసికొంటాము

శ్రీ ఎ రామచంద్రారెడ్డి — stay తెచ్చుకొన్నది సర్పంచ్ ఎన్నికలు అవటంకోసకే, 8 వేలు కాజేసిన విషయంలో హైకోర్టుకు ఏమీ సంబంధంలేదు. అవిశ్వాస తీర్మానం పాస్ అయిన తరువాత ప్రభుత్వంకాని, R.D.O కాని రికార్డులు తీసికోవటానికి డబ్బువసూలు చేయటానికి ఏచర్యలు తీసికొన్నది ?

డాక్టర్ ఎం ఎన్ లక్ష్మీనరసయ్య:—సర్పంచ్ ఎవేడ్ చేస్తున్నాడు. గౌరవసభ్యులు చెప్పింది కరెక్టే ఆయన కోసం వెడితే ఇంట్లోవుండడు ఇవన్నీ సహజము. ప్రయత్నం చేస్తున్నాము తప్పకుండా ఈడబ్బు రాబట్టటానికి తగిన ప్రయత్నాలు చేస్తున్నామని చెబుతున్నాను

శ్రీ వి విశ్వేశ్వరరావు —మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు అది మిస్‌యూజో, మిస్ అప్రొప్రియేషనో సందేహంగావుందని చెప్పారు. అది సర్పంచ్ తీసికొన్నాడని తెలుసును. సరైన వోచర్స్ లేకపోవటంవల్ల మిస్ అప్రొప్రియేషన్ అని కలెక్టరుకు తెలుసు మరి మిస్‌యూజా, మిస్ అప్రొప్రియేషనా అని కలెక్టరు ఎందుకు సందేహిస్తున్నాడు ? ఎందుకు చార్జి తీసుకోటానికి వీలులేకుండా పోయింది ? యాక్టు ప్రకారం ప్రాసిక్యూట్ చేయవచ్చుకదా ఎందుకు చేయలేదు ?

డాక్టర్ ఎం ఎన్. లక్ష్మీనరసయ్య.—ప్రాపర్ ఎకౌంట్స్‌లేకుండా రసీదు పుస్తకాలుచూచిన తరువాతనే మిస్‌యూజు చేశాడా మిస్ అప్రొప్రియేషన్ జరిగిందా లేక ఒక పద్దునుండి ఇంకొకపద్దులో పెట్టాడా అని రికార్డ్సు చూస్తేకాని తెలుస్తుంది. ఆయన ఎవేడ్ చేస్తున్నాడు. దాని గురించి శీఘ్రముగా మళ్ళీ చర్యలు తీసికోటానికి orders issue చేస్తాను

# WRITTEN ANSWERS TO QUESTIONS

## LABOUR CONTRACT CO-OPERATIVE SOCIETIES

695—

* 878 (1483) Q—*Sarvasri A Sarveswara Rao and V Satyanarayana.*—Will the hon Minister for Co-operation be pleased to state

(a) what is the number of labour contract co-operative societies proposed to be organised during the Third Plan period,

(b) how many such societies were organised so far and the societies to be formed in 1965-66, and

(c) whether the Government have examined the soundness of these societies and how far the weaker sections of the community are benefited thereby?

A—(a) 125

(b) 127 primary labour co-operatives, have been organised so far As the target for the Third Five-Year Plan has already been achieved, no fresh labour co-operatives are going to be organised during 1965-66

(c) Government have constituted a committee to examine the working and financial position of the Labour Co-operative Societies and federations in the State and make recommendations to the Government to improve and strengthen them. The Committee among others will examine how the weaker sections of the community are benefited by the formation of labour co-operatives The committee has not yet finalised its report

## CAUSEWAY ACROSS RIVER CHAYYAR, CUDDAPAH DISTRICT

697—

* 1455 Q—*Sri K Mara Reddy (Rajampet)*—Will the hon Minister for Public Works be pleased to state:

(a) at what stage is the vented causeway across the river Chayyar near Nandalur in Cuddapah district, and

(b) is it a fact that the delay is due to non-supply of steel and cement in time?

A—(a) The present stage of the work is given below·

(1) Casting and driving of R.C.C. sheet piles has been completed;

(2) Construction of body wall on upstream side has been completed,

(3) Laying raft concrete and constructing masonry piers and abutments has been completed for 67 vents and laying R C C deck slabs has been completed for 54 vents The work on the additional vents in the middle (with 7 vents) is to be taken up;

(4) Soling and lean concrete has been completed except for a length of 700 feet,

(5) Wearing coat has been laid to a length of 1,500 feet and further work is in progress,

(6) Construction of apron packing has been completed to a length of 1,200 feet and further work is in progress, and

(7) Forming of approach roads has not yet been taken up since the land acquisition has not been finalised and the land handed over by the Revenue Department

(b) The delay is due to non-supply of cement in time

REPAIRS TO DWAJASTHABHAM AT JAGARLAMUDI TEMPLE

699—

* 13 (2939) Q—*Sri Tenneti Viswanatham*—Will the hon Minister for Law and Prisons be pleased to state

(a) when were the dawajasthambham etc., at the three temples at Jagarlamudi (Bapatla taluk) repaired and what was the cost,

(b) were there representations against the Executive Officer when the work was in progress regarding the defective materials and unaccountable expenditure, and

(c) whether any enquiry was made; if so, with what result?

A.—(a) During 1959 and 1960 the works relating to three dhwajasthambhams were executed at a cost of Rs 12,120-81.

(b) The answer is in the affirmative

(c) The dhwajasthambams are found to be not erect Government are examining the question of deputing a Superintending Engineer, to scrutinise the place and estimates and to check-measure the works

PLAN PUBLICITY

701—

* 1407 Q —Sri P Rajagopal Naidu —Will the hon Minister for Labour and Transport be pleased to state

(a) what is the expenditure incurred for recording songs and the aid given to the dramatic troupes so far during 1965-66 for plan publicity, and

(b) to whom the aid was given?

A —(a) No expenditure has been incurred for recording songs and no aid has been given to any dramatic troupes so far, during 1965-66 No similar expenditure has been incurred during the previous years also

(b) Does not arise

## MESSAGES FROM THE COUNCIL

*Mr Deputy Speaker* —I am to announce to the House that I have received the following three messages from the hon Chairman, Legislative Council —

Re THE ANDHRA PRADESH (TELANGANA AREA) ABOLITION OF INAMS BILL, 1966

1 "In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh (Telangana Area) Abolition of Inams Bill, 1965 as passed and agreed to by the Legislative Council on 22nd February 1966 without any amendments, and signed by me"

Re THE ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES (AMENDMENT) BILL, 1966

2 "In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules I transmit a copy of the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1966 as passed and agreed to by the Legislative Council on 22nd February 1966 without any amendments, and signed by me"

Re THE ANDHRA PRADESH SHOPS AND ESTABLISHMENTS BILL, 1966

3 "In a accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh Shops and Establishments Bill, 1966 as passed and agreed to by the Legislative Council on 23rd February 1966 without any amendment, and signed by me"

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఒక సంతోషకరమైనవార్త చెప్పాలి. ఇవేళ మార్చి 2వ తేది కొండా వెంకటప్పయ్య పంతులుగారు జన్మించి ఇవాళకు 100 సంవత్సరాలు పూర్తయింది. వారు ఇదివరకు కాంపోజిట్ మద్రాసు స్టేటులో మెంబరుగా వున్నారు. ప్రభుత్వమే సెంటినెరీ జరిపి వుండవలసింది. మనం వారికి జేజేలు చెప్పటం ధర్మం. ఇక్కడ మనం వారిని స్మరించటం సముచితము.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—మీరు కన్సిడర్‌చేసి కాంప్లిమెంటరి మెసేజ్ వ్రాసి ఇస్తే దానిపై House సమ్మతితీసికొంటే మంచిదికదా !

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అభ్యంతరంలేదు.

## Re SUPPLY OF STATIONERY ARTICLES TO M.L.As

శ్రీ పి. గున్నయ్య :—అధ్యక్షా, మా pay bills కు సంబంధించిన కాగితాలు ఎంకాల క్రింద ఎగిరిపోతున్నాయి. కనుక అవి ఎగిరిపోకుండా పేపర్‌వెయిట్స్ ఇప్పించండి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—మీవద్ద పంకాబంద్ చేయుమని చెబుతాను. [నవ్వు]

శ్రీ పి. గున్నయ్య :—కాగితాలు పైన పెడుతుంటే ఎగిరిపోతున్నాయి. లోపల పెడితే కనిపించవు. ఇదికూడా పోదుపేనా అధ్యక్షా? తమ హయాంలో హక్కులు కాపాడాలి. సిరాబుడ్డి, కలం, పెన్సిలు మాకు సప్లయి చేయించాలి. రేపటినుండి ఇవైనా ఎరేంజ్ చేయాలని తమరు రూలింగ్ ఇచ్చి మా హక్కులు కాపాడాలి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—రూలింగ్ అవసరంలేదు. చూద్దాం.

# CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

## Re STRIKES BY THE WORKERS OF THE A.C.S. MILLS, GUNTAKAL

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి (గూటీ) :—అధ్యక్షా, గుంతకల్లు టెక్స్‌టైల్‌మిల్‌లోని 1800 మంది కార్మికులు నాలుగు సంవత్సరాల బోనస్ కోసం జనవరి 17 నుండి సమ్మె చేస్తున్నారు. చట్టరీత్యా వారికి నాలుగు సంవత్సరాలు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వము లేబర్ డిపార్టుమెంటుకూడా అంగీకరించాయి. అక్కడ నడుపుతున్న కోఆపరేటివ్ మిల్లుకూడా ప్రభుత్వంమీద ఆధారపడివుంది. అయినా ప్రభుత్వం చట్టరీత్యా కార్మికులకు రావలసిన వాటిని అమలుపర్చవలసిందని మేనేజిమెంటును ఒప్పించి, వారిచేత ఇప్పించకుండా సమ్మెను నిషేధించటం, ఈసమస్యను ఎటూ తేల్చకుండావుంచిన ఫలితంగా ఈరోజుకు సమ్మె ఇంకా కొనసాగుతున్నది. గత నెల 8వ తేదీనో 28వ తేదీనో ప్రభుత్వం ఈసమ్మెను నిషేధిస్తూ ప్రకటించిన తరువాత మిల్లు మేనేజిమెంటువారు లాకౌట్‌చేసి ఎవరినీ రానీయకుండా చేశారు. గత 21వ తేదీ కార్మికమంత్రిగారిని కల్సుకోవటం జరిగింది. మంత్రిగారు దానిగురించి సానుభూతితో ఆలోచిస్తానని చెప్పినమాట వాస్తవమే. 21 నుండి సమ్మె కొనసాగుతున్నది. నాకు తెలిసినంతవరకు

మంత్రిగారు ఏర్పాటుచేసిన సమావేశానికి కూడా రావటానికి ఆ మేనేజిమెంటువారు సిద్ధంగాలేరని ఈప్రభుత్వమూ కాంగ్రెసు ప్రభుత్వము, అక్కడి మేనేజిమెంటూ కాంగ్రెసు మేనేజిమెంటు. ఆ మేనేజిమెంటు ఈప్రభుత్వంపై ఆధారపడివుంది వారికి డబ్బు కేటాయించకపోతే నోరుమూసుకొని వుండవలసి వస్తుంది మంత్రిగారు కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించి నాల్గు సంవత్సరాలు బోనస్ ఇప్పించి, సమ్మెకాలంలో వారికి వేతనాలు ఇచ్చి వెంటనే లాకౌట్ తెరపించి కార్మికులు పనిచేసే అవకాశం కల్పించాలి నిన్నటిరోజు జరుగవలసిన త్రైపాక్షిక సమావేశం జరుగలేదు ఎప్పుడు జరుగుతుందో, అసలు జరుగుతుందోలేదో కూడా తెలియటంలేదు కనుక ప్రభుత్వం సంపూర్ణముగా బాధ్యత తీసుకొని మిల్లు తెరిపించి 1,800 కార్మికుల ఆకలి చావులనుండి కాపాడటానికి చర్యలు తీసికోవాలని మంత్రిగారిని కోరుతున్నాము

*Sri B V Gurumoorthy* —Sir, the Andhra National Textile Workers' Union, Guntakal, raised demand for payment of bonus for the years 1961-62, 1962-63 and 1963-64 in the year 1964. Even in August, 1964 I convened a Joint Meeting of the parties and it was decided then that if the Bonus Commission's recommendations were given retrospective effect the management would implement the recommendations accordingly But only, recently the Government of India have passed the Bonus Act on the basis of the recommendations of the Bonus Commission and it is up to the management to implement the commitments made in the Joint Committee meeting convened by me The management contends that the Bonus Act is not applicable to them in respect of year 1961-62 to 1963-64 and in spite of the best efforts of Commissioner of Labour who convened another Joint Meeting of the parties in November, 1965, the management still are of the view that the Bonus Act does not extend to the demand for bonus for the years mentioned above In view of this attitude of the management there is no other go for the Government than to refer the dispute over the demand for the payment of bonus to adjudication

Under section 33 of the Payment of Bonus Act any dispute regarding payment of bonus in respect of any accounting year ending on any day in year 1962 the bonus should be paid in accordance with the provisions of the Payment of Bonus Act, not withstanding the fact that no such dispute was pending in respect of subsequent accounting years I would like to clarify here, that the dispute over the payment of bonus was taken up under conciliation by Labour Officer, Anantapur in August, 1964 and he sent a failure report to Government It is incumbent upon the Government that pending adjudication of the industrial dispute, to see that industrial peace is also maintained and

accordingly an order has been issued prohibiting the strike in the Andhra Co-operative Spinning Mills, Guntakal, which commenced from 17-1-1966 But I understand that in spite of the prohibitory orders the strike is still continuing causing inconvenience to the workers and also contributing to the loss in production I would, therefore, appeal to you, members, and also to the workers and their leaders through you not to continue the strike and to await for a little more time for the award of the Industrial Tribunal, which the Government will see that the management implements without delay

I would like to clarify one or two more points As has been mentioned by the hon Member, Sir, we expected a meeting to be held on the 28th I had discussed this matter with my colleague, the hon Minister for Co-operation who has also agreed to send for the representatives of the management as well as the Registrar of Co-operative Societies Unfortunately the Registrar is not here at the moment He is expected in the town on 3rd or 4th As soon as he returns, I and the hon. Minister for Co-operation will sit with the Registrar, with the representatives of the Managements, and the workers and try our best to effect a settlement

శ్రీ వి. శ్రీకృష్ణ (మలక్‌పేట) —Settlement అయ్యే వరకు కార్మికులు అంతా బయటఉన్నారు లాకౌట్ ఉంది Victimisation లేకుండా, పనిలోకి తీసుకోవడానికి ఏర్పాట్లు చేస్తారా? Wages విషయంలో settle చేస్తే settle చేయవచ్చు. లేకపోతే adjudication కు refer చేయవచ్చు legal గా ఉన్నంతవరకు wages ఇవ్వడానికి adjudication కు refer చేయవచ్చు. ఈలోపల ఎటువంటి విక్టిమైజేషన్ లేకుండా పనిలోకి తీసుకోవడానికి ప్రభుత్వం చూస్తుందా?

శ్రీ బి.వి. గురుమూర్తి.—సమ్మె illegal. ఎవరైనా బాధ్యతగలవారు వస్తారేమో అని చూచాను. ఆవిధంగా 8 రోజులు ఊరుకొన్నాను. ఎవరూ రాలేదు. మొన్న అసెంబ్లీలో వారు చెప్పారు. దీనికి బాధ్యులు INTUC యో A.I.T.U.C యో నాయకుడు ఎవరో వస్తారని చూశాను, కాని ఎవరూ రాలేదు Reference ను ఎనిమిదిరోజులు prohibit చేయడానికి 8, 10 రోజులు చూచిన తర్వాత సంజీవరెడ్డిగారు, వారు (శ్రీకృష్ణ) వచ్చి కలిశారు, ఈసంగతి వారికి చెబితే ఒప్పుకొన్నారు ప్రయత్నంచేస్తున్నాం. రెండుమూడు రోజులు కూర్చొని ఆలోచిస్తాము. All aspects of the problem will be considered and we will try our best to settle the issue as early as possible.

శ్రీ వి. శ్రీకృష్ణ —7వ తేదీన ఎడ్జుడికేషన్‌వారు సమ్మె illegal అని declare చేశారు. 7వ తేదీవరకు సమ్మె legal అంతవరకు refer చేయలేదు. refer చేసిన తర్వాత

[illegible] illegal [illegible] wages [illegible] claim [illegible]
ties legal [illegible] INTUC [illegible]
[illegible]
[illegible]
[illegible]
tes [illegible]

[illegible] —Adjudication [illegible] refer [illegible]
[illegible]
riod [illegible] Conpensation [illegible]
illegal, partly I N T U.C. partly A I T U C
support and sympathy ఉంది Sir, it is all in a confused state of affairs However, Sir, we are seized of the matter and we are straining our nerve to se[illegible]s
that end a meeting wil[illegible]e
Registrar of Co-operativ[illegible]er
for Co-operation has ag[illegible]

## Re: DISPUTE BETWEEN THE MANAGEMENT AND WORKERS OF KAVUTHA STEEL PRODUCTS

శ్రీ ఎం లక్ష్మణస్వామి (కంకిపాడు) —అధ్యక్షా, ఈ కౌతా స్టీల్ ప్రాడక్ట్సు అనేది, విజయవాడకు దగ్గరగా, నాలుగుమైళ్ళ దూరంలో రామవరప్పాడులో ఉంది ఇది మనరాష్ట్రంలో ఒక కీలకమైన పరిశ్రమ సంఖ్యలో 120 మంది కార్మికులు పనిచేస్తున్నా, ఇది ముఖ్యమైన పరిశ్రమ ఇదివరలో యజమానులకు, కార్మికులకు ఒక అగ్రిమెంటు జరిగింది అది 20-12-64తో అయిపోయింది 14 మాసాలు అయిన తిరిగి ఎటువంటి అగ్రిమెంటు వ్రాసుకోలేదు కార్మికులు ఇంకొక అగ్రిమెంటు వ్రాసుకోవాలని కోరుతున్నారు దానికి యజమానులు నిరాకరించారు. "అక్కడ రెండు యూనియన్లు ఉన్నవి ఎవరితో అగ్రిమెంటు చేసుకోవమంటారు" అని మేనేజిమెంటు అంటే, ఆరెండు యూనియన్సు ఒకటై మజ్దూర్‌సంఘంగా మారింది. దానితో అగ్రిమెంటు చేసుకోమని కార్మికులు కోరితే, "యూనియన్‌తో చేసుకోము, వ్యక్తులతో చేసుకొంటామని" యజమానులు అంటున్నారు. 21-12-65వ తేదీన 10 మందిని Workers ని lay off ప్రకటించారు. ఎలక్ట్రిసిటీ చాలడంలేదని కారణంచెప్పారు. ఈ పదిమంది structural workers వీరికి విద్యుచ్ఛక్తితో సంబంధంలేదు. ఇందులో ముగ్గురు ఆర్క్‌వెల్డింగులో ఉంటున్నారు. అసలు electricity ప్రధాన సమస్యకాదు, lay off చేయవలసిన అవసరంలేదు. తొమ్మిది వారాలు అయింది 45 రోజులుకంటె lay off చేయకూడదు lay off తొలగించవలెను

కొంత వారికి compensation ఇవ్వాలి ఈతొమ్మిదిరోజులలో 7 రోజులు సెలవులు వచ్చింది. లాల్ బహద్దూర్ శాస్త్రిగారు చనిపోయినప్పుడు 2 రోజులు సెలవులు, రిపబ్లిక్ డేకి ఒకరోజు, సంక్రాంతికి రెండు రోజులు, ఒక కార్మికుడు చనిపోతే ఒకరోజు ఈవిధంగా 7 రోజులు సెలవులు వచ్చాయి 7 రోజులకు lay-off పద్ధతిలో జీతం ఇవ్వలేదు ఈ 7 రోజుల జీతం ముందు ఇప్పించి lay-off రద్దుచేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా ? అక్కడ ఉన్న మజ్దూర్ సంఘంతో, యజమానులు అగ్రిమెంటు చేసుకునేటట్లు చూస్తారా ? అక్కడ సమ్మెరాకుండా సవ్యంగా ఈసమస్యను పరిష్కారం చేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను

Sri *B V Gurumoorthy*—Sir, I understand that there is no retrenchment in the Kowtha Steel Products, Ramavarappadu as alleged by the member but only a lay-off of 10 workers. The lay-off of the 10 workers has been necessitated due to lack of work and power cut imposed by the Government The hon Member was referring to only power cut But the reasons adduced, as my information goes, is, lack of work also The Regional Assistant Commissioner of labour, Guntur convened a joint meeting of the parties on 31-12-1965 and advised the union to raise an industrial dispute over the lay-off, but the union has not given a reply so far Though the union has alleged that the management has been systematically adopting anti-labour policy the union has not been able to adduce any malafides against the action of the management in laying-off the workers This is the position, Sir

శ్రీ ఎం లక్ష్మణస్వామి —Lay-off చేసేటప్పుడు ప్రైవేటియేట్ మీటింగు జరగాలని మంత్రిగారు ఇదివరలో అసెంబ్లీలో ప్రకటించారు అలాంటి సమావేశం జరగకుండానే సడన్‌గా 21–12–1965 న lay-off ప్రకటించారు ఈవిషయంలో మంత్రిగారు ఎట్టిచర్య తీసుకుంటారు ?

శ్రీ బి.వి. గురుమూర్తి.—నేను ఇప్పుడే చదివాను. A joint meeting of the parties on 31-12-65 was held and advised the union to raise an industrial dispute over the lay-off వారు industrial dispute లేవదీసే adjudication ద్వారా దానికి సంబంధించిన పని మేము చూస్తాము. దానికి ఎవరూ బాధ్యత తీసుకోవడంలేదు. Industrial Disputes Act ప్రకారం గ్రీవెన్‌సెస్ ఉన్నాయి. ప్రొసీజరు ఉంది కేవలం ఇక్కడ అడిగితే చాలదు. దానిని ఎవరైనా invoke చేస్తే ఏమిచేయాలో చూస్తాము. కేవలం ఇక్కడ అడిగితే ఏమీ చేయలేము. Grievances redressal కు ఆవిధంగానే చేయమని కోరుతున్నాను. అసలు dispute లేవదీయడానికి union ముందుకు రాకపోతే ప్రభుత్వం ఏమిచేస్తుందో నాకు తెలియదు.

piece కు గాని, public sector విధానానికి గాని ఎంతవరకు మంచిదో బోధపడడం లేదు. ముఖ్యంగా ఈ unpaid labour practice, ఈ victimisation పద్ధతులమీద గవర్నమెంటు ఎంతవరకు చర్యతీసుకుంది? గవర్నమెంటువారు చెప్పినప్పటికి managing director లెక్కచేయడంలేదని ప్రభుత్వం భావించినా, దానిమీద ప్రభుత్వం ఏమిచర్య తీసుకుంటోంది? Management, INTUC ని crush చేయడం ఇతర యూనియన్‌తో కలిసి యూనియన్లమధ్య పోట్లాట, తగాదాలు పెట్టడం, communist union తో కలిసి INTUC ని victimise చేయడం జరుగుతోంది INTUC పూర్తిగా చచ్చిపోయిన తరువాత కమ్యూనిస్టు యూనియన్ వస్తుందో రాదో దేముడికి తెలును ఇప్పుడైతే ఆ ఇరువురుకలిసి ప్రభుత్వం చెప్పిన సలహాను ఒప్పుకోకపోవడం జరుగుతోంది ఆది Defence industry. ఈరోజున emergency వుంది ఈ కార్ఖానాను పూర్తిగా మూసివేయడానికి సిద్ధంగాదావుంది ఈతగాదా ఏదోవిధంగా పొడిగిస్తే అది చాలాపెద్ద తప్పుడుదారని మనవిచేస్తున్నాను. రెండుసంవత్సరాలనుంచి crush చేయడం జరుగుతున్నది. ప్రభుత్వం ఈ తగాదాలో కల్పించుకోకపోతే అక్కడ పెద్ద clash కావచ్చు. ఆవిధంగా workers కు, company కి నష్టంరావచ్చు. ఇఖ

చాలా serious situation. దీనిలో మంత్రిగారు కలుగజేసుకొని [illegible] పరిష్కరిస్తే బాగుంటుంది. ఇప్పుడు tribunal కు refer చేస్తారు. దీనివల్ల ఇది తేలేవరకు 2 సంవత్సరాలు పడుతుంది. ఈలోగా నెలకు 80 నుంచి 60 వరకు జీతం తగ్గించుకొని వారు బ్రతకాలంటే [illegible] ఇది దానిని court కు పంపినా ఎక్కడికి పంపినా, దానిని [illegible] కేవలం [illegible] దారితీస్తుందని మనవిచేస్తున్నాను. దీనిని గురించి మంత్రిగారు [illegible] తెలియజేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను

Sri B V *Gurumoorthy* —Sir, the Praga Tools Ltd, has been bifurcated into two divisions from 1-4-1965 and the foundry section has been shifted to Kukatpalli This is the only section for both the factories at Kavadiguda and Kukatpalli The management introduced, 'a group incentive scheme' in this section from 8-6-1965, and had put up a notice indicating its effective implementation from 12-10-1965 and during the initial period of this scheme, 17 workers were alleged to have not co-operated with the management and they were transferred from the foundry section without following the required procedure for issuing punishments All these workers were reported to have not co-operated with the management on 14-10-1965 and immediately were transferred to Security Department without assigning any work but without effecting their emoluments. This is the attitude of the management, Sir On 27-11-1965 the management transferred 9 out of the 17 workers from Security Department to Die Section at Kavadiguda and 3 more workers to Forge Shop at Kukatpalli where there are no substantial posts of the nature of trade to which these workers were accustomed On 11-12-1965 the remaining 5 workers were also transferred to Forge Machine Shop

These 17 workers are said to be highly skilled and seniors of the factory as accepted and agreed to by the management during the joint meetings before the Regional Assistant Commissioner of Labour. As a result of these transfers the workers suffered loss of group incentive wages That is the loss they have sustained as a result of this transfer. The management has also not given any notice as required under section 9-A of the Industrial Disputes Act The usual procedure of calling for explanation etc., required to be followed when the transfer is effected as a measure of punishment, has not been followed

In these circumstances Government have referred the dispute over the transfer of these 17 workers to adjudication to the Industrial Tribunal, Hyderabad

Under the agreement, dated 20-12-1963, the Praga Tools Ltd., retrenched 92 workmen with effect from 1-1-1964 Out of the 92 workers, 41 workers filed Writ Petition No 1501 of 1963 and against the judgment in the Writ Petition, 28 workers of the 41 workmen filed a Writ Appeal No 37 of 1964 Against the orders of the High Court passed in Writ Appeal No 37 of 1964 against Writ Petition No 1501 of 1963, the management of Praga Tools Ltd filed an application for leave to appeal to the Supreme Court It is a fact, Sir, that they have appealed to the Supreme Court over the decision of the High Court and to this perhaps, Sri Sanjeeva Reddy was referring to as litigant attitude of the management in a public sector concern The Government Pleader, High Court, was informed that it is not necessary to contest the leave application as Government felt that there were no important legal issues involved

So far as legal aid is concerned I may say that Government would not be interested in contesting all appeals on their own but only such as involve a point of law They cannot also aid the union in any way to obtain legal aid, as such assistance to union will be construed as a partisan attitude on the part of the Government

This is the statement I have made in respect of call attention notice given by hon Sri G Sanjeeva Reddy, Sir There has been some hunger-strike, Sir But according to the grievance procedure or Industrial Disputes Act hunger-strike have no specific importance under the Act under any scheme of things Generally that is resorted to by many people Government might have sympathies But that cannot solve a problem as soon as some body goes on hunger-strike Better counsel should prevail The grievance machinery is there That has to be taken advantage of I have discussed this matter with Mr Kelkar also a few days back I tried to contact him He was not there He had been to Delhi Later on he came back Again, I was told that he has gone to Madras I am trying to contact him, Sir But two more unions are concerned in this One is affiliated to A I T.U C and the other is to I N.T U C At Kukatpalli I N.T U.C. seems to be having a majority In the over-all industry, the A I T.U C. seems to be having a majority The management also has played a certain role to which Mr Sanjeeva Reddy perhaps, rightly takes exception to But, Sir, after all the industry has to run Industrial peace has to be maintained

and towards that end the Government will try to take all steps and also seek your co-operation, Sir, because you are also in a way associated with that industry as a Director

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —అధ్యక్షా, Public Sector Industries లో undertaking లో Managements Boards వుంటున్నాటిలో workers representation వుంటే, INTUC, APTUC, workers కు waitage ఇస్తే working of the industry proper గా వుంటుంది

*Mr Deputy Speaker*—Is he making a reference to what hon Member Sri Sanjeeva Reddy said?

*Sri Pillalamarri Venkateswarlu*—No, no He is also a representative of the workers వాళ్ళు వాటిలోఉంటే ఈతగాదాలురావు ఎవరో capitalists అవడంవల్ల చిక్కువస్తున్నది లేకపోతే ఈ తగాదాలురావు అందుచేత representation దాంట్లో ఇస్తారా ?

*Mr Deputy Speaker*—Not, during the time of call attention.'

శ్రీ బి. వి. గురుమూర్తి —అధ్యక్షా, Pubic sector అని management అని, యజమానులని అనేవారు ఎవరోలేరు ఇది Government of India Undertaking, Sir, perhaps a few shareholders also might be there But there is no management who are trying to exploit the workers. Perhaps, there is some misunderstanding between the Managing Director and the workers

శ్రీ జి సంజీవరెడ్డి —అధ్యక్షా, మంత్రిగారు చెప్పినదాంట్లో కొంత Clarification కావాలండి మొదటిది Hunger-Strike చేయకూడదని చెప్పారు Industrial Disputes Act లో section 22 and 23 క్రింద strike మీద పోవడానికి వీలుంది. అయినా emergency దృష్ట్యా production దెబ్బ తినకుండా వుండేదానికి మేము hunger-strike చేశాం ఒక ప్రక్క management యొక్క action is not justifible అని ప్రభుత్వంవారు feel అవుతున్నారు మరొకప్రక్క hunger-strike చేయడం న్యాయంకాదని .. . . ... ... .. . .... .. . .. ..

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —న్యాయంకాదని వారు చెప్పలేదు I do not think he has said that.

శ్రీ బి వి గురుమూర్తి —న్యాయంకాదని అనలేదండి G. O. Procedure లో అది లేదు, దీనివల్ల అటువంటి dispute settle కాదు, దానికి వేరే machinery వుంది అని చెప్పినాను.

శ్రీ జి సంజీవరెడ్డి —Industrial Disputes Act ప్రకారం రెండే మార్గాలు వున్నాయి. ఒకటి కోర్టుకుపోవడం, రెండోది స్ట్రైక్‌చేయడమూ. అదికాకుండా గవర్నమెంటూ హైకోర్టువారూ కూడా 92 మంది వర్కర్సును తీసివేయడం అన్యాయం అని చెప్పిన తర్వాత వారు సుప్రీంకోర్టుకు పోతే అప్పుడు workers తమకు లాయరును ఇవ్వమని గవర్నమెంటును కోరితే ఇది లీగల్‌గాలేదుగనుక మేము లాయరును ఇయ్యము అని ప్రభుత్వం అనడం ఏమిన్యాయము ? దానిగురించి మళ్లీ ఒకసారి ఆలోచిసే బాగుంటుందని మనవిచేస్తున్నాను

శ్రీ బి వి గురుమూర్తి —Public Sector undertaking లో High Court తీర్పు ఇచ్చిన తరువాతకూడా సుప్రీంకోర్టుకు పోవడం అంటే మేనేజిమెంటు యొక్క litigant attitude తెలుస్తున్నది Public Sector లోనే ఈవిధంగా వుంటే Private Sector వారికి ఏవిధంగా హితవు చెబుతాము అని వారన్నారు Public Sector, undertaking లో కూడా చిన్నచిన్న విషయాలలో సుప్రీంకోర్టువరకూపోతే. .

*Mr Deputy Speaker*—He said that he discussed with Mr Khelkar

*Sri B. V. Gurumurthy*—I said that. కాని మాకు సంబంధించినంత వరకూ ఒక legal point వుంటే దాని విషయమై dispute వస్తే పోవడానికి వీలుంటుంది మరి ప్రతి dispute లోనూ గవర్నమెంటు కలుగచేసుకుంటే workers కదా అని వారికి లాయర్లను యిస్తే రేపు మరొకరికి కూడా ఇవ్వాల్సివస్తుంది లేక పోతే ఒక partisan attitude తీసుకున్నట్లుగా భావిస్తారు గనుక అన్నాను ప్రభుత్వానికి నిందకూడా రాకుండా చూడాలి అయినా ఇతరత్రా ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తున్నాము. ఆ సంగతికూడ నేను మనవి చేసినాను

## PAPERS LAID ON THE TABLE

### RULES RELATING TO THE POSTS OF ATTENDERS, PEONS AND MINISTERIAL STAFF UNDER LOCAL LIBRARY AUTHORITIES

*The Minister for Education (Sri A. Balarami Reddy)*—Sir, I beg to lay on the Table under sub-section (3) of section 25 of the Andhra Pradesh Public Libraries Act, 1960, a copy each of G O Ms No 78, Education, dated 18-1-1966, G O. Ms No 79, Education, dated 18-1-1966 and G O Ms. No 80, Education,

dated 18-1-1966 relating to the rules issued for the posts of attenders, peons and ministerial staff respectively under local Library Authorities under clause (e) of sub-section (2) of section 25 of the Act

SPECIAL RULES REGULATING THE APPOINTMENT AND CONDITIONS OF SERVICE OF THE MUNICIPAL MEDICAL OFFICERS OF THE HYDERABAD MUNICIPAL CORPORATION UNDER THE HYDERABAD MUNICIPAL CORPORATIONS ACT, 1955

*The Minister for Municipal Administration (Sri N Chenchu Rama Naidu).*—Sir, I beg to lay on the Table the special rules regulating the appointment and conditions of service of the Municipal Medical Officers of the Municipal Corporation of Hyderabad framed under sub-section (1) of section 585 read with section 139 of the Hyderabad Municipal Corporations Act, 1955 as required under sub-section (3) of section 585 of the said Act

RULES UNDER SUB-SECTION (2) OF SECTION 327 OF THE ANDHRA PRADESH MUNICIPALITIES ACT, 1965

*Sri N Chenchurama Naidu* —Sir, I also beg to lay on the Table copies of the following rules issued under the Andhra Pradesh Municipalities Act, 1965 as required under sub-section (2) of section 327 of the said Act·—

(1) Rules for the payment of honorarium to the Chairman and conveyance allowance to the Councillors.

(2) Rules for grant or remissions to persons who have entered into leases or contracts with municipal councils.

(3) Rule for the temporary diversion of ear-marked funds.

*[Statement.*

| Sl. No. | Name of the Rule | No. & Date of G O | No & date of the Gazette in which the rules are published. |
|---|---|---|---|
| 1. | Rules for the payment of honorarium to the Chairmen and Conveyance Allowance to Councillors | G O Ms No. 1178, M.A., dated 20-9-1965 | Published at pp. 313-3 14 of Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette, dated 25-11-1965 |
| 2. | Rules for the grant of remissions to persons who have entered into leases or contracts with Municipal Councils | G O Ms No. 1323, M A ,dated 3-11-1965 | Published at pp. 331-332 of Rules Supplement to part-I of the Andhra Pradesh Gazette, dated 9-12-1965 |
| 3. | Rule for the temporary diversion of earmarked funds | G O Ms No. 1386, M A ,dated 22-11-1965 | Published at pp 332-333 of Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette, dated 9-12-1965 |

*Mr. Deputy Speaker* —Papers laid on the Table of the House

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1966-67 (GENERAL DISCUSSION)

డాక్టర్ బి వి. ఎల్ నారాయణ (ఒంగోలు) —అధ్యక్షా, ఈ బడ్జెట్టులోని **amounts** చూస్తే చాలా అమోఘంగా ఖర్చు పెడుతున్నట్లు తెలుస్తుంది. కాని ఇంత ఖర్చుపెట్టి ఈనాడు మనం సాధించింది ఏమిటని పరిశీలిస్తే, సామాన్య ప్రజానీకంయొక్క స్థితి ఏమిటని ఆలోచిస్తే ఆహారంలేకుండా, ఆఖరుకు త్రాగడానికి మంచినీళ్లకూడ లేకుండా బాధపడుతున్నారన్న విషయం అర్థం అవుతుంది మంచినీళ్లకూడా లేకుండా బాధపడుతున్నారన్న విషయం గురించి నేను మునిసిపల్ శాఖామంత్రిగారి దృష్టి కికూడా తీసుకువచ్చాను. కొబ్బోలు, గురువెళ్లపాడు, ముక్కులపాడు గ్రామాలలో నీళ్ళులేకుండా చాలా బాధపడుతున్నారు ట్యాంకురోడ్డులోపోతూవుంటే, ఒంగోలు వాటరు మిల్సులోంచి టికిలింగవాటరును అక్కడి జనం ఏమాదిరిగ **collect** చేసుకుంటున్నారో తెలుస్తుంది. ఇటువంటిది పరిష్కరించేందుకు అలాగకూడ కొన్ని వైపులువేస్తే బాగుంటుందని అంటే ఇంత

వరకూ దాని విషయమై వారు ఏమీ చేయలేదు చెరువులు ఎండిపోయాయి, బావుల్లో నీళ్లులేవు. మైనరు ఇరిగేషను ప్రాజెక్టుల క్రింద ఎప్పటినుంచో వాగ్దానాలు చేసుకుంటూ వస్తున్న డాం గురించి ఏ సి సుబ్బారెడ్డిగారితోకూడా నేను చెప్పివున్నాను అది గనుక కట్టివుంటే పంటల విషయం ఎట్లావున్నా త్రాగడానికి నీళ్లైనా వుంటాయనిచెప్పాను. కాని ఆవిషయంకూడా ఇంతవరకూ పరిశీలించలేదు. కనీసం ఆహారం మంచినీళ్ల విషయంలోనైనా ప్రజల కష్టాలు తీర్చకపోతే ప్రభుత్వం ఎంతడబ్బు ఖర్చుపెట్టినా ఏమీ ప్రయోజనం వుండదని మనవిచేస్తున్నాను ఇక Administration విషయం చూస్తే అది చాలా దిగజారిపోయిందని చెప్పవలసివుంది గున్నయ్యగారు ఇది రామరాజ్యం అన్నారు. కాని రావణరాజ్యం అనడానికికూడా నేను వెనుకాడుతున్నాను ఎందుకంటే రావణాసురిడి రాజ్యంలో కూడా కొంత ధర్మం అనేదివున్నది. ఇక్కడ అదికూడాలేదు కీర్తిశేషులైన లాల్ బహదూర్ శాస్త్రిగారు, ప్రధానమంత్రిగా వుండగా Gold Bonds ను ప్రవేశపెట్టారు ఆ Gold Bonds లో, మదుపుపెట్టించడంకోసం ప్రభుత్వ సిబ్బందిని గ్రామగ్రామాలకు పంపిస్తున్నారు దాని ప్రచారం కొరకు చాలామంది పెద్దలుకూడా తిరుగుతున్నారు. మా తాలూకాలో కొంతమంది కాంగ్రెసువారు ప్రజలు ఇస్తున్న బంగారాన్ని తీసుకోకుండా ఆ బంగారానికి విలువడబ్బు తీసుకుని బ్లాక్ మార్కెటులో బంగారం కొనుక్కొచ్చి Gold Bonds లో deposit చేస్తున్నారంటే ఇంతకన్న నైతిక పతనం మరొకటి వుంటుందా? మనదేశంలో వున్న బంగారాన్ని ఒకచోట చేర్చాలనే ఉద్దేశంతో శాస్త్రిగారు గోల్డుబాండులను ప్రవేశపెడితే మనవాళ్లు దానిద్వారా బ్లాకుమార్కెట్టును encourage చేస్తున్నారంటే నైతికంగా పడిపోయారాలేదా అని ప్రశ్నిస్తున్నాను స్టేడియంల నిర్మాణంవిషయంలో టిక్కెట్లు ప్రజలకు బలవంతంగా రుద్దుతున్నారు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, తహశీల్దార్లు, టీచర్లు అంతాకూ, ఏ విధంగా ప్రజలకూ, విద్యార్థులకు అంటకడుతున్నారో ఆ విషయం ముఖ్యమంత్రిగారికి కూడ తెలుసు అది వారి పేరు మీద కడుతున్న స్టేడియం District Medical Officer చేత డాక్టర్లకుకూడా నోటీసులు యిప్పించి, డాక్టర్లుకూడ టిక్కెట్లు సేలు చేయాలని చెబితే ఆ డాక్టర్లు పేషెంట్ల దగ్గర వసూలు చేస్తున్నారు. ఈ మాదిరిగా చేయడం ఏమి న్యాయం? ముఖ్యమంత్రిగారు తనకు చేతనైతే ఏదైనా fund లోంచి కొంత డబ్బుతీసి దానితో కట్టించుకోవచ్చుగదా? పంచాయితీ రాజ్ విషయంలోకూడ నేనొక చిన్న విషయం చెబుతాను. 'ఆంధ్ర ప్రదేశ్' పుస్తకం అమ్ముతున్నారు. ఆ పుస్తకం ఏమైనా ఆకర్షనీయంగావుంటే ప్రజలే దానిని కొంటారు. కాని వాటిని ఆఫీసర్లమీద రుద్దితే, ఆ ఆఫీసర్లు వాటిని ప్యూన్లమీద పెడుతున్నారు. పంచాయితీరాజ్ మినిష్టరుగారు కూడ యిక్కడేవున్నారు కనుక వారు కూడా ఈవిషయాన్ని గమనిస్తారని ఆశిస్తున్నాను ఆఫీసర్లు ఆ పుస్తకాలను ప్యూన్లకు యిచ్చి అమ్ముకురమ్మంటే, వారు అమ్మలేక తిరిగి పుస్తకాలు తీసుకువచ్చి యిచ్చేస్తే, ఆఫీసర్లు ఆ పుస్తకాలు తీసుకోకుండా వారిజీతాలనుంచి పది రూపాయలు చొప్పున పట్టుకుంటున్నారు. ఈ విషయంమై ఒక పిటిషనుకూడ వారికి యివ్వాలని తెచ్చాను అది వారు పరిశీలిస్తారని భావిస్తున్నాను. ఇంకోవిషయం ఏమిటంటే మనం చేసే పాలసీలోకాని, చెప్పే పద్ధతుల్లోగాని కొంత నిజాయితీ వుండాలి. ఈ మధ్యనే నలుగురు బాలురు చనిపోయారని వార్తలు వచ్చాయి ఆ బాలురు ఎందువల్ల చనిపోయారో కారణాలు కనుక్కొని ఒక statement యిస్తారా అని మంత్రిగారిని అడిగాము. సోఫాలిన్ అనే యింజక్షను యిచ్చినందువల్ల చనిపోయారని వారన్నారు అసలు నిజంగా జరిగింది ఏమిటంటే అన్నీ కూడ date expire అయిన products యిచ్చినందువల్ల వారు చనిపోయారు. సోఫాలిన్ అనేది date expire అయిన

product, vaccine కూడ date expire అయిపోయినదే ప్కోవిలిన్ యిచ్చినందువల్ల చనిపోయే అవకాశం లేదు డాక్టర్లు కనుక దగ్గర వుంటే వారిని కాపాడేందుకు వీలుండేది. date expire అయినవాటిని వాడినారనే విషయాన్ని కూడా ప్రభుత్వం దాచిపెట్టితే తాను చేసే పొరపాట్లను ప్రభుత్వం కప్పి పెట్టుకుంటూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నది ఇది చాలా దారుణమైన విషయం ఈ విషయమై నేనొక call attention notice యిస్తే దానికి అవకాశం యివ్వలేదు కనుక యిప్పుడు అసలు జరిగిన విషయాన్ని గురించి చెబుతున్నాను. ఆ ఇంజక్షను డాక్టరు గనుక యిచ్చి వున్నట్లయితే ఆ పిల్లలు చనిపోయివుండేవారుకాదు వెంటనే artificial respiration యిచ్చివున్నట్లయితే ఎంతసేపైనా వారు బ్రతికి వుండేవారు. కాని ఒక శానటరీ యిన్స్పెక్టరు ఈ ఇంజక్షన్ను యిచ్చి వున్నందువల్ల వారు చనిపోయినారని నేను మనవి చేస్తున్నాను ఇంకో విషయం ఏమిటంటే ఈ vaccine Ice లో పెట్టి దాచాలి. అటువంటిదాన్ని సంచిలో పెట్టుకు వెళ్లారంటే ఎంత దారుణమైన విషయమో ఆలోచించండి. ఈవిషయాన్నికూడా మీరు పరిశీలిస్తారని ఆశిస్తున్నాను. అధ్యక్షా, ఇది పంచాయితీరాజ్యం, రామరాజ్యం అంటున్నారు దానినిగురించి చెప్పాలంటే పిరమిడ్ రాజ్యం అంటే బాగుంటుందేమో They are useful only for winning the elections ఈజిప్టులో పిరమిడ్స్ దేనితో నిర్మించారోకాని ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం corruption cheating and waste of funds తో నిర్మించారు What is it that our State is following Government is acting in haste and repenting at leisure That is what is happening exactly What happened to this University Act? We have so many educationists and Vice-Chancellors Even with their opposition we pushed through the Act We are now coming back repenting to amend it* * * Is it not a procedure and hasty procedure? They want to hold examinations in April Have they got an idea about the children's psychology? Can they pick up within one month to answer their examinations? Can they understand the anxieties of the fathers? Can they understand the difficulties of the teachers? No They want to follow their own procedure. I appeal to the Minister to see that these things are at least postponed for next year

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంవారు కమిషన్‌వేసి, సమంజసమైన పద్ధతిలో పోవడానికిగాను పరిశీలనలు చేయమని చెబుతున్నారు. అది కొద్దిరోజులలో రిపోర్టు యివ్వబోతున్నది. అలాంటి పరిస్థితిలో, తొందరపడి యెందుకుగాను యీ Act మార్చవలసి వచ్చింది

*Mr. Deputy Speaker* word కు బదులుగా మరొక శబ్దంవాడితే బాగుంటుదేమో. Please withdraw that word.

---

* * * Expunged as ordered by the Chair.

*Dr B V L Narayana* —Sir, I express my regret

*Mr Deputy Speaker* —I expunge that word

డాక్టర్. బి.వి యల్ నారాయణ :—Colleges విషయంలో Funds సొసైటీలకు యివ్వడం జరుగుతున్నది కాని సొసయిటీలు ఎలా ఖర్చుచేస్తున్నది గమనించడంలేదు. ఒంగోలు కాలేజికి యెన్నో సంవత్సరముల క్రిందట కమిటి form అయినది. ఇంతవరకు తిరిగి ఎలెక్షన్సు జరుగలేదు Funds జీతాలకుగాను వాడుకోనడం జరుగుతున్నది ఒక College యెంత గ్రాంటు చేసినప్పటికీ, ఆ గ్రాంటు సరిగా ఉపయోగ పడినట్లుగా certificate వచ్చేంతవరకు రెండవ గ్రాంటు sanction చేయకూడదు. అలాకానిచో గ్రాంట్సు సరిగా ఉపయోగపడవు. Agricultural విషయంలో యేమైనా చేశామాఅని చూస్తే I do not think we have any place trying to grow two grains in place of one grain What I say is this After all we have given them fertilisers and that too quarrelling between themselves and increased blackmarketing మెన్యూర్సు కోటాల జాబితాను సాధ్యమైనంత త్వరలో తయారుచేసి, రైతులకు సకాలంలో అందేట్లుగా చూడాలి. Credit facilities ఉద్యోగస్థుల బంధువులకు, తెలిసిన వారికి పోతున్నాయి Food Corporation of India విషయం గురించి చెప్పవలసిన అవసరం లేదు . Eminent man Pai గారు యెందుకు resign చేశాడో తెలుసుకుంటే దాని పరిస్థితి తెలుస్తుంది. Agricultural విషయంలో there must be a co-ordination between the Electricity and Agriculture Departments

Why I am telling this particularly is that wherever there are wells, at least they must be supplied current so that the production might increase

విద్యుచ్ఛక్తి వున్నచోట బావులులేవు. బావులున్నచోట విద్యుచ్ఛక్తి లేదు బావులున్నచోట విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తే అధికోత్పత్తికి దారి తీస్తుందని మనవి చేస్తున్నాను. N.G.O. ల విషయం దీర్ఘంగా ఆలోచించాలి. వారికి కనీసం నిత్యజీవితావసరవస్తువులు యివ్వాలి. లేనిచో వారి కనీస కోర్కెల తీర్చాలని అడుగు తున్నాను. Eminent lawyers and judges have given their feelings stating that this D I R is being exercised unduly ఈ విషయం గుర్తించి వెంటనే వారందరినీ రిలీజు చేయాలి.

శ్రీ ఎ సంజీవరెడ్డి (ఆత్మకూరు) —ఆర్థిక శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను హృదయపూర్వకంగా బలపరుస్తూ నెల్లూరు జిల్లాకు సంబంధించిన కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను నెల్లూరు జిల్లాలో బాలోని తాలూకాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించారు. ఆ మూడు తాలూకాలేకాక జిల్లాలోని మెట్ట ప్రాంతాలన్నీ కూడా కరువుకు గురైనవని చెప్పడం జరిగింది

మెట్ట పైరు జొన్న చెడిపోయింది. కనీసం పశువుల మేతకు కూడా పనికి రాకుండా పోయింది. కరువుకు గురైన ప్రాంతాలలోని ప్రజలకు పనులు కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను శిస్తు రెమిషన్ యిచ్చే పద్ధతి కనపడలేదు. కలెక్టర్సు కొన్ని ప్రాంతాలు పరిశీలించడం జరిగింది కాని యే ప్రాంతాలకు యివ్వాలో ప్రకటించినట్లు లేదు శిస్తు రెమిషన్ యివ్వాలి బకాయలను వసూలు చేయకుండా ఆపు చేయాలని కోరుతున్నాను ఈ ప్రాంతాల రైతులకు subsidy బావుల సౌకర్యం కలుగజేయాలి. ఇవి Land Mortgage Bank ద్వారా రావాలంటే కరువు పూర్తి అవుతుంది. కావలి, కనుపూరు వద్ద ప్రాజెక్టుకు క్రిందటి ఎలెక్షన్సుకు ముందు పునాదిరాయి వేశారు ఇంతవరకు యెస్టిమేటు జరగలేదు. ఎన్నికలలో పోటీ చేయదలచినవారు ప్రజలను మభ్య పరచడానికి ఈ శంకుస్థాపన చేయించడం జరిగింది దానికి ఫలితం యిప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం అనుభవిస్తున్నది. కావలి తాలూకా ప్రతి సంవత్సరం అనావృష్టివలన కరువుకు గురి అవుతున్నది కనుక కావలి కాల్వపని ప్రత్యేకశ్రద్ధ వహించి ప్రారంభించాలని కోరుతున్నాను అంతేకాకుండా ఉదయగిరి తాలూకా కూడా ప్రతి సంవత్సరం అనావృష్టికి గురి అవుతున్నది. అక్కడ వున్నటువంటి గండిపాలెం ప్రాజెక్టు 60, 70 లక్షల ఖర్చుగల medium irrigation project ను కూడా వెంటనే చేపట్టాలని మనవిచేస్తున్నాను

వీటన్నిటికంటె, మా నెల్లూరు జిల్లా సస్యశ్యామలం కావాలన్నా, కరువు పరిస్థితులకు తరచు గురి కాకుండ ఉండాలన్నా సోమశిల ప్రాజెక్టు మా జిల్లాకు ప్రాణాధారము. అది ప్రారంభించాలని మా జిల్లా ప్రజలు ఏక కంఠముగా కోరుతున్నారు మొన్నమొన్న కామరాజనాడార్, ముఖ్యమంత్రిగార్లు ఆ ప్రదేశంవచ్చి చూడటంకూడ జరిగింది. ఇంజనీర్సు అంతా చెప్పారు—ఇటు శ్రీశైలం నుంచి కృష్ణనీరు తీసుకురావచ్చు, శ్రీశైలం నుంచి మిట్టపల్లాల మీదుగ నివ్వరగు, దాని ద్వారా కుందునది—ఇది పెన్నకు ఉపనది—ఈ సోమశిల ప్రాజెక్టుకు అయిదు మైళు ఎగువన కుందునది వస్తుంది కాబట్టి తద్వారా నీరు సుకరంగా తీసుకోవచ్చును. అది 10, 11 కోట్ల రూపాయిల స్కీము ఆ జిల్లా దక్షిణ తాలూకాలు—ఆత్మకూరు, రాపూరు, గూడూరు, సూళ్ళూరుపేట, ఇటు ఉదయగిరి తాలూకాలు సస్యశ్యామలం అయ్యే స్కీము మద్రాసు ప్రభుత్వం కూడ—మన ప్రభుత్వం కావాలంటే—సహాయం చేసే పరిస్థితిలో ఉన్నారు. మన ప్రభుత్వమే అంత ప్రాధాన్యం యివ్వకుండా ఉన్నదేమోనని మా జిల్లాలో అనుమానంగా కూడ ఉంటోంది కందుకూరు, పొదిలి, దర్శి, కనిగిరికి—నాగార్జున సాగర్ రెండవ దశ దర్శి వరకు మూసీనది వరకు వస్తుంది, దానిని కూడా ఎక్స్టెండ్ చేయాలని మా జిల్లా వారు కోరుతున్నారు దానిని కూడ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను

రాష్ట్రం రూరల్ అంతటికీ ఎలెక్ట్రిసిటీ విషయంలో మా జిల్లాలో తక్కువ పర్సెంటేజి గ్రామాదులకు యిచ్చి ఉన్నారు. 11 తాలూకాలు మెట్ట ప్రాంతంగల జిల్లాలో ఎలెక్ట్రిసిటీ కొద్ది గ్రామాలకే యిచ్చారు కాని, ఎక్కడ బాగాపండుతోందో—మగాణి తాలూకాలలోనే యివ్వడం జరిగింది. మెట్ట తాలూకాలో మొన్న 10 గ్రామాలలో వెనిగళ్ళ కనిగిరి ప్రాంతాల్లో యిచ్చారు. కాని జాస్తిగా యివ్వలేదు. నా నియోజకవర్గం ఆత్మకూరులో పది గ్రామాలకుకూడ యింతవరకు యివ్వలేదు ఇటువంటి మెట్ట ప్రాంతాలకు జాస్తిగా కేటాయించాలని కోరుతున్నాను. తరువాత రూరల్ ఎలెక్ట్రిఫికేషన్‌కు ఈ 3 కోట్ల ధనం చాలదు, ఎక్కువ ప్రాధాన్యం యిచ్చి యింకా జాస్తి కేటాయించాలని కోరుతున్నాను.

నిన్న ఒక గౌ శాసన సభ్యుడు ఆత్మకూరు తాలూకా భీమవరం చెరువు అక్రమంగా వేశారని సూచించారు అది ఏమీ లేదు. అక్కడ రెండు చెరువులు ఒక వాగుకు ఉన్నవి ఒకటి ఎర్ర చెరువు అని దాని క్రింద హరిజనులకు జాస్తిగా పొలము సాగు అవుతోంది ఇంకొక చెరువు క్రింద జాస్తిగా రైతాంగానికి ఉన్నది ఆ హరిజనులు ఆ వాగుకు కట్టకం వేసుకొని కాలవ త్రవ్వుకొని చెరువుకు నీరు పారించు కొంటున్నారు ఒక సారి నేను అక్కడికి పోయినప్పుడు హరిజనులంతా అక్కడ ఒక చిన్న ఆనకట్ట నిర్మించాలని, సాగు చేసుకొంటున్నామని చెప్పిన మీదట, డిపార్టుమెంటుకు ఆ ఆర్డర్ నీ యివ్వడం జరిగింది అది 25 వేలలో అయ్యే ఆనకట్ట ఆ చెరువుకు పోయే కాలవ తద్వారా ఆ చెరువును అభివృద్ధి చేసుకొనేదానికి ఉపయోగ పడుతుంది. ఆ పని సమితికే యిచ్చారు అది హరిజనులు, గిరిజనులు బాగుపడడానికి, వారు అంతకుముందే చేసుకొంటున్నది, క్రొత్తది కాదు. ఆనకట్ట ప్రభుత్వం నిర్మించింది. దానికి వేస్టేజి క్రింద, ఈ ప్రభుత్వం చేసే అక్రమాల క్రింద చెప్పడం భావ్యం కాదు బహుశా చాల సంవత్సరాలయినది వారు ఆ తాలూకా పర్యటించి ఇప్పుడు ఒక సారి చూడాలి—ఆ హరిజనులు చెప్పింది నిజమా, లేదా ? ఆ ప్రాజెక్టు కంప్లీట్ అయినది ప్రభుత్వాన్ని స్టే యివ్వమని కోరుతున్నాము దాదాపు రెండు సంవత్సరాలయినది. ఆ చిన్న ఆనకట్ట ప్రారంభించి, ఆ పని అయిపోయినట్లు కూడ తెలుస్తోంది

N.G.Os. విషయం చెప్పకుండా ఉండటం ధర్మంకాదు. ఇప్పుడున్న యీగడ్డు పరిస్థితులలో, జీవిత ప్రమాణం ఎక్కువయిన పరిస్థితులలో వారికికూడ జీతాలు పెంచించాలనేది ప్రతి ఒక్కరికీ తెలుసు. వారికి 4 కోట్ల రూపాయలు యివ్వాలని ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నదని తెలుస్తోంది. ఇక రెండు కోట్లలో మాత్రమే వారికీ వీరికీ వివాదం ఉన్నది. అందుకు ఒక చిన్న పన్ను వేసినా అపోజిషన్‌లో ఉండే మెంబర్సు సమర్థిస్తారని తలుస్తాము ఏమైనా వారి కోర్కెలు ప్రత్యేకంగా తీర్చాలని, ఇంత ధనం మనం అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టుకున్నప్పుడు అందుకు పనిచేసే యింత మంది విద్యావంతుల కోర్కెలు మన్నించక పోవడం మంచిదికాదని అభిప్రాయ పడుతూ ఈసమయం నాకు యిచ్చినందుకు అధ్యక్షులకు ధన్యవాదములు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి హెచ్. నాగభూషణరావు :—అధ్యక్షా, శ్రీ చెన్నారెడ్డిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును సమర్థిస్తూ కొన్ని ముఖ్యవిషయాలు మీ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకురాదలచుకున్నాను ఈబడ్జెటులో ఖర్చు పెట్టనున్న డబ్బుచూస్తే ఇది మధ్య తరగతి ప్రజలకుగాని, బీద తరగతి ప్రజలకుగాని ఎక్కువగా ఉపయోగపడేట్లు కనబడుటలేదు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం అభివృద్ధి గురించి ఎక్కువగా తెలంగాణాకు ఆయువుపట్టు అయిన పోచంపాడు ప్రాజెక్టుకు ఈబడ్జెటులో బహు తక్కువడబ్బు కేటాయించబడింది. ఇది కరీంనగర్, అదిలాబాద్, వరంగల్, మొదలగు జిల్లాలను సస్యశ్యామలంచేసి, ఇక్కడఉన్న కరువును నివారింపజేసి ఇక్కడ ప్రజలయొక్క ఆర్థికస్థితిని బాగుపరచే ప్రాజెక్టు. దీనికి బహుతక్కువగా డబ్బు కేటాయించబడినది. కనీసం తెలంగాణా సర్‌ప్లస్ ఫండ్సునుంచి అయినా పోచంపాడు ప్రాజెక్టు అభివృద్ధిచేసే ప్రణాళిక ఎందుకు వేయలేదో తెలియలేదు. ఒకవేళ తెలంగాణా కరువు కాటకాల నుంచి దూరం అనుకుంటున్నారో, ఇవి సర్‌ప్లస్ జిల్లాలు అనుకుంటున్నారో అర్థంకావడంలేదు. ఇక్కడి ప్రజలు బావుల క్రింద, కుంటల క్రింద, ఎంత శ్రమచేసి పంటలు పండిస్తున్నదీ, ఎంత ఖర్చు, ఎంతమిగులు, అనేది చూస్తే ఖర్చులు ఎక్కువ, శ్రమ ఎక్కువ, ఫలితము తక్కువ కనబడుతోంది. ప్రజలు ఎంత శ్రమతో పండిస్తున్నారో అది సులువుచేసే మార్గాలు

కని పెట్టలేక పోతున్నారు. పోచంపాడు ప్రాజెక్టును అశ్రద్ధచేయడంలేకుండ నివారణ చేయాలు వెతకాలవి దానికి ఫైనాన్సెస్ తెలంగాణా సర్ప్లస్ ఫండ్సులోనుంచయినా ఎక్కువ కేటాయించాలని కోరుతున్నాను

వరంగల్‌లో M.G.M. Hospital, Teaching Hospital and College ఉన్నవి కాలేజి హాస్పిటల్ స్థాపించాలంటే ఇదివరకు All India లో జరిగిగే లెక్కలనుబట్టి 1 కోటి కాలేజికి, 1 కోటి హాస్పిటలుకు ఖర్చుపెట్టాలి. రెండుకోట్ల రూపాయలతోగాని full fledged hospital ఏర్పడదని చెబుతున్నాను కాని వరంగల్‌లో హాస్పిటల్‌కు 30 లక్షలే ఖర్చుపెట్టారు; 500 బెడ్స్‌మాత్రమే ఉన్నవి 125 సీట్సు ఉన్న కాలేజికి full fledged hospital కావాలంటే కనీసం 900 bed strength ఉండాలి ఇప్పుడు 500 బెడ్సేఉన్నవి కాబట్టి తక్కినవి పూర్తి చేయాలి అక్కడ ప్రైవేటు కాలేజీకి డబ్బు విద్యార్థులనుంచి వసూలుచేసి ఆకాలేజి డెవలప్ చేయబడుతోంది తెలంగాణా కమిటీకూడ సహాయం చేస్తోంది ఈ గవర్నమెంటు హాస్పిటలును కూడ అభివృద్ధిచేయాలి కాని ఫండ్స్ రిలీజ్ చేయకుండ అభివృద్ధికాకుండ ఎందుకు జరుగుతోందో అర్థంకావడంలేదు ఇంకొక 30, 40 లక్షలు ఖర్చుపెట్టితే out patient ward గాని లేక ఇప్పుడు ఉన్న wards పైన ఇంకొక అంతస్తువేయడం గాన సులభం అవుతుంది కనుక తొందరగా డబ్బు రిలీజుచేసి అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది గత సంవత్సరం విద్యార్థులు పరీక్ష ఇవ్వడానికి వచ్చినప్పుడు ఇక్కడనుంచి యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్‌వచ్చి అక్కడ bed strength సరిగాలేదని patients సరిగాలేరని, కాబట్టి విద్యార్థులను అక్కడ పరీక్ష చేయడానికి వీలులేదు హైదరాబాదుకు రావలన్నారు హైదరాబాదుకు రావడంవల్ల ఇక్కడ atmosphere వేరు, లెక్చరర్సువేరు హాస్పిటల్‌వేరు అందువల్ల ఈ atmosphere పడక చాలమంది fail కావడం జరిగింది కనుక వరంగల్‌లో హాస్పిటల్‌కు కావలసిన డబ్బు ఖర్చుపెట్టి 70 లక్షలు ఖర్చుపెట్టినా తప్పలేదు— వెంటనే దానిని డెవలప్ చేయవలెనని కోరుతున్నాను. ఈ 70 లక్షలు వెంటనే అక్కడ ఖర్చుపెట్టి రీజినల్ ఇంబాలెన్స్ లేకుండా చేయాలి తెలంగాణా అభివృద్ధి చేయాలన్నప్పుడు తెలంగాణా లోని హాస్పటల్స్ ఎందుకు అభివృద్ధి చేయరో నాకు అర్థంకావటంలేదు గవర్నమెంట్‌దగ్గర డబ్బు లేకపోతే రీజినల్ కమిటీ సర్ప్లస్ ఫండ్స్ ఉపయోగించి ఈ హాస్పటల్స్‌ను అభివృద్ధిచేయాలని కోరుతున్నాను. లేబర్ ప్రాబ్లమ్ గురించి చెప్పాలనుకొంటున్నాను. వరంగల్ పట్టణం నిరుద్యోగానికి ప్రధానకేంద్రం అయినది. రీజినల్‌లేబర్‌కమిటీ ఈ మధ్యనే సమావేశమైనది వారు ఇచ్చిన రిపోర్టు చూస్తే చాలా ఆశ్చర్యంగాఉంది. వారి సర్వే ప్రకారం నూటికి 30 మంది నిరుద్యోగులు తమ పేర్లు రిజిష్టర్‌లో రిజిస్టర్ చేసుకొన్నారని, ఈ 30 పర్సెంట్‌లో వరంగల్‌లోనే ఎంప్లాయిమెంట్‌కోసం రిజిస్టర్ చేసుకొన్నవారిలో తొమ్మిదివేలమందికి ఈ రోజున మేము ఉద్యోగాలు ఇవ్వలేకపోయామని ప్రకటించుకొన్నారు. ఈ తొమ్మిదివేల మందిలో పాలిటెక్నిక్ చదువుకొని ప్యాసైనవారు, ఇండస్ట్రియల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో చదువుకొన్నవారు కూడ ఉన్నారు ఈనాడు పాలిటెక్నిక్‌లో, ఇండస్ట్రి యల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌లో చదువుకొని పాసై, నిరుద్యోగులుగా ఉన్నవారిసంఖ్య కొన్ని వందలవరకు పెరిగిపోయింది అయినప్పటికీ మనం ఇంకా కొత్త ఇండస్ట్రియల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్స్ పాలిటెక్నిక్స్ శాంక్షన్‌చేస్తున్నాం ఈ సంవత్సరం బడ్జెటులో పాలిటెక్నిక్‌లో 350 సీట్లు ఇంజనీరింగ్ కళాశాలలో 120 సీట్లు ఎక్కువ చేయాలని మనం చెబుతున్నాము. ఇన్ని సీట్స్ ఎక్కువచేసి ఏమి ప్రయోజనము ? వీరందరికి ఎంప్లాయిమెంట్ సౌకర్యం కలుగజేస్తామా? ఒక జిల్లా లోని పాలిటెక్నిక్‌లో,

ఐ.టి.ఐలో విద్య సేకరించిన విద్యార్థులకే ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాము. మొత్తం ఆంధ్రస్టేట్‌లో మంచిమంచి పరిశ్రమలు అభివృద్ధి చేయకపోతే ఈ నిరుద్యోగసమస్య ఎట్లా తీరుతుంది? ఈ సంవత్సరం 20 లక్షల రు లు ఆజంజాహిమిల్స్ డెవలప్‌మెంట్‌కోసం ఇచ్చాము రెండవనైపున రెండువేల మంది కార్మికులు అక్కడ నిరుద్యోగులు అయినారు కారణం బట్ట అమ్మడు కావటంలేదని చెబుతున్నారు. డబ్బు ఖర్చుపెట్టినచోట్ల నిరుద్యోగం కనబడుతున్నది పరిశ్రమలు లేనిచోట్ల ఇంకా ఎక్కువ నిరుద్యోగం ఉన్నది. తెలంగాణాలో వరంగల్ రెండవ పెద్ద పట్టణం. ఆ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ఏమీ శ్రద్ధ తీసుకోవటంలేదు వరంగల్‌లో ఎప్పుడో నైజాంకాలంలో 40 వేలమంది జనాభాకు ఏర్పాటు చేసిన మంచినీటి వసతియే ఇప్పుడుకూడ ఉన్న మంచినీటి వసతి. ఈమధ్య కొంత ఇంప్రూవ్ చేశారుగాని అది ఇంకో 20 వేలమందికి మాత్రమే సరిపోతుంది. రైల్వేగేట్ అవతల ఉన్న 50 వేలమంది జనాభాకు ఈ రోజువరకు ఒక నీటి బిందువుకూడ ఇవ్వలేకపోయాము వరంగల్ ఎడ్యుకేషనల్ సెంటర్. బాగా ఇండస్ట్రీస్ పెరుగుతున్న సెంటర్. వరంగల్‌కన్నా సగము ఉన్న పట్టణంలో ఆంధ్రలో రెండు మూడు వేలు స్ట్రీట్ లయిట్స్ ఉంటే, వరంగల్‌లో 700 స్ట్రీట్‌లయిట్స్ మాత్రమే ఉన్నవి. వరంగల్‌లో నీరులేదు, రోడ్స్‌లేవు, పరిశ్రమలులేవు. నిరుద్యోగం ఎంతో ఉంది. ఈ తీరున ఆ పట్టణాన్ని ఉంచితే ఇక ఆపట్టణం ఎప్పుడు అభివృద్ధికి వస్తుంది? తెలంగాణాప్రాంతం ఎప్పుడు అభివృద్ధిలోకి వస్తుందో తెలియదు. తెలంగాణాలోని పట్టణాలు అభివృద్ధి చేయడానికి ఈ రీజనల్ కమిటీఫండ్స్ ఉపయోగించండి వాటిని మురగపెట్టవద్దు. ప్రభుత్వందగ్గర కొన్ని కోట్ల రు.లు తెలంగాణా రీజినల్ కమిటీ డబ్బు ఉంది. ఆ డబ్బు తెలంగాణాలో నీటి పథకాలకు, ఎడ్యుకేషన్ బిల్డింగ్స్ ఇంప్రూవ్‌మెంట్‌కు, పోచంపాడు ప్రాజెక్టుకు ఖర్చుపెడితే బాగుంటుంది. ఎన్ జి.ఓ.ల జీతాల సమస్య చిన్న సమస్యగా తీసుకోకూడదు. వారిని నిరుత్సాహపరిస్తే వారిలో జాతీయత కొరవడి పోతుంది. అప్పుడు మన జాతీయ కార్యక్రమాలలో పాల్గొనటంలో వారు చాలా నిరుత్సాహాన్ని కనబరుస్తారు. కాబట్టి వారిని యాంటీనేషనల్‌గా తయారుచేసే స్కీములు మనం చేయకూడదు. మన పొరుగు రాష్ట్రాలు తమ స్వంత డబ్బుతో డి.ఎ. పెంచినప్పుడు మనం సెంట్రల్ ఎయిడ్‌వస్తేనే డి.ఎ. పెంచుతాము అనటం సమంజసమైన విషయంకాదు.

శ్రీ ఎం. రాంగోపాలరెడ్డి :—ఎన్.జి.ఓ లకు ఇప్పుడు ఉన్న జీతంలో సగం చేసినా, వారు యాంటి నేషనల్‌గా తయారుకారు.

శ్రీ బి.హెచ్. నాగభూషణరావు :—ఎక్కడైతే కెయాస్ ఉంటుందో అక్కడ యాంటి నేషనల్ ఉంటుంది. మన పరిపాలనా వ్యవహారాలలోచేసే దుబారాను అపుచేసి వీలైనంతవరకు ఎన్.జి.ఓ లకు సహాయంచేయాలి. మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో ఇచ్చే డి. ఎ. మన ఉద్యోగులకు కూడ వెంటనే ఇవ్వాలి. బడ్జెట్‌లో ముఖ్యంగా రెవిన్యూబోర్డు తొలగించాలని చెప్పారు. దానిని నేను ఆహ్వానిస్తూ ఇంకో సూచనకూడ ప్రభుత్వానికి చేస్తున్నాను సెక్రటేరియట్ బాగా పెరగటంవల్ల జిల్లాలలో జరగవలసిన కార్యక్రమాలు చాలా కుంటు పడుతున్నాయి. ప్రతి చిన్న క్లారిఫికేషన్‌కు జిల్లా లెవెల్‌నుండి సెక్రటేరియట్‌కు రావటం, సెక్రటేరియట్‌లో సంవత్సరాల తరబడి ఉండటం జరుగుతున్నది. మనం డి సెంట్రలైజేషన్ ఒప్పుకొన్న తర్వాత ఇక్కడ సెంట్రల్ సెక్రటరియట్‌ను పెంచటం సమంజసమైనదికాదు. వీలయినంతవరకు సెక్రటేరియట్‌లో జరిగే పనులు జిల్లా లెవెల్‌లో చేసుకోవచ్చును కనుక, రెవిన్యూబోర్డు తొలగించిన తర్వాత, సెక్రటేరియట్‌ను డి—సెంట్రలైజుచేసే విధానాన్ని అమలు జరపాలని నేను కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్— విశ్వనాధంగారూ అరగంట మాట్లాడండి.

శ్రీ తెన్నేటి విశ్వనాధం —అధ్యక్షా, మామూలుగా లెజిస్లేచర్సు కొత్తగా ఏర్పాటు అయినప్పుడు ప్రతిచోటనుండి ప్రజాప్రతినిధులు ఇక్కడకు వస్తారు ప్రతివారు చాలా విషయాలు చెప్పుకోవచ్చును ప్రతివారికి కావలసినంత అవకాశం వస్తుందని ప్రజలంతా నమ్మారు. అయితే మీరు 300 ఉన్నారు మీరంతా మాట్లాడితే టైమ్ ఎక్కడ, అని ఇప్పుడు పెద్దలు అడుగుతున్నారు ఎందుచేతనో; శాసన సభ్యులుకూడ ఒప్పుకొన్నారు పూర్వం డిల్లీ అసెంబ్లీలో—డిల్లీ ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అని ఉండేది గోఖలే అనే ఆయన పెద్దపేరు పడ్డాడు అన్నట్లయితే, ఆయన ఎంతసేపు మాట్లాడగలరో అంతసేపు మాట్లాడ నిచ్చేవారు మదనమోహనమాలవ్యా ఆరుగంటలు మాట్లాడేవారు. సత్యమూర్తి గారు మాట్లాడితే నాలుగు గంటలు మాట్లాడేవారు. కాని ఇప్పుడు మీకు విస్తృతమైన ప్రజారాజ్యం వచ్చింది, ఈ ప్రజారాజ్యంలో ప్రజాప్రతినిధులు అంతమంది మాట్లాడవచ్చును అని చెప్పి, ఒక్కొక్కరికి ఐదు, పది నిముషాలు టైమ్ ఇస్తున్నారు ఇంకా నయం మీదయవల్ల నాకు అరగంట ఇచ్చారు విస్తృతమైన ఈ ప్రజారాజ్యంలో ఈ శాసన సభలో ప్రజాప్రతినిధులకు ఏదైనా చెప్పుకోటానికి అవకాశం ఉన్నదా అని నేను మనవిచేస్తున్నాను మాకు ఇంతే టయిమ్ ఉన్నది, అంతమంది మాట్లాడితే ఎట్లా ? అని అంటే శాసనసభ్యులను 300 మందిని ఎందుకు పెట్టారు ? ఏ 20 మందినో, 30 మందినో పెడితే సరిపోనుకదా అరగంట అన్నారనిచెప్పి, ఇది ప్రత్యేకంగా మీమీద అన్నదికాదు అసలు ఈ ప్రజారాజ్యంలో హక్కులు విస్తృతం అవుతున్నాయని చెబుతూన్నప్పుడు ఇక్కడ హక్కులు ఏ విధంగా తగ్గిపోతున్నవో చెప్పటంకోసం ఇది మీ దృష్టికి తీసుకు వచ్చాను అసలు మేము అన్ని విషయాలు చెప్పాలంటే ఎంత టయిమ్‌కావాలో తమరు ఆలోచించండి మేము ఇక్కడకు రాకపూర్వమే ఒకళ్లు ఫోన్ చేస్తారు అయ్యా, ఆ టెంపుల్‌లో జరిగిన ఫ్రాడ్‌గురించి చెప్పాలి అని మరొకరు చెబుతారు. ఫుడ్‌లో జరుగుతున్న దగా కొంచెం చెప్పండి అని మరొకరు ఆర్ టి సి.లో ఫలానా కరప్షన్ గురించి చెప్పానుకదా, దానిని గురించి మాట్లాడండి అని, మేము ఇక్కడకు వచ్చేముందు మాకు ఎన్నో టెలిఫోన్స్ వస్తాయి ఉత్తరాలు వస్తాయి. అవన్నీ మేం వరుసగా పేర్లు అయినా చెప్పటానికి మీరు ఇచ్చే టయిమ్ చాలదు మీరు అరగంటలో మాట్లాడమన్నారు నేను ఒక అరగంట తీసుకొని, మొత్తం ఒక గంటలో నా ఈ ఉపన్యాసం పూర్తిచేద్దామని ఆలోచిస్తున్నాను మీరు కొంచెం ఇండలిజన్సీ ఇవ్వండి

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —లెజిస్లేచర్సు ఎక్కడా ఐదు గంటలే పనిచేయాలని చెప్పలేదు. మధ్యాహ్నం కుర్చుంటే ఇంకా సమయం దొరుకుతుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాధం —ఇంత డెమాక్రసీలో ప్రజల వోటు పుచ్చుకొని వచ్చే ప్రజాప్రతినిధులకు ఇక్కడ మాట్లాడటానికి ఐదు, పది నిమిషాలకంటే హెచ్చు టైమ్ లేనందువల్ల ఏర్పడ్డ అవస్థ చెబుతున్నాను. మీ అందరి దయవల్ల నాకు కొంచెం హెచ్చు ఇస్తున్నారు. సంతోషిస్తున్నాను. మొత్తంమీద అందరి అవస్థ సంగతి చెబుతున్నాను.

ఏ ప్రభుత్వమైనా బాగున్నదా, లేదా, అన్నది సమీక్ష చేసుకోవటానికి ఈ బడ్జెట్ చర్చలు [illegible] ఉంటాయి. ఈ సంవత్సరం చాలా ముఖ్యమైన సంవత్సరం. ఎందుచేత నంటే మొన్న ఆర్థికమంత్రిగారు చెప్పారు —తాము ప్రజంట్ చేసేది ఇదే లాస్ట్ బడ్జెట్ అని.

Last అనుకోనక్కరలేదు నేను ఆశీర్వాదం ఇస్తాను ఇంకా అనేకమైనవి present చేయమనండి కాని ఇంతకన్న న్యాయమైన పరిపాలన కోసం పాటుపడమనండి పాటు పడినట్లయితే చాలా సంతోషం అని నేను మనవిచేస్తున్నాను మంచి చెడ్డలు అనేవి ఇదివరకు పెద్ద నీతిజ్ఞులు చెప్పినట్లు see yourself as others see you అని అంతేకదా! అందుచేత ప్రతిపక్షంవారు ఏమిచెప్పినా కోపగించుకోకూడదు See yourself as others see you అని others మేము ఇక్కడ ఉన్నాము మేము ఏమి చెప్పినప్పటికీ ప్రతిపక్షంవాళ్లు అంతే లెండి అంటారు. అంటే ఏమై పోయింది అన్నమాట? opposition మీద ఒక ప్రత్యేకమైన నిర్లక్ష్యభావం వాళ్లు క్రమేణ అభివృద్ధిచేశారు

డాక్టర్ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య.—నిర్లక్ష్య భావం ఏమిలేదు

శ్రీ తెన్నేటి విశ్వనాధం.—అసలు ఏభావము కన్పించదు ఆ కారణం చేత ప్రతిపక్షంవార్ చెప్పారి లెండి, చెపుతారులెండి,-మరొకటి ఇంతకన్న కూడ అపచారమైనది, పార్లమెంటరీ సాంప్రదాయానికి మంచిది కానటువంటిది చెప్పారు పత్రికలలో పడుతుంది లెండి, మరేమీ ఫరవాలేదు అని. అసల అలాంటి మాటకూడ అనకూడదు దీనికి కారణం ఏమి అన్నట్లయితే—కాయం హెచ్చుగా ఉంటే మనిషి ఎంత బాధపడతాడో అలాగే అనవసరమైన మెజారిటి ఉండడంవల్ల ఆలోచనా అవసరం తగ్గిపోయి ఇటువంటి పాగ్నోరణి అంతా బైలుదేరుతూ ఉన్నది ఇది మంచిది కాదని చెప్పగలను గానిఅంతకన్న నేను ఏమి చేయగలను, మేము తక్కువలో ఉన్నాము, minority లో ఉన్నాము మంచో చెడ్డో ఒప్పుకున్నాము. హెచ్చు చేతులు పెట్టినటువంటి వారికి రాజ్యం వెడుతుంది బుర్రతో సంబంధం లేదు మీకు రాజ్యం ఎలాగువస్తుంది. కనుక చెప్పేనది మీరు వినండి. ఇప్పుడు మనం plan వేస్తున్నాము. అంటే మన భారతదేశంలో పరిపాలనచేస్తున్నాము అన్నట్లయితే ఈరోజున జరిగేదే గాక భవిష్యత్తులో ఏమి జరగబోతున్నదని కూడ ఆలోచన చేయాలి. భవిష్యత్తులో ఇద్దరు ఉంటారు. ప్రజలు ఉంటారు దేశం ఉంటుంది భవిష్యత్‌లోకి వచ్చే ప్రజలు ఎవరు అంటే ఈరోజున యువకులుగా ఉన్నటువంటివారు విద్యార్థులుగా ఉన్నటువంటివారు. మంత్రులుకూడ ఏ College function కు పిలిచినప్పటికీ అక్కడికివెళ్లి "you are all the future citizens" అని గట్టిగా చెపుతూ ఉంటారు వారు నిజమే అనుకుంటున్నారు అయితే వారు మనవిషయంలో ఏ అభిప్రాయంలో ఉన్నారు? మంత్రులు వెళ్లినప్పుడు ఆ విద్యార్థులుగాని యువకులుగాని చెప్పేటటువంటి అవకాశం ఉండదు. ఎందుచేతనంటే అతిథులుగా పిలిచినటువంటివారిని నీకన్న బాగాలేదుఅని చెపితే మర్యాదగా ఉండదు కాబట్టి వారు ఎప్పుడూ చెప్పరు. కాని మన విషయమై వారు ఏమి అనుకుంటున్నారు అనేది చాల ముఖ్యమైనది. మననుగురించి యువకులు ఏమి అనుకుంటున్నారో అది చాల ముఖ్యం అని ఇదివరకు చాలమంది పెద్దలు చెప్పారు. ముఖ్యంగా అది పాలకవర్గంలో ఉన్నవారికి అది చాల ముఖ్యం. యువకులు ఏమి అనుకుంటున్నారో నేను చెపుతున్నాను Youth forum అని ఒక paper publish చేశారు. ఆ youth forum ఏమి అంటున్నారో మొట్టమొదట నేను చెపుతాను, నేను చెప్పినట్లయితే మళ్ళి మాట వరుసగా అనవచ్చు. లేదులెండి ఆయన ప్రతిపక్షంలో ఉన్నారు అలా అని. ఈ youth forum వారికి legislature మీద ఆశ ఏమీలేదు. వచ్చే మంత్రిత్వం పోయిందనే బెంగతోలేరు. కాని వచ్చేటటువంటి భారతదేశంలో తాము పెద్దవాళ్ళు అయిన తర్వాత ఎటువంటి వారసత్వం వారికి వస్తుంది, ఇప్పుడు ఉన్నటువంటి పాలకవర్గం ఎటువంటివారికి అప్పజెప్ప

తున్నారు అని ఆవేదనతో youth forum వారు వ్రాసినటువంటిది బహుశః మంత్రులకు కూడ అది వచ్చి ఉంటుందేమో అచ్చువేసి ఉన్నది అయినప్పటికి రాలేదేమోనని ఇందులోని కొన్ని అంశాలు చదువుతాను

"దేశంలో ఆర్థిక పరిస్థితి ఆలోచిస్తే చాల భయాందోళనలు కలుగుచున్నవి రోజురోజుకు పెరిగిపోతున్న ధరలు నిరుద్యోగులు, అధికపన్నులు. సామాన్య ప్రజలను ఎంతగా క్రుంగ దీస్తున్నవో వేరే చెప్పవలసిన అవసరంలేదు మన రూపాయి విలువ మనదేశంలోను పై దేశాలలోను ఎంతెంతగా తగ్గిపోవుచున్నదో మనం వార్తా పత్రికలలో చూస్తూనే ఉన్నాము హిందూదేశంలో పుట్టబోయే ప్రతి బిడ్డ పుట్టకముందే అప్పు నెత్తినవేసుకొని వస్తున్నాడు మన ఆర్థిక పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండగా మనకు అత్యవసర పరిస్థితికూడ వచ్చిపడింది. పన్నులు మరీ పెరిగినవి 17 సంవత్సరాల క్రితంకంటె ఇప్పుడు హెచ్చినవి అయితే ఇన్నాళ్లనుంచి చెపుతున్న ప్రణాళికలు ఏమి అయినాయి వీటి ప్రతి ఫలాలు ఎలా పరిణమించినాయి అన్నీ ప్రణాళికాబద్ధంగా జరుగుతున్నవా ? ఇవన్నీ జటిల సమస్యలు మనం ఆలోచించాలి ఈనాటి పరిస్థితులలో ఈ ప్రణాళికలు ఫలితం కాదనుకుంటే ఈ ప్రణాళికలు ఏమి అయినట్లు ? తలమునక అప్పుల భారాలతో పెట్టిన రాబడులు అయినా రాబట్టుకోలేక కృంగిపోతూ అధికారాలు ఫరానా పెద్దల (ఇది అర్థమయ్యే తెలుగు అనే అనుకుంటాను) ఆటపాటలకు జల్సాలకు వినోదాలకు ఆటవస్తువులుగా మధ్య తరగతి సామాన్య రైతాంగం ఉపయోగపడుతున్నారు, యూనివర్సిటీ డిగ్రీలు చేతపట్టుకొని కళాసి ఉద్యోగాలకు ఏళ్ళతరబడి క్యూలో విద్యార్థులు నిలుచుంటున్నారు, అతికష్టంపై కూలిపని సంపాదించుకొని ప్రొద్దుటినుంచి సాయంత్రం వరకు నడుం ఎత్తకుండా శ్రమించి రూపాయో, రూపాయిన్నరో కూలి డబ్బులు పట్టుకొని తిండిగింజలకోసం బజారుకుపోయి నిరాశతో నిస్పృహతో తిరిగివచ్చి ఖాళీలు కడుపులో కాళ్లు పెట్టుకొని నిద్రపోతూ ఉన్నారు రోజు రోజుకు ఆకాశం అంటుకొంటున్న ధరవరల గమ్యాన్ని చేరలేక గుమాస్తాలు, ఉద్యోగులు అర్ధాకలితో చస్తున్నారు. వీటన్నిటినిమించి విపరీతమైన పన్నుల భారంతో అడుగడుగున స్వయం వృత్తులవారు సతమతమైపోతున్నారు. ఇదంతా ప్రణాళికలు సామ్యవాదాలు, సిద్ధాంతాలు. ఇంకా మరొక విషయం వ్రాస్తున్నారు. సాంఘిక వ్యవస్థ. ఇది మరీ అధ్వాన్నంగా ఉన్నది పట్టణాలలో పల్లెలలో మన సాంప్రదాయాలకు భిన్నంగా సిగ్గుచేటు కలిగించేదిగా హీనంగా కనిపించు చున్నది. మోసం, దగా, అవినీతి లంచగొండితనం హెచ్చు పెరిగిపోయి విలయతాండవం చేస్తున్నాయని చెప్పడం అతిశయోక్తి కాదు. పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్‌లు వచ్చాక గ్రామాల సాంఘిక వ్యవస్థ ఎంత అధ్వాన్నంగా దిగజారి పోయిందో అందరికీ తెలుసును. దిగువనుండి పైవారి వరకు ఉన్న పెద్దలందరికీ తెలుసు అయితే ఈ పెద్దలంతా ఏమి చేస్తున్నారు అనేది ప్రశ్న బహిరంగ సభలలో పత్రికలలో ఈ సమితులు. జిల్లా పరిషత్‌ల గురించి చెప్పడం తమను తాము మోసం చేసుకోవడం, ఆత్మవంచన చేసుకోవడమే గాక అమాయిక ప్రజలను మభ్యపెట్టి మోసంచేయడం గాదా?. "ఈవిధంగా యువకులు మన పరిపాలన విషయమై అనుకుంటున్నారు." ఇక రాజకీయంగా చూస్తే ఈ పరిస్థితులు మహా కలుషితంగాను, హీనంగాను కన్పించుచున్నవి. దేశంకోసం త్యాగం చేసినవారు నీతి నిజాయితీలతో బ్రతక దలచు కొన్నవారు పూర్తిగా వెనకబడిపోయారు. ఆనాడు Justice పార్టీలో ప్రథములు, దేశద్రోహులు, దొంగసారా వ్యాపారములతో ముందడుగు వేస్తున్నారు. కోళ్ళ పందెములు గొర్రెల పందెములు మొదలైన వాటిలో మీసాలు మెలివేసి ముందు నిలుచునే పెద్దలు, దొంగలు, బ్లాక్ మార్కెట్, వాలాలు ఈనాడు దేశ

పరిపాలకులుగా అధికారంలో (కొంతమంది) కనిపిస్తున్నారు; వారు అంతా కాంగ్రెసు సంస్థగురించి. ."
ఈవిధంగా. . .. . . .

డాక్టర్ ఎమ్. ఎన్ లక్ష్మీనరసయ్య :—ఆ paper ఎక్కడిదో date అయినా చెప్పండి ఎవరు ఇది చేస్తున్నారు ?

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—అసలు ఇది ప్రభుత్వం వారిసొత్తు. వారికే ఇచ్చేస్తున్నాను. (ఆ కాగితము మంత్రిగారికి అందజేసిరి ) నేను ఎందుకు ఇచ్చాను అంటే మొదటే చెప్పానుగదా ! see yourself as others see us. అని. అందులో కొంత కాదనడానికి వీలు ఉంటే ఉండవచ్చు. ప్రతి దానికి explanation ఇవ్వవచ్చు. కాని total effect-picture అతడు చెప్పుతున్నది. ఇది కేవలం కుర్రవాళ్ళు చెప్పుతున్నది. ఎందుకు చెపుతున్నాను అన్నట్లయితే వాళ్ళు భావిపౌరులు కాబట్టి వాళ్లు మనను గురించి ఏమి ఆలోచిస్తున్నారు ? అందుకోసం నేను చదివాను. మీరు క్షమించాలి. ఇందులో కొంత time పోయింది. కాని మీరు నాకు అది యిస్తారని అనుకుంటున్నాను, ఇప్పుడు యిది last budget session అని అంటున్నారు. కాబట్టి యిప్పుడు మనస్సులో ఉన్నది చెప్పుతూ ఉంటాను. మంత్రులకు ఈయన గట్టిగా ఏమీఅనడు అని ఒక అపవాదు నామీద వచ్చింది నేను గట్టిగా వాళ్లను ఏమీ అనలేను. ఏమైనా అంటే మంత్రిగార్ని లేపేస్తారు నేను చెయ్యను అంటారు. "నేను" అనేది ఉన్నదే దానికి ఒక మితి ఉండాలి. లోకంలో యిద్దరు ఉన్నప్పుడు, నేను, నువ్వు, మీరు అనేది తప్పదు. కాని నేను అని చెప్పడం కంఠంలో ఉన్నది. ఆ సంగతి అంతా నేను ఆలోచిస్తాను. నే చేయను. అనేది మొన్న విశాఖపట్టణంలో—అయ్యా, మేము చచ్చి పోతున్నాము. శ్రీకాకుళం జిల్లా అంతా surplus జిల్లా. తూర్పు గోదావరి జిల్లా అంతా surplus జిల్లా. లేనిపోని అడ్డంకులు పెట్టి corruption జాస్తి చేస్తున్నారు మనుష్యులను harass చేస్తున్నారు. ఇవతల 60 రూపాయలు 70 రూపాయలు యిచ్చేది, అవతల 130 రూపాయలు అయి పోతున్నది. ఒకప్పుడు దాటేసరికి ఇదంతా తగ్గించండి అంటే నా ఆఫీసరులు ఒప్పుకుంటే నేను చేస్తానులే అని మంత్రిగారు అంటారు. ఇది ప్రజాస్వామ్యం. మేము అంతమందిమి ప్రజా ప్రతినిధులమై, ప్రజా ప్రతినిధులు అయినవారు మంత్రులుగా వస్తూ ఉన్నట్లయితే, వారి మీద పూర్వ పరిచయం చేత మేము సంపూర్ణమైన విశ్వాసం ఉంచుకుంటే—యిది లంచాలకు తగిన ఏర్పాటు అని బాగా తెలిసి కొంతమంది vested interests ఉన్న officials ఈ అడ్డులు ఉంచాలి అని చెప్పినట్లయితే, వాటినే విశ్వాసం క్రింద చేసుకొని యిక్కడ మేము అడిగేసరికి ప్రశ్నోత్తరాల సమయంలో నా ఆఫీసరులు ఒప్పుకుంటే చేస్తాను అని మంత్రిగారు అన్నారు.

అధ్యక్షా, ఈ మోస్తరుగా, ఆఫీసర్లు ఒప్పుకుంటే మేము చేస్తామనేటట్లయితే, అందుకు మా మనవి ఏమంటే, మంత్రుల సంఖ్య తగ్గించండి; ఆఫీసర్లను ఎక్కువమందిని వేయండి. ప్రజలపై కూడ కొంత ఖర్చుభారం తగ్గుతుంది.

రెండవ విషయం, ఇక్కడ పైన పాస్ చేసినప్పటికి కూడా, అది గవర్నర్ వద్దకు పంపించే ముందు మన స్పీకర్ ఒక కౌన్సెల్ వుండాలి. అది గవర్నమెంటు యొక్క లా డిపార్టుమెంటుతో సంబంధం లేకుండా వుండాలి ఏదయినా అనుమానం వచ్చినట్లయితే మేము పోయి అడిగినట్లు, స్పీకర్‌గారు కన్‌సల్టు చేయడానికి వారికి ప్రత్యేకంగా ఒక కౌన్సెల్ వుండాలి అదే మాదిరి గవర్నర్‌గారికి

కూడా లీగల్ ఎయిడ్ వుండాలి. ఇప్పుడు వున్న అరేంజిమెంటు ఏమిటంటే—యిక్కడ బిల్లు పాస్ చేశాము; వాదోపవాదాల తర్వాత. అది గవర్నర్‌గారి ఎసెంట్‌కు వెడుతుంది దానికి ఎసెంట్ యివ్వ వచ్చునా, లేదా, రిజర్వు చేయాలా అనే విషయంలో తిరిగి మొట్టమొదట ఎవరైతే దీనిని తయారు చేశారో అలా సెక్రెటరీ గారి దగ్గరకే వెడుతుంది. ఈ పద్ధతి బాగా పాతదై పోయినది పూర్వ కాలంలో గవర్నర్‌గారికి హెచ్చు పవర్స్ వుండి, లెజిస్లేచర్‌కు అడ్వయిజరీ కెపాసిటీ మాత్రమే వున్న 1920లో ఈ విధంగా వుండేది ఆ పద్ధతినే మనవారు యింకా తు.చ. తప్పకుండా కాపీ చేస్తున్నారు. నా సలహా ఏమిటంటే ఈ పద్ధతిని వెంటనే తప్పించండి. అయితే దీనివలన యిబ్బంది ఏమిటి? అని అడగవచ్చు మొన్న చాలా వాదోపవాదాల తర్వాత యూనివర్సిటీ బిల్లుపాసయినవి దానికి గవర్నరుగారి ఎసెంట్ వస్తుందా, లేదా అని ఎదురు చూడడం జరిగింది. మన డిపార్టుమెంటుకు—స్పీకర్‌గారికిగాని, లెజిస్లేచర్ సెక్రెటరీ కిగాని తెలియదు. పేపర్లో వుంటుంది. పేపర్లో చూసిన తర్వాత, దానిని చూసి వారు కూడా ఎసెంట్ వచ్చింది అనుకున్నారు లెజిస్లేచర్‌ను ఎగ్జిక్యూటివ్ కంప్లీట్‌గా ఇగ్నోర్ చేసే ఈ పద్ధతిని వెంటనే మార్చాలి గవర్నర్‌గారికి అనుమానం వుంటే—ఎసెంట్ యివ్వవచ్చునా, లేదా అనే విషయంలో—ఆయనకు ఇండిపెండెంట్‌గా—కన్‌సల్ట్ చేయడానికి ఒక కౌన్సిల్‌ను ప్రొవైడ్ చేయాలి. ఏ లా డిపార్టుమెంటు అయితే యిది వరకు దానిని తయారు చేసి పంపించిందో దానికే తిరిగి పంపించడం న్యాయం కాదు. అందువలన, స్పీకర్ గారికి ఒక కౌన్సిల్, గవర్నరుగారికి కాన్‌స్టిట్యూషనల్ ఎక్స్‌పర్ట్ అడ్వయిజర్స్ వుండడం చాలా మంచిదని నేను మనవి చేస్తున్నాను.

ఇంక, ప్రభుత్వ పాలన బాగా, ఆదర్శ ప్రాయంగా వుండాలంటే మనకు అనేకమైన పద్ధతులు వున్నాయి. పూర్వంనుండి వున్న నీతి సాంప్రదాయాలు వున్నాయి ఇందులో ముఖ్యమైన రిలిజియస్ ఎండోమెంట్సు డిపార్టుమెంటు. ఒక్కనే, మనకందరికీ అప్పుడు సుప్రభాతం చదివించడం లాగా కాకుండా, ఈ డిపార్టుమెంటులో వున్నవారు కమిషనర్ అయితేనేమి, అసిస్టెంటు కమిషనర్ అయితేనేమి ఎక్కడా, ఎవరు వేలుపెట్టి చూపించడానికి వీలులేని శీలంతో వుండాలి, తక్కిన అందరికీ ఆదర్శప్రాయంగా వుండాలి. ఆ మోస్తరుగాలేని వారిని అందులోంచి వెంటనే తీసివెయ్యాలి. దైవానికి మనకు మధ్య వున్న వీరు ఆ మోస్తరుగా వుండాలి. అయితే యిక్కడ వచ్చే ప్రశ్నలలో నేమి, బయకి వస్తున్నదానిలోనేమి—మా రామచంద్రారెడ్డిగారి భాషలో చెప్పాలంటే—ఎంతెంత దిగమింగేస్తున్నారో, కొట్టేస్తున్నారో, అనేక విషయాలు మనముందుకు వస్తున్నాయి. అనేక ప్రశ్నలు వున్నవి. వాటికి సంబంధించి నాకు జవాబు రాలేదు. ఒకచోట ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాగా తినేస్తున్నాడని కంప్లెయింట్ వెళ్ళింది. అతన్ని అక్కడ నుండి ట్రాన్స్‌ఫర్ చేశారు. ట్రాన్స్‌ఫర్ చేసిన తరువాత, ప్రశ్న వేసిన వాడికి యింకా జ్ఞాపకం వుంటుందా? అని అతన్ని తీసుకొచ్చి మళ్ళీ అక్కడే పెట్టారు. ఇవాళ ప్రశ్నల సమయంలో కూడా ఒక ప్రశ్న వచ్చింది. నా దురదృష్టంచేత అడగడానికి వీలులేక పోయింది. ఏదో కొంత కరెక్టు కాదని ఒప్పుకున్నారు. కరప్షన్ బాగా జరిగింది. ఋజువు అయినదన్న మాట. ఆన్సర్‌లో కూడా అంత కరెక్టుగాలేదు, సూపరింటెండెంట్ ఇంజనీరును వేశాము అన్నారు. సూపరింటెండెంటు ఇంజనీరు వెళ్ళాడు. చూశాడు. అయిదువేల చిల్లరవరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తిన్నాడని రిపోర్టు వ్రాశాడు. ఏమైనా యాక్షన్ తీసుకుంటారా, లేదా? అంతేకాదు. ఒకరిపై కంప్లెయింట్ వచ్చినది, దగ్గరదగ్గర 20 లక్షల రూపాయలకు ఫ్రాడ్ జరిగింది. జరిగినదని

ఒక డిప్యూటీ కమిషనర్ న్యూస్‌పేపర్లో వేశాడు మామూలుగా న్యూస్‌పేపర్లోకి రావడం పొలిటీషియన్సే అనుకున్నాం, ఈ మధ్య ఆఫీసర్సు కూడా రుచి మరిగారు 20 లక్షల రూపాయలు గుంటూరు ప్రాంతంలో వున్న టెంపుల్స్‌లో డిఫాల్‌కేషన్ అయి పోయింది అన్నారు అన్న అయనను ఎంక్వయిరీ చేశారా ? ఎవరిపై ఎంక్వయిరీ చేస్తున్నారు ? మంత్రిగారికి ఉత్తరాలు వ్రాసుకుంటే మాకీ విషయంలో జవాబులు వస్తాయా ? రావు, అందుచేత, ఏదీ ఏమైనప్పటికి, రెలిజియస్ ఎండోమెంట్స్ డిపార్టు మెంటులో వున్నవారు కమిషనర్‌గాని, డెప్యూటీ కమిషనర్‌గాని, అసిస్టెంటు కమిషనర్సుగాని, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సుగాని వారు పవిత్రంగాను, ఆదర్శప్రాయంగాను వుండాలి అట్లాగాకుండా, సంప్రదాయానికి విరుద్ధమైన అలవాట్లుగలిగి, వారు అదితే, 'ఋదితే అని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నెత్తిపై పెడితే, ఎగ్జిక్యూటివ్ అఫీసర్ ట్రస్టీపై పెడితే వాడు వచ్చి ఈ 'తప్పులన్నీ చేయవలసి రావడం జరుగుతూ వుంటుంది ఒక చోట ఒక ట్రస్టీ చెప్పాడు 'అయ్యా, ఈ కమిషనర్ గారివల్ల మాకు సంవత్సరానికి 600 రూపాయలు సిగిరేట్లకే అయిపోతున్నాయి, చచ్చిపోతున్నాం' అన్నాడు పాపమాయున. ఇలా ఎన్నివిషయాలున్నాయో చెప్పడం కష్టం సంప్రదాయ సిద్ధంగా బ్రతికే అలవాటు లేనివారు అసిస్టెంటు కమిషనర్సుగా వుంటున్నారు . గెస్టు హౌస్‌లోకి వెళ్లి అక్కడవుండి, వారు నడుపుతున్న జీవిత యాత్రకు టెంపుల్ పవిత్రతకు ఉత్తర ధృవం, దక్షిణ ధృవంఅంత తేడా వుంటుంది. అందుచేత, మిగిలిన గవర్నమెంటు అంతా బాగుపడాలంటే, రెలిజియస్ ఎండోమెంట్సు డిపార్టుమెంటులోవుండే మనుషులు యితరులకు ఆదర్శ ప్రాయంగా వుండాలి. , అందులో అక్కడ వున్న మంత్రి యువకుడు, చాలా ఉత్సాహ వంతుడు, జగద్గురు శంకరాచార్యులవారి ఆశీర్వాదమును పొందినవాడు. అందువలన వారు యిందులోని కల్మషాన్ని తీసివెయ్యడానికి యత్నం చేస్తే మేము యాభైమందిమి సెంట్ పర్‌సెంట్ దీనిని సపోర్టు చేస్తాం అందులో దగాకోరు ఒక్కరు వున్నప్పటికీ కూడా షెల్టర్ చేయడానికి వీల్లేదు.

న్యాయశాఖామంత్రి (శ్రీ పి వి. నరసింహారావు) —అందుకు వారి ఆశీర్వాదమును కూడా యివ్వమనండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—నేను తప్పకుండా ఆశీర్వదిస్తాను.

ఉద్యోగాల విషయం వుంది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ అసిస్టెంటు కమిషనర్‌గా తీసుకొనడానికిగాను, సెలెక్టు చేసి పేరు పంపించింది. మూడు, నాలుగు నెలలైంది. ఆ ఉద్యోగంమాత్రం రాదు. ఎందుకని ? ఆన్సర్ వేరే చెప్పాలా ? మేము రీజన్ చెబితే 'లేదు లేదు మాపై మోటివ్స్ ఎట్రిబూట్ చేస్తున్నారు' అంటారు పబ్లిక్ సర్వీసు కమిషన్ వారి సెలెక్షన్ అయిపోయిన తరువాత అప్పాయింట్ మెంటుకు నాలుగునెలలు ఎందుకు ఆలస్యం అయింది? ఇక్కడ సెక్రెటరీలెవెల్ దగ్గరనుండి, కమిషనర్, డైరెక్టరేట్ నుండి, టెంపుల్స్ మేనేజ్‌మెంటులో ట్రస్టీస్ వరకు ఎంతెంత తింటున్నారో చెప్పడానికి వీల్లేకుండా వుంది. ఇప్పుడు ఎవరెవరు తినేస్తున్నారో తెలియదు. ఈ దొమ్మిలో టెంపుల్స్‌మొత్తం నాశనం అయిపోతున్నాయి. మా మిత్రులకు (కమ్యూనిస్టు బెంచీవైపు చూపిస్తూ) దేవుడున్నాడా, లేడా అనే అనుమానం కలిగించడానికి ప్రభుత్వం యొక్క పరిపాలనా పద్ధతే కారణం అని మనవిజేస్తున్నాను. అందుచేత, ఈ విషయంలో కొంచెం హెచ్చు శ్రద్ధ తీసుకోవలసినదిగా నేను చెబుతున్నాను. ఈ పరిపాలనా వర్గంలో, వ్యవహారాలలో చిన్నచిన్న లోటు పాట్లు వుండడం సహజం, ఇంద్రుడువచ్చి రాజ్యం చేసినప్పటికి, మేము కూర్చుని నడిపినప్పటికి చిన్న చిన్న లోటుపాట్లు వుంటాయి; వాటిని మేము

అంతగా పట్టించుకోము. కాని, ముఖ్యమైన విషయాలలో రాజకీయా పేక్షతో, బంధు ప్రీతితో, పక్షపాతంతో ఏదయినా చేసినప్పుడు అది గర్హనీయం అవుతుంది. పక్షపాతమన్నదే రాక్షసరాజ్యం, పక్షపాతం లేకపోతే అది స్వర్గతుల్యం అవుతుందనేమాట నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఇది యిలావుండగా, ఆంధ్రదేశం అన్నపూర్ణ అని మనకు కృష్ణ, గోదావరి నదులు వున్నాయని పొంగి పోయాము యిన్నాళ్లూ. పొంగిపోతే, ఈ గవర్నమెంటు చేసింది ఏమిటి? భారతదేశాని కంతటికీ పంట పండించే మూడు లక్షల ఎకరాలు ఈ రెండు బేసిన్సులో వుండే ఆ నీళ్ళు రానివ్వము అని పై రాష్ట్రాలవారు చెబితే,—అటు సెంట్రల్ గవర్నమెంటుగాని, యిటు రాష్ట్రంలోని గవర్నమెంటుగాని, రెండూ కాంగ్రెసు ప్రభుత్వాలే—ఏ విధమైన రక్షణ యిచ్చాయి? గోదావరి, కృష్ణా నదుల నీళ్ళు మనం సంపూర్ణ వినియోగానికి తీసుకురావడానికి ఏ విధమైన అవకాశమును తీసుకువచ్చాయి? తీసుకురాకపోగా, 1951వ సంవత్సరంలోని ఎగ్రిమెంటు ప్రకారంగా, ఆ కొద్దిపాటి దానిలో కూడా మనకు వన్‌థర్డ్ పోయింది. పోతే, వీరు పార్టీలు అయ్యారు దానికి 'ఎందుకని మీరు ఒప్పుకుంటారు?' అని అంటే మంత్రిగారు ఏమన్నారు? 'ఇది ఒప్పుకుని, మిగిలిన దానికి దెబ్బలాడదాం' అన్నారు ఒప్పుకున్న తరువాత, దెబ్బలాడడమేమిటి యిరక? చిరిగిపోయింది. పంచెకు ఎప్పుడైతే చిరిగిందో ఆ చిరుగు పెద్దది కావడం తప్ప, ఎప్పుడూ చిన్నది కాదు ఇప్పుడు 30 లక్షల ఎకరాలకుపైన సంబంధించి నాగార్జునసాగర్ విషయంలో ఏమిచేశారు? 1951లో యిచ్చిన దానిని వారు 1961లో లాగేశారు. 1963 లో మనవారు ఒప్పుకున్నారు $\frac{1}{3}$ వ వంతు పోయింది వారింకా ఏమన్నారు 'నాగార్జున సాగర్ డాం క్రింద కృష్ణానదనేది లేదని మీరు ఊహించుకోండి' అన్నారు వారు ఎంత గుండె ధైర్యంతో ఆ మాట మాట్లాడారు; నూతనమైన జాగ్రఫీ, టొపోగ్రఫీ సృష్టించడం కొరకు. ఆ కమిషన్ వారు, ఒప్పుకున్న మంత్రులు ఎంతటివారో మీరే ఊహించుకోవాలి, అధ్యక్షా.

నాగార్జున సాగర్ డామ్ క్రింద కృష్ణానదిలేదు. ఇదీ వారి వాదం అయితే ఎంతపోయింది? 12–15 లక్షల ఎకరాలకు సరిపోయే నీరు పోయింది. అదే చాలదని మనవాదం కృష్ణా, గోదావరి జిల్లాలమధ్య పంద లక్షల ఎకరాలు వుంది గోదావరి నీరు, కృష్ణా నీరు యిచ్చినట్లయితే దేశంలో ఆహార కొరత వుంటుందా, అసలు ఈ డెఫిసిట్ అనేది వుంటుందా అంటాను తెలివి తక్కువగా రాజకీయమైన ఆలోచనతో కృష్ణా, గోదావరి నదులనీరు అడ్డుకట్టకపోతే—దేశంలో ధాన్యం విషయమై లోటు అనేది ఎప్పుడూకూడ వుండివుండకపోను. మనకు దూరదృష్టి లేదు. వారికి లేదు, వీరికీ లేదు. అందరికీ ఒకే దృష్టి. మనం మైసూరు వారికి కొంత అప్పజెప్పితే వారు మనలను మరో అంశంలో మనకు సహాయం యిస్తారా లేదా. మహారాష్ట్రవారు ఇస్తారా లేదా అనేవుద్దేశంమనది. ఆంధ్రుడి మీద దెబ్బ కొట్టామనే అనే సంతోషం వారిది. వీరిద్దరి సహాయంపైన నిల్చున్న ఢిల్లీ గవర్నమెంటు అనే నటవిర—మహారాష్ట్ర అనే స్తంభం ఒకటి, ఆంధ్ర అనే స్తంభం, మైసూరు అనే స్తంభం, [illegible] అనే స్తంభం—ఈ నాలుగు స్తంభాలమీద వుంటున్న ఢిల్లీ గవర్నమెంటు ఎవరు ఏమి చెప్పినప్పటికీ [illegible] ఏ విధంగా సత్ప్రవర్తనతో నడుచుకొంటే అనుకూలంగా ఢిల్లీ గవర్నమెంటు కృష్ణా, గోదావరి వ్యవహారాలలో వారి మాట విని నడిచింది. మనం దెబ్బ తిన్నాము. [illegible] విషయంలో కూడ అదే జరిగినది. 1944 వ సంవత్సరం అగ్రిమెంటులో [illegible] ప్రాజెక్టు [illegible] తరువాత [illegible] క్రిందవున్న నీరు [illegible] కూడ ఆంధ్ర ప్రదేశ్‌కు మొదటి [illegible]. [illegible] మాట [illegible] ప్రాజెక్టులన్నీ కూడ ఆంధ్రదేశం [illegible] పైన [illegible]

కట్టుకొని, నీరు యిష్టం వచ్చినట్లు ఉపయోగించుకోవచ్చునని అగ్రిమెంటులోవుంది మన గవర్నమెంట్సు ఏమి చేసింది ? 1959 వ సంవత్సరంలో మన గవర్నమెంటు అగ్రిమెంటు మార్చేసి సగం హక్కు వారికి యిచ్చేసింది పాపం ఏమను కున్నారంటే—పాకిస్తాన్ వేరే యిచ్చేస్తే సంఘర్షణలు వుండవని పాకిస్తాను యిచ్చిన విధంగానే ఇది యిస్తే వారికి మనకు యిక మీాదట సంఘర్షణలు వుండవని లనుకొని కాబోలు సగం హక్కు కూడ అక్కరలేదని నీరు తీసుకోండని యిచ్చేశారు 1957 లో ప్రాజెక్టు రిపోర్టు పంపిస్తే ప్లానింగు కమిషనుకు, వారు తెలుసుకొని మన గవర్నమెంటకు చెబితే మన గవర్నమెంటే అడ్డువేశారు. ఒరిస్సా వారు అడ్డుతున్నారు ఈ ప్రాజెక్టు కట్టుకోడానికి అని, 59లో సగం నీరిచ్చారు. అయినా, ప్రాజెక్టు అయిందా ? 62 వరకూ ఏమీా కాలేదు 62 వ సంవత్సరంలో సగం నీర్సు పోయింది అగ్రిమెంటులో బలిమెల దగ్గర డాం కట్టమన్నారు రెండు వైపులాకూడ ఒరిస్సా ప్రాంతం. ఇది జాయింటు ప్రాజెక్టు అని మంత్రులు ఇక్కడ జవాబు చెబుతారు కాని ఇందులో డబ్బు ఇచ్చు కోవడంతోతప్ప ఏవిధమైన జాయింటు కూడ లేదు ప్రొడక్షనులో జాయింటు నేచర్ లేదు ప్రొడ్యూస్. చేసిన ఎనర్జీ డిస్ట్రిబ్యూషనులో జాయింట్ నేచర్‌లేదు వారు వాడుకొనే నీటి వినియోగంలో జాయింటు నేచర్‌లేదు ఖర్చు మొత్తం 24 కోట్లు అయితే మనం 12 కోట్లు ఇచ్చుకోవడం—ఇది ఒక్కటే జాయింట్ నేచర్. ఈమాదిరిగా నగిలేరు ప్రాజెక్టుకు 12 కోట్ల రూపాయలు నష్టం తెచ్చారు. ఆంధ్ర పేపరు మిల్లు విషయంలో గవర్నమెంటు ఆస్తులు అమ్మడానికి ఎంత చురుకైన మెదడు మన ప్రభుత్వం డెవలప్‌చేసిందో చెప్పడం కష్టం. ఆంధ్ర పేపరు మిల్లుకు ఈ గవర్నమెంటు కంటె ముందు గవర్నమెంటు 2 కోట్ల 30 లక్షల రూపాయలు సామాను తెచ్చినమాట వాస్తవం మనం బిల్డింగ్సు కట్ట లేదు. రాజమండ్రి ప్రాంతములో గట్టి భూమి దొరక లేదని ఏడాది ఆలస్యం చేశారు. తెచ్చిన సామగ్రి అంతా పెద్దపెద్ద పాకేజీలలో నాలుగింట మూడువంతులు సామగ్రి ఓపెన్ కాంపౌండులో పెట్టేస్తే అవి నలుపెక్కి—వాటిలో గడ్డికూడ పెరగడం మొదలు పెట్టింది ఆంధ్ర పేపరు మిల్లు సంగతి ఏమి చేస్తారు అంటే కట్టేస్తాము అన్నారు. 5 కోట్లు ప్లానులో వేశాము కదా అన్నారు. తరువాత 5 కోట్లు ఖర్చు మనకు ఎందుకు, దమ్మిడి అక్కరలేకుండా పైవారికి ఇచ్చేస్తే బాగుంటుందని, ఆ డబ్బుతో మైనరు ఇరిగేషను డెవలప్ చేస్తాము అన్నారు. అది జరిగిందా ? ఇంతవరకూ వారు డబ్బే పెట్టలేదు. డబ్బు పెట్టడం కోసం 25 లక్షల రూపాయలు ప్రభుత్వం దగ్గర పుచ్చుకున్నారు. ప్రభుత్వ ప్రాపర్టీ ఈ మాదిరిగా ప్రయివేటు హాండ్స్‌కు ఇవ్వడం మన అధికారంలో, మన పరిపాలనలో జరిగిందికాని పబ్లిక్ సెక్టారు విస్తృతం కావాలనే ఏరాజ్యంలో కూడ ఇటువంటి అపచారం జరగలేదు. దాని అర్థం ఏమిటి ? పబ్లిక్ సెక్టారులో పేపర్ ఇండస్ట్రీ వున్నదా లేదా అనికాదు ప్రభుత్వం వారిచేతికి. వచ్చినప్పుడు ఈ పేపరు మిల్లు వారి చేతిలో వున్నది ఇది టాక్స్ పేయర్ మనీ. దానినితీసుకువెళ్లి వెండిపళ్ళెంలోపెట్టి ప్రయివేటు హాండ్స్‌కు ఇవ్వడం జరిగింది ఒక మిల్లు, 2 కోట్ల 30 లక్షల రు. విలువగల కొత్త సామగ్రి—పాకేజిలు అయినా విప్పకుండా వున్నవి ఇచ్చేస్తే ఆ ఇచ్చే సమయానికి మనకు ఒక కోటి రూపాయల వాల్యూ అప్రీషియేట్ అయింది. కోటి రూపాయలు వారికి దానం చేసినట్లు అయిపోయింది. లోపలకు వెళ్లక్కర లేదు-అసలు చేసిన ట్రాన్సాక్షను మొహంమీాదనే అది తప్పు అని వ్రాసి వున్నది టాక్స్ పేయర్‌మనీ ఆ విధంగా చేయడం, ఫినాన్షియల్‌గా లాస్ రావడం జరిగింది, ఇదేప్రకారం ఇటుపైన అమ్మడానికి—ఇది ఒక హెవీలెన్ ప్రిసిడెంటు అయింది. ఇది అమ్మడం చూచి పై రాష్ట్రాలవారు—అక్కడకూడ కాంగ్రెసు ప్రభుత్వమేవుంది. ఇది టాక్సుపేయరు ప్రాపర్టీ, ప్రయివేటు హాండ్సుకు ఇచ్చేసినా తప్పు ఏమిటి అనుకోవచ్చు. ప్రయివేటు మేనేజిమెంటులో తప్పు ఏముంటుంది

టాటాలు, బిర్లాలు ప్రొడ్యూస్ చేస్తున్నారుకదా అనుకోవచ్చు. నేనుకూడ ఒక్కొక్కప్పుడు ప్రయివేటువారికి ఇనిషియేటివ్ వుండాలని వాదిస్తాను ప్రయివేటు మేనేజిమెంటు పాత చరిత్ర మనం చూడవచ్చు. అట్లా ప్రయివేటు మేనేజిమెంటు హిస్టరీ చూస్తే కొన్ని ముఖ్యమైన అంశాలు వస్తాయి మంచి చెడ్డ అనేది లాంగ్‌టరం ఎఫెక్టు కొంతకాలం అయిన తర్వాత గుణం ఎట్లా వుంటుందనేది చూడాలి కాని ఫ్రీడం ఆఫ్ కాంట్రాక్టు చాల మంచిది ఫ్రీడం ఆఫ్ కాంట్రాక్టు వుండడంవల్ల కంట్రాక్టు ఒప్పుకొని అనేకమందికి తిండిలేక, ఓవర్ వర్కు చేసుకొని చచ్చిపోతున్నారు ప్రయివేటు మేనేజిమెంటులో వున్న గుణం చూచిన తరువాత ఆ విషయమై పునరాలోచన చేయవలసి వుంటుంది ఇండియా దేశంలో 1893 లో ప్రయివేటు ఇండస్ట్రీ బాగా పనిచేయడం మొదలుపెట్టింది అప్పటినుంచి—ఈ 70–70 ఏళ్ల ప్రయివేటు మేనేజిమెంటు చరిత్ర చూస్తే వారికి కన్స్యూమర్స్ యొక్క నేషనలిజమునుగాని, పేట్రియాటిజమునుగాని సంపూర్ణముగా ఎక్స్‌ప్లాయిట్ చేయడంతప్ప ఇంతకంటే సదుద్దేశం ఏమీ కనుపించలేదు పెద్దపెద్ద ప్రాజెక్టులు చూచుకుంటే అన్నిటిలో కూడ కన్స్యూమరుయొక్క నేషనలిజమును, పేట్రియాటిజమును ఎక్స్‌ప్లాయిట్ చేయడమే ఇండియన్ ప్రయివేట్ మేనేజిమెంటుయొక్క ముఖ్యమైన లక్షణమని నేను చెప్పకుండానే, ప్రభుత్వం అప్పాయింట్ చేసిన మహలనబిస్ కమిటీ, మోనాపలీస్ కమిటీల రిపోర్టులలో సూచావాచాగా సూచించినది మనకు తేటగా కనుపిస్తుంది ప్రయివేటు మేనేజిమెంటులో క్వాలిటీ సున్న ఫియట్ కార్స్, ఎంబాసిడర్ కార్స్—వాటిలో క్వాలిటీ ఏమాదిరిగా వుంటున్నదో మనం చూస్తూనే వున్నాము వారు ఏది చేసినా అంతే మన రిపోర్టర్లు వ్రాసుకోడానికి కార్బన్ పేపర్లు ఇస్తారు. పెన్సిల్స్ ఇస్తారు తెల్లకాగితంమీద ఆ పెన్సిలుతో వ్రాస్తే ఆ పెన్సిల్సు తెల్లకాగితంమీద తెల్లగా వ్రాస్తాయి కాని నల్లగా వ్రాసే పెన్సిల్సు లేవు ప్రయివేటు మేనేజిమెంటులో వున్నది ఏమంటే కొత్తగావచ్చిన స్వాతంత్ర్యంలో మనవారికి మనం రక్షణ ఇవ్వాలనే భావనను కంప్లీటుగా వారు మిస్ యూజు చేయడం తప్ప క్వాలిటీ ఇంప్రూవ్‌మెంటు అనేది ఇండియాలో చేయలేదు మొదటి సంవత్సరం ఊరుకోవచ్చు, రెండవ సంవత్సరం ఊరుకోవచ్చు కాని మూడు ప్లానులు అయిన తర్వాత కూడ లార్జ్‌స్కేల్ ఇండస్ట్రీలోకి వెళ్లినా, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలోకి వెళ్లినా పీపుల్ ఇచ్చిన ప్రొటెక్షనువల్ల ప్రయివేటు కంపెనీలు అభివృద్ధిలోకివచ్చి బాగున్నాయి తయారుచేసిన వస్తువులు మిగతా దేశాలలో చేసిన వస్తువులతో సమానంగా వున్నాయి అని ఏ వస్తువులు చూపించినప్పటికీ కూడ నేను ఆవిమర్శ ఉపసంహరణచేసుకుంటాను అసలు ఇక్కడ క్వాలిటీ కాన్షస్‌నెస్ అనేదిలేదు Exploit and make as much hay as passible when the sun shines అన్నట్లుగా వుంది ఇంకొకటివుంది ప్రయివేటు మేనేజిమెంటు ఫెయిల్ అయినచోట్లలో గవర్నమెంటు తప్పు అని వారిమీద తోసేయడం జరుగుతోంది నిన్న జయంతి పవర్ ప్రాజెక్టు గురించి no desire to block-out of commitments అని ప్రెస్ ఇంటర్వ్యూలో జయంతి షిప్పింగ్ కంపెనీ తాలూకు మేనేజింగ్ డైరెక్టరు ఇచ్చారు మామూలుగా బడ్జటు స్పీచెస్‌లోగాని, గవర్నరుగారి స్పీచెస్‌లోగాని ఏ కంపెనీ విషయంలోగాని, ప్రయివేటు ఇండివిడ్యువల్ విషయంలోగాని వేయడం సాంప్రదాయంకాదు. అయినప్పటికీ మనవారు గవర్నరుగారి అడ్రసులో 26–7–65 లో ఇట్లా వ్రాశారు.

"I am glad to inform you that things have begun to look quite bright with the agreement entered into by Dr. Dharma Teja with the Electricity Board for generating 200 M Ws power at a cost of nearly Rs. 17 crores within a comparatively short

time of 36 months from the date of agreement. The terms offered by Dr Dharma Teja are, indeed, favourable, and, I am sure, you will agree with me that it is a generous offer aimed at helping the State on to an era of rapid power generation."
ఈరోజున ఏస్థితిలో ఉన్నది ? ఏమి చేశారు, ఏమి ఇంత ఆలస్యమైనదని నలుగురు అడిగితే నాతప్పులేదు, గవర్నమెంటుదే అన్నారు. నేను cent percent credit పై అంతాచేస్తాను అని పత్రికలలో వచ్చింది. రామగుండం ప్రాజెక్టు విషయం తీసుకోండి ఎలక్ట్రిసిటీ బోర్డు గ్యారంటీ ఇస్తున్నప్పుడు foreign exchange కి State Bank of India గవర్నమెంటుకు గ్యారంటీ ఇస్తున్నప్పుడు ఎలక్ట్రిసిటీబోర్డు గవర్నమెంటు గ్యారంటీ ఇస్తున్నప్పుడు through గా State Bank ను ఎందుకు అడిగారో, మనవారు ఎందుకు ఒప్పుకున్నారో కొంత వరకైనా ఆలోచించ వలసిన విషయం. నాకు గవర్నమెంటు 12 annual promissory notes ఇవ్వాలని అన్నారు ఒరిజినల్‌గా చెప్పినదానికి ఇప్పుడు వారు అంటున్న దానిని వెంటనే మార్చేశారు. మాకు కంట్రాక్టులేదు అంటున్నారు, ఈ sentence చదవండి—

" .things have begun to look quite bright with the agreement entered into by Dr Dharma Teja " ఆయన ఏమి అంటాడు who entered into an agreement to enter into a contract. ఏమి అంటారు ఆయన తెలివైనవారు. ఇంతమందిని టెక్ డిపార్టుమెంటులో పెట్టుకొని మన గవర్నమెంటు తెలివిలేనిది, అతడు చెప్పేది right మన గవర్నమెంటు చెప్పేది శుద్ధతప్పు. ఏమని చేస్తున్నారో వారికి తెలియదు, అపోజిషన్‌ను cofidence లోనికి తీసుకోరు, అధ్యక్షులు జనరల్‌ను confidence లోనికి తీసుకోరు, ఈ hurdle గవర్నమెంటుదే, నేను ఏమిచేయాలి అంటున్నారు వారు, అగ్రిమెంటు అయిన 36 నెలలకు foreign exchange కి ఇంత trouble వస్తుందని నేను అనుకోలేదు అంటున్నారు, ఆయనో పెద్ద business man, foreign exchange reserves last year కు ఈ సంవత్సరానికిపెద్దగా deteriorate కాలేదు, ప్రెస్ ఇంటర్వ్యూలో ఇంత trouble వస్తుందని అనుకోలేదు అంటున్నారు. 10 కోట్లకు 12 annual promissory notes ఇవ్వాలని అంటున్నారు, ఈవిధముగా మాట్లాడుతూంటే వారిపేరు ఇక్కడ తెచ్చి వారి ఆహ్వానంపై జపాన్ వెళ్లడంలో తప్పులేదు, వెళ్లకపోతే మర్యాద హీనం అని చెప్పడం ఇదేమి ప్రజా ప్రాతినిధ్యం అని ఇదివరకు మాదిరిగానే ఇప్పుడు మరొకమారు చెబుతున్నాను, రామగుండం విషయమై మాత్రమేకాదు. అధ్యక్షా, వారివైపుచూస్తూండండి, clock వైపుకాదు, రిపబ్లిక్ పేరు అని— I am deeply sorry రిపబ్లికేపోర్ట్కంపెనీ ఉన్నది. capital లేని కంపెనీ ఎలా ఇస్తామంటే ఇస్తాము. ఇవ్వకూడదని conditions పెట్టాలని ఇన్‌డస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ప్రెసిడెంటు అంటే వారంరోజులలో ఆయనకు ఉద్యోగంమాంచి బర్తరఫుచేసి క్రొత్త ప్రెసిడెంటును తెచ్చారు, నాకు ధర్మతేజఇష్టుడే, ఆయన తండ్రి, తల్లి, అప్ప చెల్లెళ్ళు, బావ మరుదులు వారందరు ఉప్పు సత్యాగ్రహంలో జైలుకు పోయివచ్చినవారు, చాలా patriotic family నేను మాట్లాడేది ధర్మతేజ side నుంచికాదు, గవర్నమెంటువైపు నుంచి. గవర్నమెంటుకు నేను ఈ మాత్రమే చెబితే బాగా ఉండదు; కేవలం అపోజిషన్‌వాళ్ళేకదా, ఎన్నిసార్లు [illegible] ఉంది. దాని

చైర్మెన్ నేను కాదు, పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు కూడాకాదు. ఒబుల్ రెడ్డిగారి time లోని రిపోర్టు ఇది, నన్ను క్షమించి, అటువైపు చూడకుండా, ఒక్క పేరాగ్రాపు చదువుతాను, వినండి,

"In terms of the decision of the Board of the Corporation at the meeting held on 3rd January, 1964 Sri V K, Rao, I C S, Special Secretary to Government, Industries Department and Deputy Chairman of Andhra Pradesh Industrial Development Corporation Limited was nominated as Director on the Board of Directors of M/s Republic Forge Company Another condition for issue of guarantee to the company was that the company should raise their entire share capital of Rs 120 lakhs within six months from the date of issue of guarantees (i.e), by November 2, 1963 The company could not do it and requested for extension of time up to May 1964. The Corporation while agreeing to the request for extension of time stipulated that a sum of Rs. 15 lakhs shall be deposited with the Corporation before May, 1964. The company, however, did not either raise their share capital or deposit Rs 15 lakhs before May, 1964, but approached for further extension of time up to September, 1964 The Corporation at its meeting held on 14th July, 1964 decided to extend the period up to September, 1964. On 30th October, 1964, the Managing Director, Industrial Development Corporation told the Committee "The position, as we gather, is that this company is not able to raise the share capital" The Committee is amazed at the way the Corporation went on agreeing for extension of time for raising of share capital and for depositing a sum of Rs. 15 lakhs by the company. Their failure to do so raises grave doubts about their financial capacity How far the Industrial Development Corporation will be able to recover the sum of Rs 120 lakhs for which it has stood guarantee for deferred payments to the foreign collaborator, is a matter for enquiry The Industrial Development Corporation must guard itself sufficiently well before entering into financial obligations with such companies which are unable to raise even a sum of Rs 15 lakhs to deposit in a space of two years The Committee feels that the Government shoud share the responsibility in this matter because they approved financial assistance to this company, possibly after a detailed enquiry into the financial capacity of the company. The Committee recommends that this matter needs a thorough investigation."

అధ్యక్షా, ఇది మాకు ఇచ్చి ఆరునెలలో, ఏడునెలలో అయినది, ప్రభుత్వం ఈవిషయమై ఏ steps తీసుకుంటున్నారు? ఇక ఈ కంపెనీ విషయమై ఎక్కువగా మాట్లాడను, పదిసార్లు ఇదే విషయం మాట్లాడితే, personal గా ఏదో ఉంది అనుకుంటారు, నేను ఎప్పిపెట్టుకునిఆటలో

మెంబరునుకాను, ప్రెసిడెంటునుకాను, మొన్న accidental గా కనిపించింది, అందరూ చదివారో, లేదో, చాలా గొప్పపనిలో assist చేసేవానికి discourteous గా ఉంటుంది కాబట్టి జపాన్‌వెళ్లివచ్చాను అని చెప్పినందున వాని విషయం ఈవిధముగా ఉందని చెప్పడానికి కొంత time తీసుకున్నాను, ఇందుకు మిగిలిన మెంబర్లు క్షమించాలని ప్రార్థిస్తున్నాను, దాని అర్థం నేను close చేస్తున్నాను అనికాదు, మరో రెండుముక్కలు చెప్పాలని ఉన్నది అనేక విషయాలు ఇంకా చెప్పడానికి దానిని నాందిగా తీసుకోండి దానిని ఒక index క్రింద తీసుకుంటే పరిపాలన ఏవిధముగా నడుస్తున్నదో తెలుస్తుంది, ఇతరులు మనలను గురించి ఏమి అనుకుంటున్నారో చూడండి. Finances కు సంబంధించి ఒక్క విషయం చెప్పి ముగిస్తాను, 1962, 1963, 1964, 1965 ఈనాలుగు సంవత్సరాలకు ఆడిట్ రిపోర్టులు అచ్చు అయినాయి. మెంబర్లకు పంచిపెట్టారు అందులో ఎస్టిమేట్సు శాంక్షన్‌కాకుండా ఉన్న irregularities చూస్తే 1962 లో 20 కోట్లు, 1963లో 13 కోట్లు, 1964 లో 8 కోట్లు, 1965 లో 6 కోట్లు 59 లక్షలు ఉన్నాయి ఇక excess expenditure over estimates చూద్దాం, Public Accounts Committee ముందు ఆఫీసర్లు వచ్చినప్పుడు excess expenditure అయినది, లెజిస్లేచరు ముందుపెట్టి approve చేయించండి అని అడుగరు, అడిగితేనే పరువు తక్కువ అని, మేమే ఆలోచించి, అడిగిన నట్లేభావించుకుని The committee recommends the sanction of the following excess expenditures over estimates అని వ్రాస్తూంటాము. వారు బాగు చేస్తారనే ఉద్దేశంతో పైనాన్సు మినిస్టర్‌గారికి చెబుతున్నాను. Excess expenditure over estimates 1962 లో 10 కోట్లు, 1963 లో 9 కోట్లు, 1964 లో 7 కోట్లు, 1965 లో 3 కోట్లు ఉన్నది, అన్నింటికంటే ఘోరమైనది non-submission of detailed bills and vouchers ఈఖర్చు 99% defalcation అని అర్థంచేసుకోండి, ఖర్చు అయిన ఏడాది తరువాత ఆడిటర్‌వద్దకు వెడుతాయి తరువాత Public Accounts Committee వద్ద కూడ జవాబులేదు. ఈవిధంగా బిల్లు, voucher లేనివి 1962 లో 13 కోట్లు, 1963 లో 15 కోట్లు, 1964 లో 12 కోట్లు ఉన్నది ఈ విధమైన పరిపాలనా యంత్రాంగాన్ని నొక్కిపెట్టడానికి ప్రజాప్రతినిధులై ప్రముఖస్థానంలో మంత్రులుగా ఉంటూనేవకాశంలేక పోతే మనరాజ్యం ఏవిధముగా నడుస్తుందో చూడండి. Top లో utmost integrity ఉంటేనే మిగిలింది బాగుపడుతుంది, top లోనే criticism కు చోటు ఇస్తే, ఏ ఒక్కరు ఇచ్చినా, మొత్తంమీద దిగజారి పోతుంది. ఇటువంటి దిగజారుడు స్థితిలో మనం ఉన్నాము. మొదట చేసినట్లుగానే మరోక విజ్ఞప్తి చేస్తున్నాను.

ఒక పూర్వజన్మ అదృష్టంచేత పెద్దవారవుతారు. మంత్రులైన వారందరూ తప్పకుండా మళ్ళీ జన్మలోకూడా వచ్చేటటువంటి సత్ప్రవర్తన కలిగి ఉండాలని ప్రవర్తన బాగుచేసుకోవలసినదంటే కోపం తెచ్చుకోవద్దు. వారు బాగుపడాలి. దేశాన్ని బాగుచేయాలి. ఆవిధమైన శక్తి పొందవలసినదని గాంధిగారి యొక్క నాయకత్వంక్రింద వచ్చినస్వాతంత్ర్యమునకు ధన్యతచేసే అదృష్టం కలిగింది కాబట్టి దానిని సద్వినియోగం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా క్షమించాలి చాలా ఆలస్యమైనది.

శ్రీ మహమ్మదు ఇస్మాయిల్ (సామర్లకోట) :—అధ్యక్షా, మన ఆర్థికమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈసంవత్సరపు బడ్జెటును నేను హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను అది చాలా ఆమోద యోగ్యంగాను సంతృప్తికరంగాను ఉన్నది 1962 నుంచి ఆంధ్రప్రదేశ్‌లోనేకాదు మొత్తం దేశంలో ఒక period of emergency లో ఉన్నాము war-time budgets present చేయగలిగాం ఈరోజున మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిగారు ఈ ఎమర్జెన్సీనికూడా తొలగించ డానికి అవకాశం ఉందని త్వరలోనే దీని గురించి ఒక పరిష్కారం చేస్తామని చెప్పడం చాలా సంతోషమైన విషయం. అందుచేత ఇది peace-time budget గానే అనుకోవాలి అందుచేత ఎక్కువగా ఆర్థికమంత్రిగారిని అభినందిస్తున్నాను వారు అదృష్టవంతులు peace-time budget ను present చేయగలగడం వారి అదృష్టం అంటున్నాను యుద్ధ వాతావరణం పోయింది యుద్ధ మేఘాలు పోయాయనుకుంటే టైములో వర్షాలు లేక ఈసంవత్సరం చాలా కష్టంవచ్చింది

(*Sri B. Sreerama murthy* in the chair.)

మూడు సమస్యలను మనం ఎదుర్కోవాలి ఆహార ధాన్యాలకొరతను ఏవిధముగా తొలగించుకోవాలి అనేది ఒకటి రెండవది విద్యుచ్ఛక్తిలేకుండా ఆంధ్రదేశంలో అభివృద్ధి ఎలా జరుగుతుంధి పరిశ్రమలన్న ఎలా అభివృద్ధి చేసుకోవాలి మూడవది మంచినీళ్లులేని ప్రాంతాలు రాష్ట్రం మొత్తం మీద చాలా ఉన్నాయి ఈమూడు ప్రధాన సమస్యలను ఈరోజు పరిష్కరించుకొనడానికి ఈ బడ్జెటుద్వారా ప్రయత్నం చేయాలి ముఖ్యంగా food problem ఉంది ఏవిధముగా పరిష్కరించాలనే దానిగురించి విశ్వనాధంగారు సెలవిచ్చారు వారు చాల చమత్కారంగా democracy గురించి మాట్లా డుతూ ప్రజాస్వామ్యం కేవలం చేతులు ఎత్తడం కాబట్టి నూటికి 51 మంది ఉంటే సరిపోతుంది అన్నారు democracy లో opposition ఉంటూ ఉంటుంది opposition యొక్క quality బాగా ఉంటే దానినిబట్టి ప్రభుత్వం నడుస్తుంది. Opposition వారు చెప్పిన విషయాలు గమనించడానికి సెక్రటరీలు మంత్రులు ఉన్నారు వారు చెప్పిన విషయాలు గమనించి అమలుజరిపి మంచి ఫలితాలు రావడానికి అవకాశం ఉన్నది అందుచేత ముఖ్యంగా మన విశ్వనాధంగారు చెప్పిన విషయాలను మంత్రివర్యులు స్వయముగా నోటు చేసుకున్నారు. అవిషయాలలో చక్కని జవాబుకూడా చెబుతారని నమ్ముతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు compliment చేస్తున్నారుగాని వారు అప్పుడు హాజరులోకూడాలేరు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—నాతరఫున నా colleague నోటు చేసుకున్నారు. కొంత నేను note చేసుకున్నాను.

శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ :—మంత్రులు ఉన్నారు. విశ్వనాథంగారు చాలా విషయాల చెప్పారు. అందులో నిజమైన విషయాలున్నాయి. జరుగుతున్న అన్యాయాలు [illegible] ఉన్నాయి. వాటిని తొలగించడానికి ప్రభుత్వం పూర్తిగా సహాయం చేస్తుందని నమ్ముతున్నాను. ఆహార ధాన్యాల పరిస్థితి ఇప్పుడు బాగా [illegible]

రాబోతున్నది. రైతుకి మంచిధర ఇవ్వాలని కోరుతున్నాము. ఇంకొకవైపున అశేషప్రజానీకానికి కావలసిన ఆహార ధాన్యాలను సరియైన ధరకు ఇవ్వకపోతే ఇబ్బందివస్తుంది. రైతులమీద లెవీ పద్ధతిని తీసి మిల్లర్లమీద పెట్టాము రైసుమిల్లర్లమీద లేవీ సిస్టం సరియైనది కాదని దానిని మార్పుచేయవలసిన అవసరం రేపు కాకపోతే ఎల్లుండైనా వస్తుంది. దాని గురించి సరియైన విధానం ఆలోచించాలి. రైతుదగ్గర 30 రూపాయలకు ధాన్యంకొని వాటిని నూటికి నూరుపాళ్ళ బియ్యంగా తయారుచేసి 33 రూపాయలకు ఇవ్వాలంటే ఏవిధముగా rice millers ఇవ్వగలరు. అధర్మమైన విధముగా ప్రవర్తించడానికి అవకాశం ఉంది కనుక అలాంటి పద్ధతిని మార్చాలి. ఏవిధముగా సమస్యను పరిష్కారం చేసుకోగలమో అవిధముగా పరిష్కారం చేయడానికి ప్రత్యేకమైన ఒక నిపుణుల సంఘం పెట్టుకొని ఏవిధముగా చేయగలుగుతామో అవిధముగా చేయాలని మనవిచేస్తున్నాను

ఈరోజున ఖండసారీ ఫ్యాక్టరీలలో sugar నిల్వలు చాల వుండిపోయినవి. దాని విషయములో ప్రభుత్వము ఏమిచర్యలు తీసుకొంటుందో తెలియదు అక్కడ ఒక ఆర్థిక స్థంబన వచ్చినది అవిషయము గురించి బడ్జెటు స్పీచ్‌లో ఏమీ చెప్పలేదు. దీని గురించి తగిన చర్యలు తీసుకోవలసి వుంటుంది.

ఆహార ధాన్యాలను గురించి పునర్విచారణ చేయవలసిన అవసరము వుంటుంది ఏప్రిల్ మే నెల వచ్చేటప్పటికి చాల తీవ్రమైన పరిస్థితి ఏర్పడుతుంది అని సూచనప్రాయముగా హెచ్చరిస్తున్నాను

క్రిందటి సమావేశములో గవర్నరు గారి అడ్రస్సులో ఒక విషయముంవ్రాసి వున్నది. కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజిని ప్రభుత్వము తీసుకోడానికి active గా consider చేస్తున్నది అని ఒక పాలసీ నిర్ణయముగా—కేంద్రప్రభుత్వము విద్యా విధానములో ఒక పాలసీ నిర్ణయము తీసుకొన్న తరువాత మన రాష్ట్రములో కూడ గవర్నరుగారి స్పీచ్‌లో అవిషయము చెప్పడము జరిగింది. అది ఏమి జరిగినదో తెలియదు. ఆ కాలేజీని ఎందుకు ప్రభుత్వ పరంచేసుకో లేదో అర్థము కావడములేదు. ఆ కాలేజీని ఆర్థికశాఖామాత్యులు స్వయముగావచ్చి చూశారు. కాలేజీయే కాదు ఆకాలేజీకి అనుబంధముగా వున్న జనరల్ హాస్పిటల్‌కూడ చూశారు, అక్కడ అధ్వాన్నమైన పరిస్థితులున్నవి. దానిని బాగుచేయడానికి ఏవిధమైన సూచనలు నాకు కన్పించలేదు అందువల్ల కాకినాడలోని మెడికల్ కాలేజీని ప్రైవేటు రంగము నుంచి ప్రభుత్వము తీసుకోవాలని కోరుతున్నాను. అక్కడ విపరీతమైన పరిస్థితులున్నవి. తమకు తెలును అధ్యక్షా, కాలేజీ కమిటీలో గాని, తక్కిన విషయాలుగాని చెప్పాలంటే పెద్ద గాథ వుంది. కాబట్టి సూచనప్రాయముగా మనవిచేస్తున్నాను.

Official Language Bill చాల సంతోషము. తెలుగు మీడియమ్‌తో హైదరాబాదులో ఒక కాలేజీని start చేయడానికి ప్రభుత్వము ఏర్పాటుచేసి 50 వేలు రూపాయలు బడ్జెటులో provide చేయడం జరిగింది. తెలుగుభాషను అభివృద్ధి చేయడానికి ఎన్నివిధాల తోడ్పడాలో అన్నివిధాల చేస్తున్నందుకు అభినందిస్తున్నాను. Official Language Bill ని ఈనెల 27 వ తేదీన ప్రవేశ పెట్టబోతున్నారు. కొంతమంది ఆంధ్రదేశములో పెద్ద అలజడిని లేవదీశారు ఉర్దూభాష గురించి. ఎవరో ఒకరు ఒక సర్క్యులర్‌జారీచేస్తూ ఉర్దూభాష the language of oppression అని వ్రాశారు. ఇది చాల హాస్యాస్పదము అయిన విషయము అలా వ్రాయకుండా, కేవలము ఏదో మత విషయాలు రెచ్చగొట్టి ఏదో చేద్దామని ప్రయత్నము చేయవద్దు. ఉర్దూభాషకు కావలసిన స్వేచ్ఛ ఇచ్చినది ప్రభుత్వము రాజ్యాంగ చట్టములోని 14 వ భాషగా పరిగణించినది నాటికి

10 మందిగా వున్న మహమ్మదీయులు వీరి మాతృభాషను రక్షించడానికి మన ప్రభుత్వము కృషిచేసినది. పూర్వము హామీలు ఇచ్చినది తెలుగుతో సమానమైన status ఇవ్వాలనడము అధర్మము. రీజినల్ లాంగ్వేజిగా ఏవిధముగా నిర్ణయించుకొన్నామో ఆవిధంగా రక్షణ ఇవ్వాలని మనవి చేస్తున్నాను కొంతమంది మతోన్మాదులు బాధపడుతున్నారు అందుచేత official languages bill లో రెండు రెండు వాక్యాలు చేర్చి ఉర్దూను రీజనల్ లాంగ్వేజిగా వుంచే విధముగా ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను

గోదావరి బారేజి విషయములో తూర్పు గోదావరి జిల్లా ప్రజలందరము ఆందోళన పడుతున్నాము. ద గ్గగురించి ఏమీ ప్రస్తావన లేకపోవడము చాలువిచారకరము. ఇరిగేషన్ మంత్రిగారు వారి డిమాండులో చెప్పవచ్చు అక్కడి రైతాంగము ముందుకు వచ్చి కావలసిన డబ్బును ముందు ఇస్తామని చెప్పినప్పుడు ఒక నిర్ణయము తీసుకొని బడ్జెటు స్పీచ్‌లో non-plan scheme లోనో లేక plan scheme లోనో ఏదో ఒక విధంగా include చేసి ఒక పాలసీ స్టేటుమెంటు ఇవ్వడము ధర్మమేమో అన్పిస్తోంది.

Steel Plant విషయము మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు మంత్రులు కేంద్ర క్యాబినెట్‌లో వున్నారు సంజీవయ్యగారు ఇండస్ట్రీస్ మినిస్టరుగా వుండడం సంజీవరెడ్డిగారు అక్కడ వుండడము మన అదృష్టము ఈ ఇద్దరు మంత్రులు కలిసి Co-ordinated effort చేసి ఈ steel plant మన రాష్ట్రానికి తీసుకొని వస్తే మనకు సౌభాగ్యము జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి వీరభద్రరావు (రాజమండ్రి) —అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటు నేను బలపరుస్తున్నాను ఈ మూడు రోజుల చర్చలలో ప్రభుత్వ పక్షంవారు, ప్రతిపక్షంవారు అనేక మంచి సూచనలు చేశారు విమర్శలు కూడా చేయబడ్డాయి అధికార పక్షానికి ఏ బాధ్యతలు, హక్కులు వున్నాయో అవి ప్రతి పక్షానికి వున్నాయి వారు చేసే విమర్శ ఒక విధంగా గైడెన్స్‌గా వుంటుంది వారు నిర్మాణాత్మకమైన విమర్శలు చేస్తే ప్రభుత్వ రంగంలో తప్పు లెక్కడున్నవో తెల్సు కోటానికి అవకాశం వుంటుంది. అయితే ఎక్కడో ఒక చిన్న పొరపాటు చూపి మొత్తం ప్రభుత్వం అంతా పొరపాటుగా వుందనటం కూడా మంచిదిగా కన్పించదు అందువల్ల నిర్మాణాత్మకమైన సూచనలు విమర్శలు [illegible] ప్రభుత్వానికి, అధికార పక్షంలో వున్న సభ్యులకు ఈ విషయాలన్నీ చక్కగా [illegible] కోటానికి అవకాశం వుంటుంది నిజంగా చూస్తే ఈ బడ్జెటు నిరుత్సాహంగా కన్పిస్తున్నది. బ్యారేజి [illegible] చి దీనిలో ప్రస్తావించ లేదని ఇప్పుడే ఇస్మాయిల్‌గారు చెప్పారు నా కాన్‌స్టిట్యూఎన్సీకి సంబంధి [illegible] విషయం–రోడ్ కమ్ రైలు బ్రిడ్జి గురించి దానిలో ఏమీ ప్రస్తావించబడలేదు ఈ మధ్య ఒక మంత్రిగారు ఒక రకమైన స్టేటుమెంటు, మరోకమంత్రిగారు మరొక రకమైన స్టేటుమెంటు ఇచ్చారు. అవి కాంట్రడిక్టరిగా వున్నాయి ధవళేశ్వరం బ్యారేజిమీద ఈ రోడ్‌కమ్‌రైల్ బ్రిడ్జి 24 అడుగులు వస్తుంది. to & fro traffic కు బాగుంటుంది అని ఒక మంత్రిగారు చెప్పారు సెపరేట్‌గా కడితే బాగా వుంటుందని మరొకరు చెప్పారు. కామన్ కన్వీనియన్స్ చూసుకొని దానిని కట్టవలసివుంది. అక్కడ బ్యారేజిమీద కడితే 4 మైళ్ళ పొడవున కట్టాలి రాజమండ్రిదగ్గర అయితే $1\frac{3}{4}$ మైళ్ళుచాలు. ఎకానమి దృష్ట్యా రాజమండ్రి దగ్గర అక్కడవున్న రైలు బ్రిడ్జిమీద వేయటం ఉత్తమంగా కన్పిస్తుంది. అంతేగాక రాజమండ్రి జంక్షన్ లాంటిది South India నుండి North India కు వెళ్ళేవారు

highways road రాజమండ్రి మీదుగా పోవాలి రాజమండ్రి business centre. అందుచేత అక్కడ రోడ్డు బ్రిడ్జికట్టటం మంచిది అంతేగాక ఇదివరకటి ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్ళి అప్పటి ప్రధాన మంత్రి స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రిగారిని ఒప్పించి రాజమండ్రి ప్రజల మన్ననలు పొందారు పత్రికలు వారి కృషిని ఎంతో శ్లాఘించాయి ఈ రోజు ఆ నిర్ణయం కాక మరో నిర్ణయం తీసికొంటున్నామంటే ఎటువంటి ఇంప్రెషన్ కల్గుతుందో ఆలోచించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను ఇదివరకు జరిగిన నిర్ణయమే సరైనదని, రాజమండ్రి ఎద్దనే రైల్వే బ్రిడ్జిమీదనే రోడ్డు వేయటం మంచిదని నా అభిప్రాయం అది 18 అడుగులువుంది దానిని సులభంగా 20 అడుగులు చేయవచ్చునని టెక్నికల్ పీపుల్ చెబుతున్నారు 20 అడుగులు కాకపోయినా 18 అడుగులు అయినా సరిపోతుంది లారీలకు మాత్రం to and fro traffic కు సరిపోక పోయినా alternative గా ఉపయోగించవచ్చు మిగిలిన traffic కు to and fro బాగా వుంటుంది కనుక అక్కడే నిర్మించాలని అభిప్రాయ పడుతున్నాను

ఇక, ఈ నాడు అందరినీ వేధిస్తున్న సమస్య ఆహార సమస్య క్షామ నివారణకు ఇతర దేశాలనుండి ధాన్యం తెప్పించు కొంటున్నామనేది ప్రతివారికి కష్టం కల్గించే విషయం ఇంతవరకు స్వయం సమృద్ధం కాలేక పోయామే అని అనిపిస్తోంది ఎరువులకు సంబంధించి ఇక్కడ ప్రతి రోజు డిస్కషన్ వస్తూనే వుంది అవి నిజంగా రైతులకు అందటం లేదు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏజన్సీల ద్వారా రైతులకు సక్రమంగా అందటం లేదు Black market లో ఎంతకావాలన్నా దొరుకుతున్నది రెగ్యులర్ ప్రొసీజర్‌లో మాత్రం రైతులకు దొరకటం లేదు మెరక ప్రాంతాలు వున్నాయి. అక్కడ వున్న నదీజలాలను ఉపయోగించు కోవటం అనేది మొట్టమొదటి విషయం ట్రేడ్ కండీషన్స్‌లో మన రాష్ట్రాన్ని సేవ్‌చేసింది ఈ మెరక ప్రాంతాలే. నూతులద్వారా, ట్యూబ్‌వెల్స్ ద్వారా ఉత్పత్తి చేయటానికి అవకాశం కల్గింది అందుచేత మెరక ప్రాంతాల్లో ట్యూబ్‌వెల్స్ కొరకు, బోరింగ్‌వెల్స్ కొరకు అప్పులు ఇప్పించి ప్రభుత్వం ఎంకరేజు చేస్తే రాయలసీమలోవున్న కరువు పోతుంది మెరక ప్రాంతాలకు ఎంతో ఉపయోగ పడుతుంది కనుక ప్రభుత్వం వాటికి తగిన ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

ఇక, ఓల్డేజి పెన్షన్ 4 నెలల నుండి ఎవరికీ అందటం లేదు. డిజర్వింగ్ పీపుల్, అన్‌డిజర్వింగ్ పీపుల్ వున్నారని చెప్పారు తొందరగా అన్‌డిజర్వింగ్ పీపుల్‌ను ఎలిమినేట్ చేసి ఏప్రిల్ నెలనుండే వారికి ఆ ఓల్డేజి పెన్షన్ అందేట్లు చూడాలని కోరుతున్నాను. Account చూసిన తరువాత నాలుగు నెలలకు ఇవ్వవచ్చును ముందు నెలనెలకు ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఇక ఎన్ జి వోల సమస్య. అధిక ధరల దృష్ట్యా వారికి వచ్చే జీతం సరిపోదు. ప్రక్క రాష్ట్రాలతో కేంద్రంతో పోలిస్తే మన వారికి కొంచెం కష్టం కలుగుతుంది. వారికి ఎక్కువగా వుండటం చేత మనవారు బాధ పడటం జరుగుతుంది ముఖ్యమంత్రిగారు దాని గురించి ఆలోచించి ప్రస్తుతం కొంత relief కల్గించి కొంతకాలం తరువాత రిసోర్సెస్ పూల్‌చేసి రెండోసారి కూడా satisfy చేయాలని కోరుతున్నాను.

బంజరుభూముల విషయంవుంది ఈ మధ్య రిటైర్ అయిన మిలటరీ పీపుల్‌ను కల్సుకోవటం జరిగింది. వారెంతో నిరుత్సాహంగా, నిస్పృహతో వున్నారు. మిలటరీ వారిని దృష్టిలో పెట్టుకో

లేదన్నట్లుగా వారు మాట్లాడుతున్నారు వారు ఎన్నయి చేసినప్పటికీ ఎవరూ సమాధానం ఇవ్వటం లేదని, ఎక్కడా పట్టాలు ఇవ్వటం లేదని చెప్పటం జరిగింది అందుచేత దేశరక్షణకు ప్రాణాలర్పించటానికి సిద్ధపడిన వారికి త్వరలోనే బంజరు భూములిచ్చి వారికి ఉపాధి కల్పిస్తారని ఆశిస్తున్నాను ఈ మధ్య మునిసిపల్ ఎన్నికలు postpone చేశారు వారు కట్టిన deposits ఇంతవరకు return చేయలేదు 1967 వరకు postpone చేశారు ఆ deposits త్వరలోనే ఇప్పించాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను

శ్రీ మహమద్ తహసిల్ (భద్రాచలం) —అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారి బడ్జెటు ప్రసంగంలో కోర్టుల పునర్నిర్మాణం గురించి ప్రస్తావించారు దానిలో east Godavari లో వున్నట్లు వ్రాశారు అయితే 4 సంవత్సరాల క్రితం east Godavari నుండి భద్రాచలం ఏజన్సీని కంభం జిల్లాకు మార్చారు ఇప్పుడది కంభం జిల్లాలో వుండటంవల్ల అక్కడ తెలంగాణాలో వున్న మోస్తరుగా కోర్టులు లేకుండా అక్కడి రెవెన్యూ అధికారులే కోర్టు పరిపాలన చూడటం, సివిల్ క్రిమినల్ అధికారాలన్నీ తహసీల్దారు, R.D O లకి ఇవ్వటం జరిగింది దాని మూలంగా అక్కడి ప్రజలు అనేక బాధలకు గురికావటం జరుగుతున్నది తూర్పు గోదావరి నుండి తీసేసిన ఈ ఏజన్సీ ప్రాంతానికి ఈ కోర్టుల పునర్వ్యవస్థీకరణ apply అవుతుందా లేదా అనేది మంత్రిగారు వివరించాల్సిన అవసరంవుంది అలా చేయకపోతే అక్కడి ప్రజలకు అన్యాయం జరిగినట్లు అవుతుంది. అక్కడి రెవిన్యూ అధికారుల చేతుల్లో ఆ ప్రజల ప్రాణాలు వున్నాయి రోజు ఏదో కోర్టుకు పోవాలంటే ఏ మంత్రో, అధికారో రావటం, అక్కడి కోర్టులు వాయిదా పడటం వల్ల విచారణ జరగటంలో చాలా ఆలస్యం అవుతున్నది

ఈవిచారణలు జరగడం ఆలస్యం కావడమేకాదు ఇప్పుడు ఉన్నటువంటి R D O. గారి పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది అలాలేదు, ఒక ఆర్డరు లేదు తన ఇష్టానుసారంగా ప్రవర్తించడం జరుగుతోంది తనకు అనుకూలంగాలేని వకీళ్ళదగ్గర ఉన్న కేసులను కొట్టివేయడం జరుగుతోంది ఆయనకు అనుకూలంగాఉన్న వకీళ్ళ దగ్గరకు వెళ్ళమని చెబుతున్నాడు మాకు ఇష్టంలేకపోయినా ఆటువంటి ప్లీడర్ల దగ్గరకు పోతున్నాము అలా చేయకపోతే మాకేసులు పోతున్నాయి మేము అప్పీల్సుకు పోతే మాకు న్యాయం జరుగుతోంది ఒకవేళ మరల క్రిందికోర్టుకు పంపి విచారణ చేయమంటే, మాకు న్యాయం జరుగదు ఆ R D O. గార్ని ట్రాన్సఫరు చేయడం జరిగింది. కాని ఆ transfer ఎందువలనో రద్దుచేయడం జరిగింది ఆయన T A పేరుతో పదివేల రూపాయల సొమ్ము కాజేశాడు ఇటువంటివి ఎన్నో కేసులు ఆయనపైన ఉన్నాయి ఈ ఆఫీసరంటే ఒక్క కమ్యూనిస్టుపార్టీకేకాదు, కాంగ్రెస్‌వారికి, ఇంకా అనేకమందికి వ్యతిరేకత ఉంది ఆయనకు అనుకూలంగా ఉన్న ప్లీడర్ల చేతులలోఉన్న కేసులు నెగ్గుతున్నాయి పైగా ఆయన ప్రవర్తన సరిగాలేదు. త్రాగుడు ఉంది అనేక విధాలైన దురలవాటు ఉన్నాయి. అందుచేత మాకోర్టులను కూడ పునర్నిర్మాణము చేస్తారని కోరుతున్నామ

మా తాలూకా తూర్పుగోదావరి జిల్లాలో ఉన్నప్పుడు ఆహార పరిస్థితి మెరుగుగా ఉండేది. కారణం ఆజిల్లా స్వయంపోషకమైంది ఇప్పుడు ఖమ్మం జిల్లాలో చేరడంతో ఆహార పరిస్థితిచాలా క్లిష్టముగా ఉంటోంది. కిలోబియ్యం ఒకరూపాయి పావలా అయినా దొరకడంలేదు. అక్కడ Tribal

Finance Corporation అనేవి పెట్టారు. Tribal people నుండి చింతపండు వగైరా వస్తువులు సరసమైన రేటుకు వారు కొనాలి. కాని వారికి చాల తక్కువరేట్లు ఇస్తున్నారు కిలో చింతపండు బయట రూపాయి అరవై పైసలు ఉంటె, వారికి అరవై పైసలు మాత్రమే ఇస్తున్నారు. ఏప్రాంతంలో సంతలు ఉన్నాయో, ఆ ప్రాంతానికి వారి సరకులు పంపి మంచి ధరలు వచ్చేటట్లు చూడాలి. వారికి కావలసిన బియ్యం మొదలైన సరకులు, సరసమైన ధరలకు అందజేయాలి.

మాగూరు తాలూకాలో ఇంకా ఎస్టేట్లు ఉన్నాయి ఆ ఎస్టేట్లను రద్దుచేయలేదు. పది సంవత్సరాల క్రితం ఆ ఎస్టేట్లను రద్దుచేయాలని రాష్ట్రపతికి మెమోరాండం పంపించాం. ఇంతవరకు ఏమి జరిగిందో తెలియదు ఆ విషయంలో మన ప్రభుత్వం ఇంతవరకు ఏమి చేసింది ? ఆవిషయంలో ఇప్పటికైన శ్రద్ధవహించి, వాటి రద్దు విషయంలో తగినశ్రద్ధ వహిస్తారని కోరుతున్నాను. లోయరు శీలేరు ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నది. ఆ సందర్భంలో శబరి నదిపై వంతెన ఆపు చేశారని తెలుస్తున్నది మంత్రిగారు లేదని తల ఊపుతున్నారు సంతోషం

మధ్య నిషేధం గురించి మంత్రిగారిదృష్టికి తెస్తాను మాప్రాంతములో మద్యం దొరకదు. కాని మాకు నాలుగుమైళ్ళ దూరంలో బోర్డర్సులో మద్యం దొరకుతుంది. మాకు ఈవిషయంలో చాల ఇబ్బందిగా ఉంటోంది. మా జిల్లాలో అన్ని ప్రాంతాల్లో దొరకుతోంది. మాబోర్డరుగాఉన్న మధ్యప్రదేశ్‌లో దొరకుతోంది. ఇక దొంగసారాయి దుకాణాలు మాప్రాంతంలో చాలా విపరీతంగా పెరిగిపోయాయి. ప్రభుత్వంకు సేల్సుపెట్టినట్లయితే ఎంతో ఆర్థికంగా కలిసివస్తుంది. మా ఘాట్ ప్రక్కనే ఒక దుకాణం పెట్టారు. ఆఫీసర్లకు చెప్పినా వారు ఏమీ చేయకలేక పోయారు. నేనే వాళ్ళను బతిమాలాడి, మా ఇంటిదగ్గరనుంచి తీయించి, అవతలకు పెట్టించాను. ఈసభలో ఇదివరలో నాప్రశ్నకు సమాధానం యిస్తూ "అక్కడ మద్యం దొరకడంలేదని" చెప్పారు. ఉద్యోగస్తులు చేప్పేమాటలకే విలువ ఇస్తున్నారు. అందుచేత ఏజన్సీ ప్రాంతంలో మద్య నిషేధాన్ని తొలగించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటావు (పొన్నూరు) — అధ్యక్షా, ఆర్థికశాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్టును బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. ఈ బడ్జెట్టు కొంత మిగులుతో కనబడినప్పటికి, న్యాయంగా తరుగు బడ్జెట్టు అనేచెప్పుకోవాలి. N.G O ల సమస్య మనకు ముఖ్యమైన సమస్య. ఆసమస్య పరిష్కారం చేయాలని చెప్పారు గాని, ఎట్లా చేస్తారో చెప్పలేదు N.G.O. ల సమస్య పరిష్కారంచేస్తే కొంత ఖర్చు అవుతుంది. ఆఖర్చుతో తరుగు బడ్జెట్టు అవుతుంది. N.G.O. ల సమస్య గురించి మిత్రులంతా చెప్పారు. ప్రక్కరాష్ట్రాలలో ఉన్న D.A. లను ఇవ్వాలని కోరుతున్నారు. అందుచేత తక్కువ జీతాలువచ్చే N.G.O. ల విషయమై ముందుగా శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. 48 రూపాయలు జీతంవచ్చే ఉద్యోగులు ఉన్నారు. వారికి అవసరం అయితే 100% add చేసి అయినా, తప్పకుండా కనీసం జీతం వందరూపాయలు ఇవ్వాలని కోరుతున్నాను కంటింజెంటువర్కరుకు 48 రూపాయలు ఇస్తున్నారు. ఇటువంటి ఉద్యోగులకు ముందు ఇవ్వాలని కోరుతున్నాను.

మంత్రిగారు ఈసంవత్సరం బడ్జెటులో న్యాయంగా రూ. 125 కోట్లు ఖర్చు పెట్టాలను కున్న, అనేక కారణాలవల్ల చాలా తక్కువ amount ఖర్చు పెట్టవలసిన అవసరం కలిగిందని చెప్పారు.

దానిలో ముఖ్యం అయినవి diesels. రెండవది ఆహార పదార్థాల కొరతవల్ల మనం Central Governmet import చేసుకోవలసిన అవసరం కలిగి దానికోసం ఖర్చు పెట్టడంకూడా కారణం మన ఆంధ్రదేశం, భారతదేశంలో ధాన్యాగారం అని చెప్పబడేదేశం. గత 10, 15 సంవత్సరాలుగా జాగ్రత్తగా పనులు చేసుకుంటే ఈ లోటు తీరి వుండేది వరదల మూలంగా ఒక్క గుంటూరు జిల్లాలోనే ప్రతి సంవత్సరం సుమారు, అధికారుల అంచనాల ప్రకారమే, 64,65 వేల ఎకరాలు ముంపుకావడం జరుగుతోంది. కాని ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకొలేకపోయింది కాకాని వెంకటరత్నంగారు, వరదల నివారణకోసం ఈ నాలుగవ పంచవర్ష ప్రణాళికలో మిత్రా కమిటీ, కొంత డబ్బు ఖర్చు పెట్టవలసిన అవసరం సూచించినప్పటికి ఈ budget లో అది లేకపోవడం దురదృష్టకరం రైతులకు కావలసిన నీరును మీరు projects కు సరిగా నిర్మించడంద్వారాగాని, లేక భూమి అడుగునవున్న నీరును పైకి తీసిగాని చేసివుంటే తప్పకుండా ఆంధ్రదేశం భారతదేశంలో లోటును పూర్తిచేసేది అనడంలో సందేహంలేదు అంతేకాదు రైతులను, ఎరువులకు సకాలములో సరియైన ధరలకు ఇస్తే, హెచ్చుగాపంట పండించడానికి రైతులు ఉత్సాహంగా పూనుకునేవారు అనడంలో సందేహంలేదు న్యాయంగా, ఇప్పుడు వున్న imports వల్లగాని, productivity వల్లగాని కావలసినంత ఎరువులు, సక్రమంగా పంచడంలేదు ఈమధ్య గుంటూరు జిల్లాలో రామచంద్రారెడ్డిగారు జిల్లా పరిషత్తు meetingలో address చేస్తు హెచ్చుపంట పండించడానికి రైతులకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు ఆసందర్భంలో All Party సంఘాన్ని వేశారు అది జిల్లా తిరిగి ఒక report ఇచ్చింది దాదాపు అవి societies black market చేసి హెచ్చు ధరలకు అమ్మాయని ఆ enquiry లో తేలింది ఇది అతిశయోక్తికాదు దానిని దాదాపు అందరు accept చేశారు. ఈ All Party Committee లో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, M.Ps. కమ్యూనిస్టువాళ్ళు వున్నారు. అందరు కలసి తిరిగి చేసినదాంట్లో తేలిన విషయం ఇది దానిని ఆపడంకోసం తగిన చర్యలు తీసుకొనవలసిందని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఎంతవరకు చర్యతీసు కున్నారో తెలియదు. అంతేకాదు అధ్యక్షా, ఈ ఎరువులపంపకంలో price fixation Central Government చేస్తున్నది. Central Fertiliser pool అని ఒకటి వున్నది దానిని మన Director of Agriculture District Collector District Agriculture Officer కలసి పంపకంచేసే విధానం వుంది District Marketing Society కూడా wholesaler గా act చేస్తున్నది కాని ఎరువులు రైతులకు కావలసిన ధరలకు దొరకడం లేదు. ధరలలో తేడాలు హెచ్చుగా వున్నాయి కొలతలు లేనేలేవు, అసలు ship దగ్గరనుంచి wholesaler కు పోయిన తరువాత ఎక్కడా కొలతలేదు రైతుకు కొలతలేకుండా ఇవ్వడం జరుగుతోంది ఏ బస్తాలో ఎంత తరుగువుందో తెలియదు ఎవరు కాజేస్తారో తెలియదు. ప్రతిచోట కొలతలకు కావలసిన instruments పెడితే ఈ చిక్కు తొలగిపోతుంది.

అంతేకాదు అధ్యక్షా, మనరాష్ట్రంలో మనకు ధాన్యాన్ని బియ్యంగా మార్చడానికి అద్దెమిలు కొన్ని వున్నాయి. వాటిల్లో huller mills అని, sheller mills అని వున్నాయి. ఈ huller mills లో నూటికి 61 percent production వస్తే, sheller mills లో 75 percent వస్తుంది. 10 సంవత్సరాలనుంచి huller mills ను, sheller mills గా మార్చడానికి ప్రోత్సాహం ఇస్తూవచ్చారు ఈనాడు sheller mills పోయి, huller

mills గా మారిపోయే పరిస్థితి ప్రభుత్వ orders వల్ల జరుగుతోంది ఈరాష్ట్రంలో 3 వేల మిల్లులు వున్నాయి వాటిల్లో రోజుకు 60 వేల బస్తాలు నష్టం ఏర్పడులోంది. అందువల్ల ఈ విషయాన్ని ఆలోచించాలి గ్రామాలలోవుండే రైతులకు, కూలీలకు, ఇతర ప్రజలకు తమ ఆహార అవసరాలకోసం ఒక బస్తా, ½ బస్తాకు మార్పు కొనడంకోసం ఈ sheller mills ను ఉపయోగించడానికి permission ఇవ్వవలసిన అవసరంవుంది ఈ విషయంకూడా ఆలోచించాలని మనవి చేస్తున్నాను

కొత్తగా Co-operative mills ను స్థాపిస్తున్నారు దాంట్లో కొన్ని రకాల సంగతులు జరుగుతున్నాయి తెనాలి తాలూకాలో కొల్లూరు area లో Co-operative mill కావాలనివుంది అక్కడ విస్తారమైన స్థలంవుంది వేమూరులో ఇదివరకే private mill వుంటే, అక్కడ ఈ మిల్లును పెడుతున్నారు ఇది న్యాయంగా అంగీకరించవలసిన విషయం కాకపోయినా Co-operative Registrar వద్ద ప్రత్యేక అనుమతి పొందారనికూడా తెలుస్తున్నది. ఏకారణాలచేత ఇచ్చారు అన్న విషయం అనూహ్యంగావుంది దానిని సరిచేయాలని కోరుతున్నాను ఏప్రాంతానికి ఆప్రాంతంలో ఒక Co-operative mill పెట్టి అక్కడవుండే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకొనడానికి సరియైన వసతులు కల్పించాలని అసలు ఉద్దేశ్యమైతే తీసుకుపోయి ఇంకోచోట కట్టడం జరుగుతున్నది అంతేకాదు అధ్యక్షా, ఈజిల్లా Co-operative Central Bank వుంది. దానిలో మనం ఇప్పుడు చేసిన కొత్త చట్టాన్ని బట్టి కొత్తగా సభ్యులను చేర్చడానికి వీలులేదు కాని దురదృష్ట వశాత్తు అక్కడ ఇద్దరు Directors కు రెండు shares వున్నాయి. ఆవిషయం కనుక ఆలోచిస్తే అసలు వున్న మనుష్యులు ఇద్దరు రెండు shares ఇవ్వడం కొన్ని సంవత్సరాలు అట్లానే పెట్టారు ఈ నలుగురిలో ఇద్దరు directors గా రావడానికి అవకాశంవుంది.

Co-operative Minister గారు దీనిని పరిశీలించి, అటువంటిది తీసివేసి individual share holders లో ఏ ఒక్క share holder ఒక share వున్నప్పటికి పోటీచేయడానికి వుండే పద్ధతిలో వుండాలి అట్లా లేనివాడు నలుగురు members లో ఇద్దరు directors కు seats ఇచ్చే పద్ధతి ఎక్కడిదో అర్థం కాకుండావుంది. అటువంటిది సరిచేయాలని మనవిచేస్తున్నాను

మనం ప్రజాస్వామ్య రాజ్యం అని చెబుతున్నాము. ప్రజాస్వామ్య పరిపాలనలో ప్రజలహక్కులను కాపాడవలసిన అవసరం ఎంత అయినావుంది చెన్నారెడ్డిగారు పంచాయితీ రాజ్య మంత్రిగా వున్నప్పుడు 500 మంది వున్న ప్రతి గ్రామానికి పంచాయితీ ఇస్తామన్నారు. కాని దురదృష్టవశాత్తు అది అమలు జరుగలేదు దానిని అమలు జరపడానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను ఈ పంచాయితీ రాజ్యంలో no confidence పెట్టడానికి majority వుండాలని చట్టంలో మార్పు తీసుకువస్తే బాగుంటుంది దానివల్ల పరిణామాలు ఎన్నో వస్తున్నాయి. తెనాలి తాలూకాలో ఈమని పంచాయితీసమితి వున్నది దానిలో ఇప్పుడు వున్నటువంటి అధ్యక్షునిమీద విశ్వాసం majority కి లేకపోవడంవల్ల అది stand still కు రావడం, దానికి ప్రభుత్వం supersede కు notice ఇవ్వడం జరిగింది సరిగా నోటీసుకు answer ఇవ్వవలసిన సమయంలో అక్కడి అధ్యక్షుడు రాజీనామా ఇవ్వడం జరిగింది తర్వాత అక్కడ సభ్యులు సమావేశమై supersession

చేయవలసిందిగా తీర్మానం చేయడం జరిగింది కాని ప్రభుత్వం supersede చేయలేదు ఎందుకు చేయలేదో తెలియదు అంతేకాకుండా ఎన్నికలు జరిగే statutory provision వుంది. 8 వారాలలో అధ్యక్షుని ఎన్నిక జరగాలని వుంది అక్కడవున్నటువంటి collector ఆపని చేయవలసివుంటే చేయలేదు 6, 5, వారాలు అయిన తరువాత గవర్నమెంటుకు నేను election జరపాలని వ్రాయడం 9 వారాలు అయిన తరువాత మీరు జరుపుకోవచ్చు అని వ్రాయడం జరిగింది కాని ఈరోజున ఎన్నికలకు orders వచ్చాయి Supersede సంగతి ఏమి అయినదో తెలియదు దానిమీద ప్రజలలో అనుమానం వస్తున్నది President గా ఇంకొకరు ఎన్నిక అయితే ఈ supersede చేసే notice withdraw అయిపోతుంది మరొకరి ఎన్నిక అయితే కాదేమో అనే భయం ఆందోళన, అనుమానానికి తావు లేకుండా పంచాయితీ రాజ్యాన్ని ఎక్కడ అయితే administer చేయదలచుకున్నామో అక్కడ తప్పకుండా ఎటువంటి అనుమానాలకు తావులేకుండా చేయాలని మనవి చేస్తున్నాను అంతేకాదు పంచాయితీలలో ఒకసారి ఒక పార్టీ ఇంకోసారి ఇంకోపార్టీ రావడం జరుగుతోంది. తెనాలి తాలూకా పెదరావూరు పంచాయితీవుంది. 10 సంవత్సరాల నుంచి అబ్రహాం అనే road మేస్త్రీ పనిచేస్తున్నాడు. ఆయనకు ఈ revised scales 1-11-1961 నుంచి revive చేయవలసివున్నా ఇవ్వకుండా వుంటే, అది Collector దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా revised scales ఇవ్వవలసివచ్చింది దాంట్లోకూడా part payment ఇచ్చారని తెలుస్తున్నది అదికూడా అంత డబ్బూ ఇవ్వకుండా సంతకం చేయించుకోవడం లాంటిది ఏదోవుంది దాని సంగతి అట్లా వుంచండి మొత్తంమీద revised scales ఇచ్చిన తరువాతనే ఉద్యోగం తీసివేస్తామని చెప్పి November లో తీర్మానం చేశారు న్యాయంగా పంచాయితీకి ఆహక్కులేదు Collector అనుమతి పొందాలి Permanent establishment లో మార్పుచేయాలంటే District Collector అనుమతి పొందాలి 10 సంవత్సరాల నుంచి వున్న ఉద్యోగిని అక్రమంగా తొలగించడానికి Collector అనుమతించినట్లుగా తెలుస్తున్నది. 1-3-1966 నుంచి ఈ ఉద్యోగం పోతుందని చెప్పడం జరిగింది. ఆ ఉద్యోగికి explanation కు కూడా అవకాశం లేకుండా చేశారు. 10 సంవత్సరాలనుంచి పనిచేస్తున్న వారికి కనీసం కొంత కాలమైనా pension ఇస్తారు. కొద్ది సంవత్సరాలు పనిచేసిన 3 నుంచి 4 మాసాలదాకా bonus దొరుకుతుంది ఈ పంచాయితీ సమితిలో అసలు ఏమీలేకుండా చేయడం జరుగుతోంది. అసలు Collector permission తీసుకుని notice ఇవ్వాలి కాని పంచాయితీ ఒక తీర్మానం చేసింది. 1-3-1966 నుంచి ఉద్యోగి మాకు అక్కరలేదని చెప్పడంలో సబబుగాని, పద్ధతిగాని కాదు కనుక అటువంటి అక్రమాలు జరగకుండా చూడవలసిందిగా మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా మనం డెమోక్రసీ కాపాడుకోవాలన్నప్పుడు, దానికోసం కొంత ఓర్పుతో మనం పనిచేసుకోవలసివుంటుంది. Municipal Administration లో Municipalities Act చేసేటప్పుడు మనం కనీసం కౌన్సిలర్లనైనా extend చేసివున్నట్లయితే, ఈ special officers ను ఆరోజున వేయకుండా వుండివున్నట్లైతే ఇంతకాలం ఈ special officers regime లో వుండవలసిన అవసరం లేకుండా వుండేది కాని ఆగమనం ఆనాడు లేకుండా పోయింది. ఆరోజు జరిగిన చర్చలలో M.L.A. లు అందరూకూడా మున్సిపల్ కౌన్సిలరుగానూ, మునిసిపల్ ఛైర్మన్లుగానూ పోటీ చేయడానికి వీలుంటుందనే వాతావరణం వుండి

పోయింది ఈరోజున M.L.A లు వోటే చేయవచ్చునా చేయకూడదా అనే అనుమానం ఆ డిపార్టు మెంటుకే వచ్చి పడింది ఇది కోర్టులవరకూ పోవడం కూడా జరుగుతున్నది అటువంటిదేమీ లేకుండా చేయాలని నేను కోరుతున్నాను యూనివర్సిటీ Act కూడా మనం పాస్ చేసుకున్నాం మనం pass చేసు కున్నా Act లో ఒక సందేహం కలుగుతోంది అసలు Senate Vice-Chancellor ను ఎన్నుకోవడానికి తగిన body ఔనా, కాదా, అనే అనుమానంకూడా కలుగుతోంది Democracy ని preach చేసే మనం, చదువుకున్న వాళ్ల Graduates election ద్వారా సరైనటువంటి వైస్ చాన్సలర్‌ను ఎన్నుకునే తాహతు వారికి లేదా అని కాని, లేక Democracy partial గా తప్ప complete గా success కాదు అనే అనుమానం గాని మనం సృష్టించినట్లయితే అది దేశానికి మంచిదికాదు అందువల్ల మనం డెమోక్రసీని రక్షించుకోవడానికి కొన్ని కష్టాలువచ్చినా ఓర్పుగా వ్యవహరించుకోవాలని మనవి చేస్తున్నాను. Administrative Committee ని కూడా తొందరలో అమలు జరపాలని కోరుతూ, ప్రస్తుత పరిపాలనలోవున్న దోషాలను, లోటును సర్దుబాటు చేయడానికి కృషి చేయాలని కోరుతు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఏ. కమలాదేవి ( ఆలేరు ) —అధ్యక్షా, ఇది point of information యో, లేక, point of order యో నాకు తెలీదు గాని Cabinet Minister లేకుండా House నడువ వచ్చునా? ఎందుకంటే రెండురోజులు క్రితమే పార్లమెంటులో Cabinet Minister లేకుండా నడువకూడదని ఒక రూలింగు ఇచ్చినట్లు కూడా పేపర్లో చూశాం.

మిస్టర్ చైర్‌మన్ —దీని విషయమై మంత్రిగారు ఏమైనా చెబుతారా ?

శ్రీ పి. వి నరసింహారావు —ఇక్కడైతే యిట్లా నడుపు కుంటున్నాం, ఇంతవరకూ ఎటువంటి objection raise కాలేదు అక్కడైతే చాలాసార్లు raise చేయడం జరిగింది; మళ్ళీ చాలాసార్లు లేకపోవడంకూడా జరిగిందనుకోండి ఇక్కడ మటుకు ఇదే మొదటిసారి. If they think that they should insist on it naturally you can give a ruling, Sir.

శ్రీ బి ధర్మబిక్షం (నల్గొండ ) —పార్లమెంటులో adjourn చేయడంకూడా జరిగింది. Cabinet Minister లేనందుకు. అటువంటప్పుడు insist చేయడం మనవిచేయడం ఏమిటి ?

శ్రీ ఏ సర్వేశ్వరరావు .—ఒకవేళ మన Cabinet మంత్రులకు ఏమైనా పని వున్నట్లయితే ఒక message ద్వారా ఈమంత్రిగారిని Cabinet rank లోకి మార్చినట్లు తెలియ జేసినా మనం accept చేయడానికి అవకాశం వుంటుంది. అట్లా చేసే ఏర్పాటైనా కనీసంచేయండి.

*Sri Ramachandra Rao Deshpande*—As it is just now said, so far we do not come across such an incident, that cannot be a precedent because it is a matter which requires . . ... ...

*Sri P V. Narasimha Rao*—Now there is no precedent.

*Mr Chairman* —Any way the spirit of the objection would be considered I think, if that is considered, there would be problems Similar cases might arise in future. For that the objection should be considered

శ్రీ జి వెంకటేశ్వర్లు (జగ్గయ్యపేట) —అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. నా నియోజకవర్గం జగ్గయ్యపేటలో మునిసిఫ్ మేజిస్ట్రేటు కోర్టు స్థాపిస్తామని పేపర్లో చూపినాం పోతే నిన్న జగ్గయ్యపేటనుంచి నాకు Telephone వచ్చింది ఇంత వరకూ ఆ ఏర్పాటులేమీ జరగడంలేదని నాకు చెప్పినారు. ఇప్పుడు 'లా' మినిస్టరుగారుకూడా ఇక్కడే వున్నారు జగ్గయ్యపేట చాలా గ్రామాలకు అందు బాటులోవున్న Headquarters కనుక అక్కడ కోర్టు స్థాపించే ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దాదాపు రెండు, మూడు సంవత్సరాలనుంచి నేను నా నియోజక వర్గమైన అనాసాగరం నుండి పెనుగంచిప్రోలు, వయా శనగపాడు వెంకటాపురం, కొళ్ళికళ్ల సుబ్బాయిగూడెం ఎలమంచిప్రోలు రోడ్డు వేయవలసిందిగా కోరుతున్నాను లక్షా యాభై వేలు ఎస్టిమేటువేసి, జిల్లా పరిషత్తుచే recommend చేయబడి మన ప్రభుత్వ లెవెల్‌వరకూ వచ్చింది ఆరోడ్డును వెంటనే పూర్తిచేయవలసిందిగా కోరుతున్నాను వెంకటాపురం పంపింగు స్కీము దాదాపు రెండు లక్షల రూపాయల ఎస్టిమేటుతో ప్రభుత్వ లెవెల్‌కు వచ్చింది అది పూర్తి అయితే దాదాపు ఏడువందల ఎకరాలు సాగు కావడానికి వీలున్నదని ప్రభుత్వ అంచనా. అది ఈ సంవత్సరమే పూర్తిచేసే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను కరికుక్కబంధం అనే ఒక బంధంవుంది. దానిక్రింద నాలుగువందల ఎకరాలు సాగు కావలసివుంది నీరు సక్రమంగా అందక అక్కడి రైతులు చాలా ఇబ్బందిపడుతున్నారు దాని లెవెల్ పెంచవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపుకున్నారు దాని లెవెల్ పెంచడానికి అంగీకరించి 58 వేల రూపాయలతో ఎస్టిమేటుకూడా వేశారు మూడు సంవత్సరాలు పైగా అవుతున్నా ఇంతవరకూ అది అమలుకు రాలేదు అది వెంటనే అమలుకువచ్చేట్లు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

ఇక N.G.O. ల సమస్య చాలా గడ్డుసమస్యగావుంది ధరలు విపరీతంగా పెరిగిపోవడంవల్ల వారు చాలా యిబ్బంది పడుతున్నారు. వారికి కరువుభత్యం పెంచే ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

బస్సు జాతీయం గురించి నిన్న శ్రీ కాకాని వెంకటరత్నంగారు మాట్లాడారు ఈబస్సులను జాతీయం చేయడంవల్ల స్వర్గం వస్తుందని శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పినట్లు నిన్న వారు మాట్లాడడం జరిగింది. సంజీవరెడ్డిగారు చెప్పిన మాటల్లో ఏమాత్రం తేడాలేదు. బస్సులు జాతీయం అయిన దగ్గరనుంచి మనం స్వర్గం అనుభవిస్తున్నాం అంటే అందులో సందేహం ఏమీలేదు ఈరోజు కాకినాడ, భీమవరం, నర్సాపురం, బందరు, తెనాలి, విజయవాడలనుండి హైదరాబాదుకు ఎక్స్‌ప్రెస్సు బస్సులు, డీలక్సు బస్సులు బ్రహ్మాండంగా చాలా సౌకర్యవంతంగా నడుస్తున్నాయి. ఏవైనా చిన్నచిన్న లోట్లువుండి, ప్రజలకు కొంత అసౌకర్యంగా వుంటే వుండవచ్చు. అంతమాత్రం చేత ఇదివరకు అనడానికి వీలులేదు. ప్రయివేటు బస్సులో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అవి ఎంతో రద్దీగా వుంటున్నాయి. డీలక్సుబస్సులో ప్రయాణం చేస్తే బట్టలు మాసిపోతున్నాయనీ, పొగ ఎక్కువగా వుంటోందని

చెబుతున్నారు. ఏదైనా ఒక బస్సు అట్లావుంటే వుండవచ్చు కాని మొత్తం మీద అవి చాలా సౌకర్యంగా వున్నాయి. R.T.C. లో corruption వుంటోందని చెప్పారు ఆ corruption అనేది ఏదో కొద్దో గొప్పో ఇది వరకు వుండే వుంటే వుండవచ్చు కాని ఇప్పుడు అది చాలావరకూ సమసి పోయింది శ్రీ వి.బి. రాజుగారు చైర్మన్‌గావచ్చిన తరువాత corruption తగ్గించడం, బస్సులు ఎక్కువ చేయడం, వాటిని సౌకర్యవంతంగా నడిపించడం జరుగుతోంది వారి దగ్గరకు interview కు వెడితే interview దొరకడంలేదని అన్నారు కాని నేను interview కు వెళ్లినప్పుడు వెంటనే interview దొరికింది వారు ఎంతో మర్యాదగా మాట్లాడినారు శ్రీవి బి.రాజుగారు R.T C. విషయంలో చాలా గట్టికృషి చేస్తున్నారనే నమ్మకం నాకు కుదిరింది శ్రీ సంజీవరెడ్డి ఎప్పుడూ ప్రజలకు అనుకూలమైన ప్లానే వేస్తారు తప్ప ప్రజలకు వ్యతిరేకమైన plan ఎప్పుడూ వేయరు. ఏమైనా కొన్ని ఇబ్బందులు వుంటే అవి సరిదిద్దుకోవచ్చు అంతే కాని ఆ R T. C. పరకానికి పోతున్నదని అనడం భావ్యంకాదు

ఇక పోతే నానియోజకవర్గంలో గత సంవత్సరం దాదాపు 70 వేల రూపాయలు పెనాల్టీలు విధించారు—ఆరవ నెంబరు క్రింద మచ్చింతల, అవిగిళ్లపాడు, గుమ్మడి జర్రు, కొబ్బాయిగూడెం, మాగల్లు, శనగపాడు, గ్రామాల గురించి నేను జిల్లా కలెక్టరు గారి దగ్గరకు రాయబారం వెళ్లినాను. పదిరెట్లు వేసిన పెనాల్టీని 9 రెట్లకు తగ్గించడం కలెక్టరు గారిద్వారా జరిగిపోయింది .ఇంకో రెట్టింపు పెనాల్టీ కలెక్టరుగారు నిలిపారు ఆ ఒక రేట్లు పెనాల్టీకూడ కట్టలేక రైతులు చాలా కష్టాలుపడు తున్నారు. కాబట్టి ఒకరెట్టు పెనాల్టీకూడ తగ్గించవలసిందిగా రెవిన్యూ మంత్రిగారికి M.L.A. గా నేను appeal చేసుకున్నాను దానిమీద ఇంతవరకు ఎటువంటి రిప్లై రాలేదు వెంటనే ఒకరెట్టు పెనాల్టీకూడా తగ్గించాలని ప్రభుత్వంవారిని మీద్వారా కోరుతున్నాను.

సబ్సిడీ బావుల విషయంలో హరిజనులకు, గిరిజనులకూ సబ్సిడీ బావులు ఇచ్చి సంవత్సరానికి మూడు పంటలు పండించే అవకాశం కలిగిస్తే తప్ప వారికి తిండి వుండదు కాబట్టి అలా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

ఇక పంచాయితీ ఎన్నికల విషయంలో షెడ్యూల్డు ట్రైబు ఓటర్లు 50 మంది వున్నా, నూరుమంది జనాభావున్నా ఒక రిజర్వేషను ఇప్పించాలని ఇదివరకు మన ఆర్థికమంత్రిగారు పంచాయతీ రాజ్ మంత్రిగా వుండగా కోరివున్నాను. షెడ్యూల్డు కాస్టుకంటే, షెడ్యూల్డు ట్రైబ్సు ఎక్కువవున్నచోట మాత్రం కేటాయించారు scheduled caste కంటే scheduled tribes వారు ఎక్కువ వుండడం మాటికి ఒకటో అరో తప్ప అన్ని పంచాయితీలలోనూ వుండరు. కాబట్టి నూరు మంది జనాభా షెడ్యూల్డు కాస్టు వున్న గ్రామాలలోనూ, 50 మంది షెడ్యూల్డు ట్రైబ్సు ఓటర్లువున్న గ్రామాల్లోనూ ఒక రిజర్వేషను వుంచవలసిందిగా కోరుతున్నాను.

ఇక old age పెన్షను గురించి old age లో వున్న పేదవారు నానా ఇబ్బందులు పడుతున్నారు. 60 సంవత్సరాలు దాటిన వాళ్లకు old age పెన్షను ఇచ్చి రెండు మాసాలు గడిచిన తరువాత అది ఆపుచేసేసరికి వాళ్లు చాలా బాధపడిపోయారు. వారికి వెంటనే ఆడబ్బు మంజూరుచేయవలసినదిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కోర్టులో కాపీయిస్టులు వుంటారు వారి పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది. వాళ్లకు నెలకు ముప్పై నలభై రూపాయిలకంటే ఎక్కువ ఆదాయం వుండదు ఆ మొత్తంతో వారు కుటుంబం గడుపు కోవడం ఎంతో కష్టంగా వుంటుంది ఇది చాలా ముఖ్యమైన విషయంగా భావించి వారికి జీతాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను వారి సంఖ్యకూడా చాలా తక్కువ గనుక ఖర్చుకూడ ఎక్కువగా వుండదు కనుక వారి విషయమై ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాము.

షెడ్యూలు ట్రైబ్సువారి పరిస్థితి చాలా హీనంగావుంది. వారి అభివృద్ధి విషయంలో ప్రభుత్వం బాగా ఆలోచించాలి వారికి తినడానికి తిండి కట్టడానికి బట్ట, వుండడానికి కొంపలేని స్థితిలో వున్నారు. వారి విషయం పరిశీలించేందుకు కమిటీలు కూడా వేశారు లేబరు కమిటీ రిపోర్టువచ్చింది. వాళ్ళ యిళ్ళు కట్టుకోవడానికి జిల్లా మొత్తంమీద 10 కుటుంబాలకు యిస్తే వాళ్ళువెన్ని సంవత్సరాలకు అభివృద్ధి చెందుతారో ఆలోచించండి కృష్ణా జిల్లాలో 500 రూపాయల చొప్పున 10 యిళ్ళకు ఇచ్చారు. ఈ విధంగా 10 యిళ్లకు యిస్తే జిల్లాలో వున్న 17 బ్లాకులకు ఎన్ని వస్తాయో ఆలోచించండి. ఒక్కొక్క బ్లాకులో 50,60 గ్రామాలు వుంటాయి అక్కడ షెడ్యూల్డు ట్రైబ్సువారికి యిళ్ల స్థలాలు యిచ్చి వాళ్లకు సహాయపడాలని కోరుతున్నాను అలాగే హరిజనులకు కూడ యిళ్ల స్కీములు యిస్తారుకాని యిళ్ల స్థలాలు యివ్వడం లేదు వాళ్లకు కూడ యిళ్ల స్థలాలు యిచ్చి సహాయపడాలని కోరుతున్నాను

ఇంకొక విషయం మాత్రం నేను మనవి చేస్తాను మీకు ఆంధ్ర జనత అనే ఒక కాంగ్రెసు పత్రికవుంది ఇదివరకు నేను ఏడు నిముషాలు మాట్లాడితే అందులో రెండు ముక్కలు మాత్రమే పడ్డాయి. మిగతా పేపర్లో కొంచెం matter ఎక్కువే వుంటుంది కాని ఆంధ్రజనతలో మాత్రం చాలా తక్కువగా వుంటుంది మేము మాట్లాడిన ఉపన్యాసాలు విపులంగా వ్రాయాలని మీద్వారా మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ పి. రంగనాయకులు (అద్దంకి):—అధ్యక్షా, 18 సంవత్సరాల కాంగ్రెసు పాలన అనుభవించాం. స్వతంత్రం వస్తే దేశం సస్యశ్యామలంగా, సుభిక్షంగా వుంటుందని ప్రజలు ఆశించారు. కాని జరిగింది ఏమిటి? దేశానికి రైతులు వెన్నెముక అటువంటి రైతులకు ఒక మలేరియా వ్యాధి లాంటిది అంటినది. వారు రోజు రోజుకు క్షీణించి పోతున్నారు అధికాహారోత్పత్తి చేయాలని మనం గంటా పథంగా చెబుతున్నాము ఇక్కడ ఉపన్యాసాలు యిస్తూనే వున్నాము. అధికోత్పత్తికి ముఖ్యంగా కావలసినవి ఎరువులు ఆ ఎరువులు కంట్రోలు రేటు లభించడంలేదు దీనికారణం అవినీతి లంచగొండితనం, బ్లాక్‌మార్కెటింగు ఇది సొసైటీల ద్వారానే జరుగుతున్నాయనడానికి వీలులేదు ఎంతో సరుకు ఈ నాడు బ్లాక్ మార్కెట్టుకు పోతున్నది. ఈ సరుకంతా ఎక్కడి నుంచి వస్తున్నదో తెలియదు. వీటిని అరి కట్టడానికి మన ప్రభుత్వానికి నేత్రాలు లేవా? అంధకారమా? రైతులకు తగినంత ఎరువు సప్లయి చేసి అప్పుడు అధికోత్పత్తి చేయండి అంటే బాగుంటుంది. అలా అడిగే అధికారం ప్రభుత్వానికి తగినంత ఎరువులు రైతులకు సప్లయి చేసిన నాడే వుంటుంది. కనుక ప్రభుత్వం విధానాలలో యంత్రాంగంలో వున్నలోపాలు ఏమిటో ఆలోచించ వలసివుంది. ఎరువులు కంట్రోలు రేటు ప్రకారం 36,37 రుపాయలు అయితే బ్లాకు మార్కెటులో 80,90 రూపాయలువుంది. అంత రేటు పెట్టి రైతు కొనుక్కోవలసి వస్తోంది. కొనుక్కోవడానికి, సరుకు ఎక్కడో గాని దొరుకుతునే

వుంది, కాని కంట్రోలు రేటుకు మాత్రంకాదు నిజంగా రైతులకు ఎరువులు సప్లయిచేయాలనే తలంపే ప్రభుత్వానికి నిండారావుంటే పనులు జరుగకుండా వుంటాయా? కాని అది లేదు. సరుకంతా బ్లాకు మార్కెటుకు పోవడం ప్రభుత్వంలో వున్న కొంతమందికి చాలా యిష్టం.

కంట్రోలు రేటు ప్రకారం ఒక గ్రామానికి 50 వేల రూపాయల సరకు కావలసివుంటే దానికి లక్ష రూపాయలు పెట్టవలసి వస్తోంది. ఆ విధంగా తాలూకా, జిల్లా, రాష్ట్ర స్థాయిలో చూసుకుంటే కోట్లు రూపాయల సరుకు బ్లాకు మార్కెటులోకి పోతున్నది బ్లాకు మార్కెటుదారులకు కావలసింది డబ్బు గణించడం. రైతులుగాని, ప్రజలుగాని, ప్రభుత్వంగాని, ఏమైపోయినా వారికి ఫరవాలేదు—ఇక ప్రభుత్వంలోవున్న వారి ఉద్దేశ్యం ఏమిటంటే, తమకు అవసరం అయినప్పుడల్లా—కాంగ్రెసు పార్టీకిగాని, మరొక దానికిగాని కావలసినంత డబ్బు బ్లాకుమార్కెటు దారులు యిస్తున్నారు కదా అన్నే అభిలాష తప్ప మరొకటి లేదు.

ఈ ప్రభుత్వ విధానం ఏమిటో అర్థంకాకుండ ఉన్నది ఇక సంవత్సరంలోకి వచ్చాయి—ఎలెక్షన్సు. ఇది ఆఖరి సంవత్సరం మళ్లీ పంటలు పండాలి అప్పటికైనా యిది సరిదిద్దుకుంటే మేలేమో అనుకుంటాను రైతాంగం ఈ రోజు మేల్కొనే వున్నారు తాడేపల్లిగూడెంలో ఆంధ్ర రాష్ట్ర రైతు మహాసభ జరిగింది రైతాంగం నుంచి ఆందోళన వచ్చింది ఈ రోజున వెనక ఉన్న కాంగ్రెసు రైతులుగాని, ఇతర పక్షాలతో కూడిన రైతాంగం గాని—అందరి దృష్టిలో ఉన్న భారం అది ఒకవైపు అధికాహారోత్పత్తి కావాలంటున్నారు నిజమే, మన దేశంలో ఆహార కొరత ఉన్నది. అందుకొరకు ఇతర దేశాలనుంచి తెప్పించు కుంటున్నాము—దానివల్ల మనం ఎంతో డబ్బు కోల్పోతున్నాము. ప్రభుత్వం ఎంతో బలహీన పడుతోంది, రైతాంగం బలహీన పడుతోంది ఈ విధానం దేశంలో ప్రజలకే చాల అనర్థదాయకంగా ఉన్నది ఒక ప్రక్క రైతు, బ్లాక్ మార్కెటులో తనకు ఉండే సర్వస్వమూ ఎరువులకు అదనంగా యిచ్చుకొన్న మీదట వ్యవసాయంలో ఈ కూలీలకుకూడ తగినంత రోజు వారీ భత్యం యివ్వాలనే స్థితి కలుగుతోంది దీనికంతటికీ కారణం ఏమిటి? ఆహారోత్పత్తికి ఎంతో భంగం కలుగుతోంది ఇందాక ప్రభుత్వ పక్షాలనుంచి కూడ మాట్లాడారు. ఆ మాటలు యిక్కడ నేను వాడటానికి కూడ ఇష్టంలేదు ఇది తప్పుడు విధానంగా ఉందని అన్నారు. తప్పుడు విధానం అని రైతాంగంలో ఉన్నమాట—ప్రభుత్వం పక్షంలోని వారే అన్నారంటే నాకు ఆశ్చర్యంగా ఉన్నది. నిజమే ఇది సరిహద్దుకోవాలి. కాంగ్రెసు పరిపాలనలో అయినా సక్రమంగా వ్యవహరిస్తే సంతోషిస్తాను మేముకూడ కాంగ్రెసులో ఉన్నాము—ఒకప్పుడు. దరిమెలా ప్రతిపక్షానికి చెందాము, ఆశయాలు ప్రధానం కాని ఆశయాలు ఎలా మారినా ఉంటాను కాంగ్రెసులో. ఉంటేనే ఉపయోగం అనుకోకండి. ఎప్పటికైనా ప్రజలు సరైన తీర్పు యివ్వడానికి సిద్ధపడతారు. లక్షలాది డబ్బు ఖర్చుపెట్టి ఎలెక్షన్సులో వస్తున్నాము గదా అని అనుకొనడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను.

మా నియోజకవర్గంలో బకింక్‌హామ్ కెనాల్—కృష్ణకాలవ ఉన్నది. దాని క్రింద ఎమలేరు ఉన్నది. అక్కడ తిమ్మసముద్రం మొదలు కనపర్తి వరకు కొత్తగా పంటలువేస్తున్నారు, పండుతోంది. పైన ఇంకా కొంత మాగాణి రాబట్టుకొనుటకు తిమ్మసముద్రం గ్రామరైతులు స్వంతంగా ఖర్చుపెట్టుకొని కాలవ త్రవ్వారు మంచిదే. కొన్నివందల ఎకరాలు పండుటకు అవకాశం కలుగుతుంది. దాని ప్రక్క పడమర వైపు సాధారణ రైతాంగం భూములు ఉన్నవి. అక్కడ వరదవచ్చినప్పుడు ఆకాలవ కట్టను ఆనుకొని

నీరు ఎక్కువగా ఉంటుంది అందువల్ల ఆ రైతాంగానికి ఎక్కువ దెబ్బ కాని అది అక్కడ ఇంజనీర్సుకూడ ఆలోచించుటలేదు సైఫన్సుకట్టి ఆనీరు మురుగు కాలవలోకి పంపించకపోతే ఆకాలవకు కూడ భంగం కలుగుతుంది వెనక ఉండే రైతాంగం ఆకాలవ పనల గోత్తారు, నష్టంవస్తుంది అది చూడాలి ఇంకా మాకు అక్కడ ఉన్న కాష్మినేనివారి పాలెంనరసర్ల, వల్లాపల్లి తదితర ప్రాంతాలలో అక్కడ ఉన్న భూములు బావుల నీటితో చేసుకొంటున్నారు కాని కరెంట్‌లేదు కరెంటుకు వారు అప్లయిచేస్తున్నారు. అది తొందరలో సప్లయిచేస్తే దేశానికిగాని, ప్రజలకు గాని, ఆహారోత్పత్తిని పెంచుటకు వీలుంటుంది. తొందరగా ప్రభుత్వ విధానాలలో సమంజసమైన మార్పులు తెచ్చుకోవాలి మానవులు ఎందుకు పుట్టాము అనే స్వభావం తెలుసుకోవాలి. మానవత్వం దొరకడమే ఎక్కువైనటువంటిది. దానిలో మనం అంతరంగికంగా వేరే ఒక అభిప్రాయం పెట్టుకోవలసిన అవసరంలేదు తప్పుడు విధానంలో నడుస్తున్నా మంటే మన హృదయమే మందలించే పరిస్థితి ఉండాలి అది లేకుండ ఎవరో మందలిస్తారనుకొవడం పొరపాటు అందరు సమంజసంగా వచ్చే ఎలెక్షన్సులో ముందడుగు వేయాడానికి అటువంటి అవినీతి మొదలైనవి నిర్మూలించి సమంజసంగా ముందుకు నడుస్తారని విన్నవిస్తున్నాను

శ్రీ జి సూర్యనారాయణ (రామతీర్థం) —అధ్యక్షా, గౌ అర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తున్నాను, మనదేశంలో గత సంవత్సరం వర్షాలులేక అనేక గడ్డు సమస్యలు ఏర్పడిన వాటినన్నిటిని తట్టుకొని ధైర్యంతో సమస్యలు పరిష్కారంచేసి ప్రజానీకానికి తిండిగింజలు అంద జేయడం, కరువు నివారణపనులు మైనర్ ఇరిగేషన్‌లు, తక్షణమే చర్యలు తీసుకొని అమలు జరపడం చేసినందుకు ప్రభుత్వాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. విజయనగరం తాలూకాలో, ఏరియాలో ఈసంవత్సరం గడిగడ్డ స్కీము 14 లక్షలు, పెదకాడ స్కీము 12 లక్షలు, చంపావతి ఆనకట్ట శాంక్షన్ చేశారు డైవర్షన్ రోడ్డునెమర్ల నుంచి రామతీర్థం 1 లక్ష 20 వేలు గ్రాంటు చేశారు దీనివల్ల అక్కడ ఉండే ప్రజానీకానికి కరువు పనులు కల్పించినందుకు మరోకసారి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మనదేశం వ్యవసాయికదేశం కనుక ఇంకా ఎక్కువగా ఇటువంటి స్కీములు ఎన్నైనా అమలు జరపాలి దేశంలో ఇటువంటి గడ్డుసమస్యలు ఎన్నడూ రావడానికి వీలులేకుండ ప్రభుత్వం సర్వ విధాల కృషిచేస్తుందని ఆశిస్తున్నాను పూర్వం వ్యవసాయ బావులు సమితి లెవెల్‌లో ఉండేవి అవి తీసి ఇప్పుడు లేండ్‌మార్ట్‌గేజి బ్యాంకుకు ఇచ్చారు దానివల్ల ఒక్క రైతుకు కూడ సుయ్యి లభించలేదు. తక్షణమే అది నడలించి పూర్వంవలె సమితులద్వారా వ్యవసాయ నూతులు అందజేస్తారని ఆశిస్తున్నాను నీటిని త్రవ్వడంలో చిక్కు ఏర్పడింది ఏటికాల్వల భూములవద్ద వ్యవసాయ నూతులు త్రవ్వుతున్నారు అది అనవసరం ఏటికాలవలు ఉండి నీటి సరఫరాచేసే పొలములలో బావులు త్రవ్వకుండ మెట్టు చెర్వుల పొలములలోగాని, మెట్టు ప్రాంతాలలో ఈబావులు ఇచ్చి ఎలెక్ట్రిసిటీ ఇస్తే మనదేశంలో ఆహారధాన్యాలు ఎక్కువగా ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుంది. ఆది ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

N.G.Os. గ్రామాధికారులు కరువులో చాల ఇబ్బందులు పడుతున్నారు. తక్కువ జీతాలవారు తమకుటుంబాలు గడుపుకొనడమే కష్టముగా ఉంటున్నది మన ప్రభుత్వంవారికి అన్ని విధాల సహకరించి వారి సమస్య తక్షణమే పరిష్కారం చేస్తారని గౌ. అర్థిక మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు త్వరలో పరిష్కారం చేస్తారని ఆశిస్తూ విజ్ఞప్తి చేస్తున్నాను.

మన రాష్ట్రములో హరిజన సమస్యలు చాలవరకు చక్కబడుతున్నవి కాని వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వడంలో జాప్యం అవుతోంది. కారణం ఆస్థలాలవారు కోర్టులకు పోవడం, ఆ భూమిని స్వీకరించడానికి ఉద్యోగస్థులు దర్యాప్తు చేయడం, ఈవిధముగా ఎంతో సమయం గడచిపోతోంది, జాప్యం అవుతోంది. కేవలం ఎకరానికి మూడు నాలుగువేలు పెట్టితేగాని దొరకడంలేదు కనుక ఈపద్ధతి మానివేసి హరిజనులకు ఇళ్ళ స్థలాలకొరకు ఆర్థిక సహాయంచేస్తే ఎవరికి కావలసిన స్థలమువారు సంపాదించుకొని గృహాలు నిర్మించుకొనుటకు అవకాశం ఉంటుంది. కనుక స్థలాలు లేనివారికి ఆర్థిక సహాయం కల్పించాలని కోరుతున్నాను.

[Mr. Deputy Speaker in the Chair]

స్వర్ణకారులకు వృత్తులులేవు. పదిమందికో ఆపరేటివ్‌మీద డబ్బు ఇస్తున్నారు. మాట నలుకు బడిగల పెద్ద మనుష్యులకు డబ్బు లభిస్తోంది బీదవారికి అవసరమైనవారికి దొరకడంలేదు. కనుక ఇండివిడ్యుయల్సుకు లోన్సు ఇస్తే చిన్న కుటీర పరిశ్రమలు నెలకొల్పుకొని జీవించే అవకాశం ఏర్పడు తుంది. చేనేతవారికికూడ అదే సమస్యలు ఏర్పడినాయి వారికికూడ లోన్సు ఇచ్చే ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను సముద్రప్రాంతంలో చేపలు పట్టుకొని జీవించే ప్రజల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. వారికి వ్యవసాయ భూములులేవు చేపలు తీసుకుపోయి తిండిగింజలకు అమ్ముకొని జీవిస్తారు. ఇవాళ కరువు పరిస్థితులు ఏర్పడిన కారణంచేత వారికి ఆహారపదార్థాలు అందుబాటులోలేవు. కాబట్టి, తక్షణమే సముద్రప్రాంతంలో ఉన్న ప్రజలకు చౌకడిపోలు ఏర్పాటుచేసి రేషన్ ఇప్పించి వారికి ఉన్న ఇబ్బందులు తొలగిస్తారని ఆశిస్తున్నాను గత సంవత్సరం నెల, రెండు నెలలలోపల ఆంధ్రరాష్ట్రంలో పేదప్రజలకు హరిజనులకు భూమి పంపిణీ చేశారు, చాలా సంతోషము కాని వారికి తాత్కాలిక పట్టాలు ఇచ్చారుగాని, శాశ్వత పట్టాలు ఇవ్వలేదు సర్వే కాకపోవటంవల్ల పట్టాలు ఇవ్వలేదు. వారికి ఇచ్చిన భూములు ఎక్కడ ఉన్నవో తెలియక పేదప్రజలు భూములలో ప్రవేశించలేదు. వెంటనే సర్వే సెటిల్‌మెంట్ చేయించి, వారికి భూములకు శాశ్వత పట్టాలు ఇప్పించి, భూమి అభివృద్ధి చేసు కోటానికి ధనం సహాయంచేసి, హరిజనాభ్యుదయానికి తోడ్పడవలసిందిగా కోరుతున్నాను. మన ఆర్థికమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు హరిజన గిరిజన ఆర్థికాభివృద్ధి తోడ్పడి దేశాన్ని సస్య శ్యామలంచేసి భారతదేశంలో వారు గొప్ప పేరు తెచ్చుకొంటారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను, జైహింద్

శ్రీ విఠల్‌రెడ్డి (నర్సాపూర్).—అధ్యక్షా, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, అందుకు పరిష్కార మార్గాలు వారి ఆర్థిక స్థోమత పెంచే మూల విధానాలు ఆర్థికమంత్రిగారు తమ బడ్జెట్ ఉపన్యాసంలో ప్రస్తావించలేదు. భూసంస్కరణలు తెస్తామని, భూమిలేని పేదవారికి భూమి పంచిపెడతామని చాలా సంవత్సరాలనుండి అంటున్నారుగాని, ఇంతవరకు అందుకు ప్రయత్నం చేసింది లేదు. భూసంస్కరణము తేలేదు. అందుకు సంబంధించిన బిల్లును ప్రక్కకు నెట్టటం జరిగింది. హైదరాబాద్ కౌలుదారీపట్టంలోని అభివృద్ధి సెక్షన్స్ ఆ బిల్లులో చేర్పలేదు, విపరీతంగా తొలగింపులు జరుగుతున్నవి. బడ్జెట్ వస్తున్నదంటే ఇక మామీదైన పన్నులు పడుతున్నవి అని ప్రజలు, రైతులు భయపడుతున్నారు. మొన్న కేంద్రంలో రైతులపైన విపరీతంగా పన్నులు వేయడం జరిగింది. 101 కోట్ల రూపాయలు పన్నులు వేశారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —వేటిమీద పన్ను వేశారో చెప్పండి.

శ్రీ విరల్‌రెడ్డి —బట్టలమీద వేశారు బట్టలు రైతులు తీసుకొంటున్నారు.

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —ఫయిన్‌క్లాత్‌మీద వేశారు

శ్రీ విరలరెడ్డి—సిగరెట్‌మీద వేశారు, నూలు బట్టల మీద వేశారు.

శ్రీ డాక్టర్ ఎం చెన్నారెడ్డి .—మామూలు సిగరేట్‌పై పన్ను తక్కువ చేయబడింది. ఖరీదైన సిగరెట్స్‌పై పెంచబడింది వారికి ఏ సిగరేట్ త్రాగేవారిపై అభిమానం ఉన్నదో తెలియదు.

శ్రీ వి శ్రీకృష్ణ —ఖరీదైన సుగర్‌మీద వేశారా ? చౌక సుగర్‌మీద తగ్గించారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —అందుకే వివరాలు చెప్పనున్నాను ఊరికే స్వీపింగ్‌గా ఉపన్యాసం చేస్తే బాగుండదు ఐటమ్‌వయిజుచేసి, ఇది పద్ధది అని చెప్పండి. ఫాక్ట్స్ ఎవరూ డినయి చేయరు.

శ్రీ విరల్‌రెడ్డి —వేటిపైన పన్నులు వేశారో పేపర్స్‌లో వచ్చింది 18 సం ల నుండి పరిపాలన చేస్తున్న కాంగ్రెసు ప్రభుత్వం టొకు వ్యాపారస్తులను కంట్రోలు చేయకుండా ఉంది. రైతు పంట పండించి మార్కెట్‌కు తీసుకుపోతే, ఈ టోకు వ్యాపారస్తులు బ్యాంకులనుండి అప్పులు తీసుకువచ్చి, వారినుండి చాలా చౌకగాకొని ఇతరులకు హెచ్చు ధరలకు అమ్ముతున్నారు ఈ టోకు వ్యాపారస్థులను, ఈ టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం కంట్రోలు చేయటంలేదు. వారు ఇష్టం వచ్చినట్లు రైతులను దోచుకోటానికి అవకాశం కలుగజేస్తున్నారు ఈ ప్రభుత్వం వడ్డీ వ్యాపారాన్ని అదుపులో పెట్టే పరిస్థితిలోలేదు వడ్డివ్యాపారస్తులు గ్రామాలలో రైతులకు కూలీలకు విపరీతమైన హెచ్చు వడ్డీలకు అప్పులిచ్చి దోచుకొంటున్నారు వడ్డీ వ్యాపారస్తులవద్ద ఎంతో గుప్త ధనం ఉంది వడ్డీ వ్యాపారస్తులను అదుపులో పెట్టడానికి సహకార సంఘాలు పెట్టారు కాని అవి సక్రమంగా పని చేయటంలేదు. ఇరిగేషన్‌కు బడ్జెట్‌లో కేటాయించిన డబ్బు సరిపోదు ఇరిగేషన్‌కు ఎక్కువ కేటాయించవలసిన అవసరం ఉంది. విద్యుచ్ఛక్తి దేశంలో సంపదను ఉత్పత్తిని పెంచుతుంది. మన బడ్జెట్‌లో పెట్టుకొన్న అవసరాలకు విదుచ్ఛక్తికి కేటాయించిన డబ్బు సరిపోదు బంచరాయి భూమి తరతరాలుగా సేద్యం చేస్తున్నవారికి ఇంతవరకు పట్టాలివ్వలేదు. రైతులు కూలీలు పట్టాల విషయంలో తహసీల్ ఆపీసుల చుట్టూ ఎంతో కాలంనుండి తిరిగినా ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదు వడ్డీ వ్యాపారస్తులను అదుపులో పెట్టాలంటే టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం జాతీయం చేయాలి టోకు వ్యాపారస్తులను అదుపులో పెట్టాలంటే బ్యాంకులు జాతీయం చేయాలి పోయిన సెషన్‌లో చెన్నారెడ్డిగారు బ్యాంకులు జాతీయం చేయాలని చెప్పారుగాని చివరకు అవి వెంటనే జాతీయం చేయటానికి ఒప్పుకోలేదు. జాతీయం చేసే విషయం వచ్చేటప్పటికి అందుకు వ్యతిరేకంగా పెద్దపెద్ద వర్గాలు వత్తిడి చేస్తాయి.

పంచాయితీ రాజ్యంలో ఆశ్రితపక్షపాతం దుర్వినియోగం, బంధుప్రీతి విపరీతంగా పెరిగిపోయింది. చెన్నారెడ్డిగారు పంచాయితీరాజా మంత్రిగా ఉన్నప్పుడు నేను ఈ విషయాలు వారిదృష్టికి తెచ్చాను వారు తొందరగా చర్యలు తీసుకొంటామన్నారు. కాని తర్వాత వారు ఫయినాన్స్ మంత్రి అయినారు. ఈనాడు పంచాయితీరాజులో విపరీతంగా బంధుప్రీతి, దుర్వినియోగం పెరిగిపోయింది. ఉదాహరణకు

నర్సాపుర తాలూకా మాజీ అధ్యక్షు జగన్నాధరావుగారు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు ఉచితంగా పశువులు దొరికితే తన ఇంటిలో కట్టివేసుకొన్నాను ఇంతవరకు, వారిపైన చర్య లీసుకోలేదు. చెన్నారెడ్డిగారు ఎన్నోసార్లు చర్య తీసుకొంటామని చెప్పారుగాని ఇంతవరకు ఆ ఫయిల్ ఎక్కడుందో, ఎక్కడకు పోయిందో, ఎక్కడ దాచిపెట్టబడిందో, ఏ మినిస్టర్‌దగ్గర ఉన్నదో తెలియటంలేదు. జగన్నాధరావుగారు పంచాయితీరాజు మంత్రిగారి అల్లుడు అందుచేత ఆయన పైన చర్య తీసుకోవాలంటే జంకటం జరుగుతున్నది ఆశ్రితపక్షపాతానికి, బంధుప్రీతికి హద్దులేకుండాపోయింది, కొత్తపల్లి అనే గ్రామంలో వేరేగ్రూపుకు సంబంధించి ఆ పంచాయితీ సర్‌పంచ్‌పై నోకాన్‌ఫిడెన్స్ మోషన్ తేస్తే అతనికి స్టే ఆర్డర్ వస్తుంది పంచాయితీరాజు డిమాండ్ వచ్చినప్పుడు డిటెయిల్డ్‌గా లిస్టు ఇవ్వటానికి ప్రయత్నం చేస్తాను. మంత్రిగారు ఈ విషయాలన్నీ నోట్ చేసుకొని ఇప్పటికైనా చర్యలు తీసుకొంటారని ఆశిస్తున్నాను ఈ బడ్జెట్ రైతులయొక్క ఆర్థిక పరిస్థితి పెంచటానికి తోడ్పడటం లేదు రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన విషయాలు, వడ్డీ వ్యాపారస్తుల టోకు వ్యాపారస్థుల దోపిడిని, భూసంస్కరణలను గురించి, బంచరాయి విషయం గురించి ఆర్థికమంత్రిగారు తమ బడ్జెట్ ఉపన్యాసంలో ప్రస్తావించలేదు ఇప్పుడు నేను చెప్పినవన్నీ ఆచరణలో పెట్టినప్పుడే మన ఉత్పత్తి పెరుగుతుంది ఈ విషయాలన్నీ మంత్రిగారు తిరిగి ఆలోచించగలరని నేను కోరుతున్నాను

శ్రీ పి లక్ష్మణరావు (బందరు) — అధ్యక్షా, గౌరవనీయులైన డాక్టర్ చెన్నారెడ్డిగారు ప్రవేశపెట్టిన budget ను హృదయపూర్వకంగా ఆమోదిస్తూ బందరు పట్టణం గురించి బందరు రేవుయొక్క స్థితిగతులగురించి కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. బందరు చాల పురాతనమైన పట్టణం అని గౌరవ సభ్యులు అనేకమంది చెప్పడం సంభవించింది. ఇప్పుడు బందరు పట్టణం ఆంధ్రరాష్ట్రంలో రెండవ మునిసిపాలిటి అయి ఉన్నది మొదటినుంచి అది కొద్ది కాలంలో సెంచనరీ కూడ చేయబోతున్నది కాని అటువంటి బందరు పట్టణాన్ని ప్రభుత్వంవారు శీత కన్నువేసి చాల దిగజార్చి ఉన్నారు. బందరులో స్త్రీలు చదువుకోడానికి రెండు high schools ఉన్నాయి. ఒకటి Government school, రెండవది మునిసిపాలిటిది. వారు మొగ పిల్లల కాలేజికి వెళ్ళి చదువుకోవలసి వస్తున్నది కొంతమంది ఆ కాలేజికి పోవడానికి అభ్యంతరం పడుతూ ఇతర ఊళ్ళకువెళ్ళి చదువుకోవాలంటే వారి ఆర్థిక పరిస్థితులు సహకరించక వారు మాని వేయడం సంభవిస్తున్నది కాబట్టి బందరులో ఒక స్త్రీ కాలేజిని ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. బందరురేవు develop అయితే తప్ప బందరు పట్టణం develop కావడానికి అవకాశాలులేవని చెప్పక తప్పదు గౌరవనీయులైన చలపతిరావుగారు చెప్పినట్లుగా బందరు చాలపురాతనమైన పట్టణం. ఈమధ్య నెలరోజులక్రిందట విధానమండలి చైర్మన్‌గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ఒక పెద్ద statement ఇచ్చారు ఆ statement అక్షరాల నిజమని చెప్పక తప్పదు. బందరురేవు పట్టణం ఇంగ్లీషువారు ఉండగా చాల ఉచ్ఛదశలో ఉండేది. అనేక లక్షల టన్నుల వేరుసెనగపప్పు, ఆముదపుపిండి అనేక రకాలైన ఆహార ధాన్యాలు ఎగుమతులు దిగుమతులు జరుగుతూ ఉండేవి. చాల ఉచ్ఛదశలో ఉండేది ఆరేవుమీద ఇంచుమించుగా 4,5 వేల మంది ఆధారపడి ఉన్నారు. ఆంధ్ర ప్రభుత్వంవారు ఆరేవు అభివృద్ధికి రు. 48 లక్షలు sanction చేశారు. 1934 లో నైజాము నవాబుగారు బందరురేవులో హార్బరు కట్టాలన్న దృష్టితో బందరురేవు పట్టణాన్ని అడిగారు కాని రాజకీయ పరిస్థితులవలనగాని లేక వేరే ఇతర కారణాలచేతగాని నైజాము

నవాబుగారికి ఇవ్వడానికి నిరాకరించారు తదుపరి 1954 నుంచి 1961 వరకు బందరురేవులో ఇనుపరాయి విపరీతంగా ఎగుమతి అవడం సంభవించింది ఇంచుమించుగా సంవత్సరానికి average న 2 లక్షల టన్నులపై చిల్లర ఎగుమతి అవుతూ ఉండేది మన ప్రభుత్వంవారు ఏమి శ్రద్ధ పుచ్చుకోనప్పటికీ, ప్రభుత్వంవారు ఏమి develop చేయనప్పటికీ అక్కడ ఉన్న shipping agents చాల కష్టపడి ఆరేవును ఏవిధంగానైనా నిలబెట్టుకోవాలనే దృష్టితో సంవత్సరానికి average న 2 లక్షల టన్నుల చొప్పున ఎగుమతిచేస్తూ నిలబెట్టుకొన్నారు కాని M M.T C. వారు 1960 నుంచి interfere అయి ఆరేవునుండి ఎగుమతులు ఎక్కువగా సాగకుండా చేయడానికి వారు చాల వికృవియన్‌గా బిహేవ్‌చేస్తూ అభివృద్ధి నిరోధకమైన పనులు అన్నీ చేసుకుంటూ వచ్చారు. 1954 లో port average ఇంచుమించుగా 400 టన్నులు ఉండేది Port average 400 టన్నులు ఉండేవి Port average 400 టన్నులు ఉన్న రోజులలో 2 లక్షలు ఎగుమతి చేశాము M M T C వారు ఏదో విధంగా port నుంచి సరుకు ఎగుమతి చేయకూడదని అనే దృష్టితో port average 1400 టన్నులు చేశారు 1400 టన్నులు హార్బర్ port లో కూడ ఇవ్వడానికి వీలులేనటువంటివి M M.T.C. వారు ప్రత్యేకంగా మద్రాసు హార్బరులో ఎగుమతి చేసుకోడానికి అని కోటి రూపాయలు వ్యయంచేసి ఒక మిషనరీ పెట్టినారు. ఆ మిషనరీద్వారా గంటకు రెండువేల టన్నులు ఎగుమతి చేయడానికి అవకాశం ఉన్నది. కాని, ఆ మిషనరీకి సరుకు అందుబాటులో లేదన్న దృష్టితో బందరునుంచి ఎగుమతి stop చేసి, average ని పెంచి నెమ్మదిగా ఆ ఇనుపరాయి ఖనిజాన్నంతను బళ్ళారి, హాస్పేట, బయువరం సైడ్‌నుంచి మద్రాసుకు తరలించడం సంభవిస్తున్నది ఆంధ్రరాష్ట్రంలో ముఖ్యమైన minor ports రెండే ఉన్నాయి ఎగుమతులు దిగుమతులు సాగుతున్నవి. ఒకటి కాకినాడ, రెండు బందరు, తెలంగాణాకు గాని ceeded districts కు గాని కృష్ణా జిల్లాకు గుంటూరు జిల్లాకు అన్నిటికీ బందర centrally located place. సరుకులు అక్కడినుంచి ఎగుమతులు దిగుమతుల చేసుకున్నట్లయితే చాల లాభకరంగా ఉంటుంది. పైగా ఇప్పుడు బయువరంలో కావలసినంత iron ore ఉన్నదని ప్రభుత్వంవారు అంచనా వేశారు. బయువరం నుంచి కాకినాడకు 220 మైళ్ళు ఉన్నది. బయువరం నుంచి బందరుకు 150, 160 మైళ్ళు ఉంది బయువరం నుంచి కాకినాడకు పోయిన దానికంటె బయువరం నుంచి బందరుకు పోయిన సరుకు 5 రూపాయలకు తక్కువ తేడా లేకుండా ఉంటుంది. దానిని బట్టి చూస్తే ఒక్కొక్క స్టీమరుకు ఇంచుమించుగా 10 వేల టన్నులు ఎగుమతిచేసి నట్లయితే 5 రూపాయల difference లో voyage లోనే ఇంచుమించుగా 50 వేల రూపాయలు లాభకారిగా ఉంటుంది ఇంత లాభకారిగా ఉన్నప్పటికీ బందరు నుంచి ఎగుమతి చేయకుండా కాకినాడనుంచి ఎగుమతి చేయడం మొదలు పెడుతున్నారు. ఇది చాల హాస్యాస్పదం. ప్రభుత్వంవారు Central Government కు వ్రాసి M M.T C. వారితో గట్టిగా చెప్పి బందరునుంచి ఇనుపరాయి ఎక్కువగా ఎగుమతి అయ్యేటట్లుగా చూడాల్సిందిగా ప్రార్థిస్తున్నాను. రెండవది, Fishermen Community గురించి చెప్పక తప్పదు. ప్రస్తుత budget లో Fishermen Community గురించి ఎవరూ మాట్లాడినదిలేదు. Fishermen Community లో ఆంధ్రరాష్ట్రంలో ఇంచుమించుగా 40 లక్షలమందిపై చిల్లర ఉన్నారు. అంటే—30 తెగలుగా 40 లక్షలమంది ఉన్నారు వీరు హరిజనులకంటె చాల వెనుకబడి ఉన్నారు అని గౌరవసభ్యులు చాలమంది చెప్పారు. ఈ Fishermen Community వి

ఏవిధముగానైనా Schedule Tribes లో చేర్పించాలని 35 మంది M.L.As. చీఫ్ మినిష్టర్‌గారి దగ్గరకు Fisheries మినిష్టర్‌గారి దగ్గరకు deputation వెళ్ళారు Fishermen Community యొక్క పరిస్థితులు worst than Harijans అని మన Fisheries Minister అయిన రామస్వామి నాయుడుగారు strong గా recommend చేశామని తెలియపరచడం సంభవించింది వారే కాదు Social Welfare Minister కూడ recommend చేశారు అని రామస్వామి నాయుడుగారు చెప్పుతున్నారు నిజంగా వారియొక్క పరిస్థితులు హరిజనులకంటె వెనుకబడి ఉన్నాయని చెప్పక తప్పదు. ఈమధ్య Social Welfare Research Institute వారు research చేసినారు. Fishermen Community వారు 2% చదువరులు ఉన్నారని, అదైనా Primary education ఉన్నదని వారు గవర్నమెంటుకు తెలియపరిచారు అటువంటి పరిస్థితిలో Fishermen Community కి separate hostels maintain చేసివారికి విద్యా శౌకర్యం కలిగించి ముందుకు తీసుకువస్తే తప్ప వారు ఆర్థికంగా గాని రాజకీయంగా గాని ముందుకు రావడానికి అవకాశాలులేవు ఆంధ్రరాష్ట్రంలో ఉన్న tanks అన్నీ ఇదివరకు Fisheries Department కు ఉండేవి Fisheries Department, societies వాళ్ళకే యిస్తూ ఉండేవాళ్లము ఇప్పుడు అది పంచాయితీ రాజ్యానికి మార్చిన తర్వాత పంచాయితీవాళ్ళు వేలంపాట పెట్టడం, వేలంపాటలో Fishermen Community వారు compete చేయలేకపోతున్నారు చేపలు ప ట్టవారు compete చేయలేక కూలిపనికి పోయే పరిస్థితి వచ్చినది. దీనివలన Fishermen community కి చాల విపరీతమైన నష్టం కలుగుతున్నది. పంచాయితీరాజు డిపార్టుమెంటులో tanks అన్నీ Fisheries Department కు transfer చేసి అవి సొసైటీస్‌కే ఇచ్చినట్టయితే Fishermen Community వారు ఆర్థికంగా ముందుకు పోవడానికి అవకాశాలు వస్తాయి అంతేగాక, ఫిషర్‌మెన్ కమ్యూనిటి వుంది. సముద్రంపై వేటకు వెడితే వారి వలలపై పన్ను వేస్తున్నారు. స్వతంత్రం వచ్చిన తరువాత ఉప్పుకు పన్ను లేదన్నట్టుగా, సముద్రంపై వేటకు వెళ్లి చేపలు పట్టుకునే వీరి వలలపై పన్ను వేయడం ఎంత విచారించదగిన విషయమో యోచించవలసినదిగా కోరుతున్నాను. దీనిని వెంటనే తొలగించవలసినదిగా నేను తమద్వారా ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను.

శ్రీ వి. సన్యాసినాయుడు (యలమంచిలి) —అధ్యక్షా, మన గౌరవనీయులైన ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టిన మిగులు బడ్జెటును బలపరుస్తూ కొన్ని విషయాలను ఈ సందర్భములో మీ ద్వారా ప్రభుత్వదృష్టి కి తీసుకురావలయుననుకుంటున్నాను.

1965 వ సంవత్సరములో విశాఖజిల్లాలోని ఎలమంచిలి తాలూకాలో వర్షాభావం ఏర్పడి, చాలా తీవ్ర పరిస్థితులకు దారితీసినది. ఆసందర్భములోనే గౌరవనీయులైన మన వ్యవసాయ శాఖామంత్రిగారు రెవిన్యూ మంత్రిగారు కూడా ఆ ప్రాంతంలో పర్యటన జరిపారు. రెవిన్యూ శాఖామంత్రిగారు ఆ సమయములో రెమిషన్ వచ్చిన రైతాంగానికి కూడా తక్కావి లోన్స్ వసూళ్ళ వాయిదా వేస్తామని కూడా సెలవిచ్చారు తరువాత, రెమిషన్స్ వెంటనే ప్రకటించాలనికూడా అప్పుడు సెలవిచ్చారు. శిస్తులు వసూళ్ళు జనవరి నెలనుండి మార్చి నెలాఖరులోపల జరగవలసి వుంటుంది. అయితే నీకింత రెమిషన్ వస్తుందని ఇప్పటివరకు ఏరైతుకు కూడా తెలియపరచబడలేదు అక్కడ. ఉద్యోగులుమాత్రం

రెమిషన్ విషయం తరువాత చూద్దాం, ముందు పన్ను చెల్లించండి అంటున్నారు బలవంతంచేస్తున్నారు. ఇటువంటి విధానం గాకుండా, మంత్రిగారు ఇంతకుముందు అక్కడ చెప్పినట్లుగా వెంటనే రెమిషన్ ప్రకటించి తక్కావీ లోన్స్ వసూళ్ళు వాయిదావేసి, అందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను

తరువాత, గత సంవత్సరంలో వర్షాభారం ఏర్పడడం వలన జిల్లా మొత్తంలో విత్తనాలన్నీ నాశనం అయిపోయాయి ఈసంవత్సరం తొలకరి త్వరగా గనుక వస్తే నాటు వేసుకోడానికి అవకాశంలేదు. రైతాంగం, తూర్పు గోదావరి జిల్లానుండి, శ్రీకాకుళం జిల్లానుండి విత్తనాలు తెచ్చుకొనడానికి గాను పర్మిట్సు ఇప్పించ వలసినదిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

కరువు పనులను కూడా టేకప్ చేస్తామని ఆఆజిల్లాలో పర్యటన సందర్భంలో మంత్రిగారు వాగ్దానం చేశారు. కేవలం ఒక లక్షా యాభై వేలు మాత్రమే ఒక జిల్లాకు ఇచ్చారట. అది సమితి వైజుగా ఇచ్చినట్లయితే ఒక వెయ్యి రూపాయిలు కూడా రావు ఒక రోడ్డు మాత్రం నిర్మిస్తున్నారు. మిగతా ప్రాంతంలోని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు అందువలన, ఈ విషయంలో ప్రభుత్వం తిరిగి యోచించి, కరువు పనులకు ఇంకా అదనంగా ఎక్కువ మొత్తాలను కేటాయించి ఈ క్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి పూనుకొనవలసినదిగా కోరుతున్నాను

ప్రస్తుత ఆహార పరిస్థితి దృష్ట్యా, విశాఖపట్టణం టౌన్‌లో రేషనింగ్ ఇంట్రడ్యూస్‌చేసి, అక్కడికి సప్లయి చేస్తున్నారు. మిగతా పల్లె పట్టులలో పరిస్థితి ఏమీ బాగుండలేదు. బాగా పండితే మాత్రం అక్కడ ఏవిధమైన సమస్య వుండేదికాదు. గత సంవత్సరం మెట్టపంటలు, పలుపు పంటలు, చెరకు తోటలు అంతా నాశనం అయిపోయినవి అందువలన ఈ సంవత్సరం అక్కడ పరిస్థితి ఏమీ బాగుండలేదు అందువలన, శ్రీకాకుళం, విశాఖ, తూర్పు గోదావరి జిల్లాలను ఒక జోన్‌గా ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతంలోని ప్రజలు ఈ సమస్యను పరిష్కరించుకొనడానికి వీలుగా వుంటుందని మనవి జేస్తున్నాను అందుకు ప్రయత్నించవలసినదిగా తమద్వారా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

విశాఖపట్టణం టౌన్‌లో రేషన్‌వుంది ఆ జిల్లాలో తక్కిన ప్రాంతమంతటికీ కూడా ఆహార ధాన్యాల సప్లయికి ప్రభుత్వం గనుక పూనుకోకపోతే ప్రజలు మలమల మాడిపోతారు మిగిలిన జిల్లాలలో ప్రభుత్వం 75 పర్సెంట్ లెవీ తీసుకుంటుంది మిగతా 25 పర్సెంట్ ప్రభుత్వ అనుమతితో సరఫరా చేయాలి. మిల్లర్సు, మా జిల్లాలోవున్న మిల్లర్సు అంతా ధాన్యంలేక మిల్సు మూసివేశారు వారికి పర్మిషన్ ఇస్తే వారు ప్రజలకు కొంతలో కొంత అయినా సరఫరా చేయడానికి అవకాశం కలుగుతుంది. దానిని గూర్చి యోచించవలసినదిగా కోరుతున్నాను

హల్లర్ మిల్లులు, షెల్లరు మిల్లులు వున్నాయి. మా ప్రాంతంలో షెల్లర్ మిల్లుతో రెండు హల్లర్సు కూడా వుంటాయి. అంతేగాకుండా, అడిషనల్ ఫామిలీ కన్‌సంప్షన్‌కొరకు ఆడేవి. వాటిపై నిర్బంధాలు పెడుతున్నారు. అందువలన ప్రజలకు చాలా ఇబ్బందిగా వున్నది. 65 లెవీ ఆర్డరు ప్రకారం ఆ ప్రెమిసెస్‌లో వున్న హల్లర్ ఆడకూడదని అధికార్లు నిర్బంధాలు విధిస్తున్నారు. ఫామిలీ కన్ సంప్షన్ కొరకు వినియోగించేచోట ఎగ్జంప్షన్ ఇవ్వవలసినదిగా కోరుతున్నారు

స్వర్ణకారుల విషయమున్నది. వారి పిల్లలకు ఉచిత విద్యను ప్రభుత్వం ఇప్పించడానికి ప్రభుత్వం పూనుకున్నది అయితే ఒక స్వర్ణకారుడు చనిపోయినప్పుడు అతని అన్నదమ్ములలో ఒకరు ఆ ఫామిలీకి గార్డియన్‌గా వుండడం జరుగుతుంది అప్పుడు ఇది వర్తించదని అంటున్నారు అది చాలా అన్యాయం వారి గార్డియన్ ఎవరు అయినప్పటికి కూడా ఆ పిల్లలందరికీ ఉచిత విద్యను ఇప్పించ వలసినదిగా కోరుతున్నాను. దీనితోబాటుగా, ఆయా మునిసిపల్ ఏరియాస్‌లోవున్న స్వర్ణకారులకును మునిసిపల్ టాక్సునుండి ఎగ్జంప్ట్ చేసినట్లుగా తెలిసింది అయితే పంచాయితీ ఏరియాలోవున్న స్వర్ణకారుల విషయం ఏమిటి ? ఆ విషయంలో మంత్రిగారికి రిప్రజెంటేషన్ కూడా పంపించడం జరిగింది. వారిని కూడా ఆ పంచాయితీ పన్నునుండి ఎగ్జంప్ట్ చేయవలసినదిగా సవినయంగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

యన్.జి.ఒన్. విషయం మిత్రులు చాలామంది చెప్పారు ఇందు పోర్తుక్లాస్ ఎంప్లాయిస్ పరిస్థితి చాలా అధ్వాన్నంగావుంది. వారికి ఇచ్చే జీతం ఒక్క మనిషికికూడా ఈనాడు సరిపోదు. యన్.జి.ఒన్. కూడా వీరితోసహా తగు సదుపాయములను కలగజేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఓల్డ్ ఏజి పెన్షన్స్ విషయమున్నది దీనివలన కొంతమంది సుకపడుతున్నమాట వాస్తవమే. అంతేగాక, దిక్కులేనివారు, వికలాంగులు కుష్టు రోగులు వీరికి కూడా ఇటువంటి సదుపాయమును కలుగజేయవలసినదిగా నేను కోరుతున్నాను ప్రభుత్వం ఈ విషయమునుగూర్చి తప్పకుండా యోచిస్తుందని ఆశిస్తున్నాను

ఇంక, ఆరోగ్య విషయం ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్సులోను ఒక లేడీ డాక్టరును ప్రొవైడ్ చేయవలసిన అవసరం ఈనాడు ఎంతయినా వున్నది ముఖ్యంగా మా ఎలమంచిలి తాలూకాకు ప్రసూతి, ఇతర విషయాలు చూచే నిమిత్తం వెంటనే లేడి డాక్టరును ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

వ్యవసాయ కూలీలకు సంవత్సరంలో సాధారణంగా మూడు, నాలుగు నెలలకంటె ఎక్కువ పని దొరకదు. మిగిలిన ఎనిమిది మాసాలూ వారు చాలా ఇక్కట్లు పడవలసివస్తున్నది. గ్రామసీమలలో స్మాల్‌స్కేల్‌లో చిన్నచిన్న ఇండస్ట్రీస్ ఏర్పాటుచేస్తే వారికి జీవనభృతి ఏర్పడుతుంది. ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. నాగయ్య (గుంటూరు—I) :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు ప్రతిపాదనలు ప్రజాస్వామ్య సిద్ధాంతానికి కూడా ఏమంత సుకరముగాలేవని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. ఈ సంవత్సరాంతానికి 11 కోట్ల 68 లక్షల తరుగు అన్నారు. అంటే, ఇదివరకులాగా, ఎలక్షన్సు అయిన వెంటనే ప్రజలపై దానికొరకు తిరిగి పన్నులు వేస్తారన్నమాట. కాని, లాండ్ రెవిన్యూ, సేల్స్ టాక్సు, మోటర్ వెహికిల్ టాక్సు ఈ మొదలైనవి ఈ ప్రభుత్వం సక్రమంగా కలెక్ట్ చేయలేదనేది మనం ఎన్నో సంవత్సరాలుగా అనుకుంటున్న విషయమే.

పన్నులు వేయడంతప్ప ఏమీ చేసే పరిస్థితిలేదు ఈ నెలాఖరుతో మూడవ పంచవర్ష ప్రణాళిక అయిపోతోంది. ప్రణాళికలతో 15 సంవత్సరాలు చూశాము. 11 సంవత్సరాలనుంచి అవడి కాంగ్రెసు సమావేశంనుంచి సోషలిస్టు సమాజం ఏర్పాటు చేయడానికి జయపూరు సమావేశంవరకు

ఉపన్యాసాలు చూస్తున్నాము 15 సంవత్సరాల తరువాత అభివృద్ధి ఏమంటే—ఒకటి మాత్రం స్పష్టంగా కనుపిస్తోంది అది రోజురోజుకూ పెరుగుతున్న అధిక ధరలు, లంచగొండితనం, దొంగతనం ఎక్కువగా వున్నాయి ఇవన్నీ రావడానికి కారణం ఆహారసమస్య మనదేశంలో ఆహార పంటలకు కావలసిన సూర్యరశ్మి వుంది, మంచి భూమి వుంది, వ్యవసాయం బాగా తెలిసిన రైతులు వున్నారు గత 14–15 సంవత్సరాల నుంచి అమెరికానుంచి ధాన్యం ఇంపోర్టు చేసుకోవడం ఒక అలవాటు అయిపోయింది సులభంగా అక్కడి నుంచి వస్తున్నదని మనదేశాన్ని, రైతులను మరచిపోయారు మొన్న యుద్ధంవచ్చి వారు ఇవ్వను అంటేచు, దేశమంతా క్లిష్టపరిస్థితివచ్చి అంతా నాశనమైపోయే పరిస్థితి ఏర్పడేచు ఈ దేశం గురించి, ధాన్యం గురించి ఆలోచిస్తున్నారు కాని ఇంతకుముందు ఆలోచించిన పాపాన పోలేదు 1964 వ సంవత్సరంలో ధాన్యాలు దిగుమతి చేసుకోడానికి 64 కోట్ల రూపాయల విదేశ మారకం ఖర్చుపెట్టామని చెబుతున్నారు రైతులకు రూరల్ క్రెడిట్ ఇవ్వకుండా, హైబ్రిడ్ విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు ఇవ్వకుండా, కోఆపరేటివ్ ఫార్మింగ్ అమలు చేయకుండా, భూసంస్కరణలు జరపకుండా, బంజరు భూములను పంచకుండా పాలకవర్గము ఉన్నవారికే లైసెన్సులు కోటాలు ఇచ్చిన విషయం అందరికీ తెలుసును ఈ 15 సంవత్సరాలలో ఎరువులు బ్లాకుమార్కెటు కాకుండా సక్రమమైన రేటుకు రైతులకు అందిందా? అందరికి అందలేదని తెలుసు నిద్రపోయే వారినైతే లేపవచ్చు కాని నిద్రపోతున్నట్లు నటించే వారికి చెప్పినప్పటికీ ఉపయోగంలేదు కంఠశోష అయినప్పటికీ చెప్పకతప్పదు అసలు బ్లాకు మార్కెటును ప్రోత్సహిస్తున్నది ఎవరు? ప్రభుత్వమే ప్రోత్సహిస్తున్నది ప్రొక్యూర్‌మెంటు విధానం డిస్ట్రిబ్యూషను విధానం ఎట్లా వున్నాయో చూడాలి మిల్లరు దగ్గరనుంచి 75 పర్సంటు ప్రొక్యూర్ చేయాలి 25 పర్సంటు మాత్రం ప్రభుత్వం చెప్పినవారికే కోటాలు ఇవ్వవలసిన పరిస్థితి వుంది భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రదేశంలో మిల్లరులంతా దానధర్మాలు చేయడం కోసం, దేశాన్ని రక్షించడంకోసం మిల్సు పెట్టుకున్నారు తప్ప అంతకంటె ఏమీ లేదట వారు భూస్వాముల దగ్గరనుంచి కంట్రోలురేటుకంటే ఎక్కువపెట్టి ధాన్యం కొంటున్నారు. రోజుకు 400 బస్తాలు కొంటే ఏ 50 బస్తాలో 70 బస్తాలో లెక్కలలో చూపించి తక్కినది బ్లాకు మార్కెటు చేస్తారు ఇది నగ్న సత్యం మా టౌనులో రోజుకు 200 బస్తాలు ఖర్చు అవుతుంది. 25 పర్సంటు కోట్లకు ఇవ్వాలంటే వారిదగ్గరకూడ డబ్బు తీసుకోవలసిందే, లేకపోతే బియ్యం ఇవ్వరు వారు 75 పర్సంటు ప్రభుత్వానికి ఇస్తారు. వారు ఎక్కువగా పెట్టిన డబ్బు కన్స్యూమర్సుమీద వేస్తారు బ్లాకు మార్కెటులో విచ్చలవిడిగా అమ్ముకుంటున్నారు ప్రభుత్వం వారు చూస్తూనే వున్నారు, అసలు ప్రభుత్వంమీద, చట్టాలమీద వారికి విశ్వాసంలేదు. గుంటూరు పట్టణంలో జిల్లా హెడ్‌క్వార్టర్సులో 150 బస్తాలు బ్లాకు మార్కెటులో అమ్ముకుంటున్నారంటే అది ప్రభుత్వ ప్రోత్సహించడం తప్ప మరేమీకాదు. వారు సేల్సుటాక్సు ఎగగొట్టుతున్నారు అది బస్తాకు ఒకటిన్నర రూపాయలు వుంటుంది 300 బస్తాకు సేల్సుటాక్సు పోతుంది మిల్లు ఆడించినందుకు విద్యుచ్ఛక్తి ఖర్చు అవుతుంది. మీటర్లు వెనుకకుత్రిప్పి పది రూపాయలు లంచాలు ఇచ్చి ఖర్చులేకుండా చేసుకుంటారు సేల్సుటాక్సు ఖర్చు, ఎలక్ట్రిసిటీ ఖర్చు పోతుంది, కన్స్యూమర్సుమీద బరువు వేస్తారు. బ్లాకు మార్కెటును ప్రోత్సహించకుండా వుండాలంటే ప్రభుత్వమే హోల్‌సేల్ ట్రేడును మొత్తంగా తీసుకోవాలి సర్‌ప్లస్ ధాన్యంసేకరించి మొత్తంమిల్లులన్న బిటిషు ప్రభుత్వం కమాండ్ చేసినట్లు కమాండ్‌చేసి నామకః కొంత అమౌంటు లీజుక్రింద ఇచ్చి ప్రభుత్వమే మొత్తంగా ధన్యసేకరణ, డిస్ట్రిబ్యూషను చేస్తేనే తప్ప బ్లాకుమార్కెటు తగ్గించడం అసంభవం. ఇక, మా నియోజకవర్గం గురించి కొన్ని విషయాలు చెబుతాను. గుంటూరు పట్టణం

ఆంధ్రదేశంలో ప్రముఖస్థానం పొందిన విద్యా కేంద్రము అక్కడ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్స్ కా 15 సంవత్సరాలనుంచి ఆందోళన జరిగింది ఇక్కడ మనకు సరిపడా పోస్ట్‌గ్రాడ్యుయేట్ కో లేనందువల్ల వేలకొలది స్టూడెంట్సు సాగర్, ఆగ్రా, బెనారస్, కలకత్తా యూనివర్సిటీలకు వెళ్ళ వస్తోంది ఉత్తర హిందూదేశంలోని యూనివర్సిటీలలో చూస్తే ఆంధ్రులు వేయిమంది అం వుంటారు మాకు గుంటూరులో యూనివర్సిటీ పెట్టనక్కరలేదు, అది పోయింది అది సంజీవ గారికి ఇష్టంలేదని తెలిసింది అది ఎప్పుడో పురుగు నాకిపోయింది కనీసం పోస్ట్ గ్రాడ్యుం కోర్సు ఎం ఎ , ఎం కాం., ఎం ఎస్. సి వంటివి ఈనాటికీ పెట్టడంలేదు ఈబడ్జటులో ఈసంవత్సర పని ప్రారంభించాలని మనవిచేస్తున్నాను గుంటూరు పట్టణంలో—అన్ సర్వేడ్ ఏరియా—అంతకుము నీరులేదు, ఇప్పుడు నీరు వచ్చింది, పది సంవత్సరాలనుంచి గుంటూరు పట్టణానికి అన్‌సర్వేడ్ ఏరియ వాటర్ లైన్స్ వేసుకుంటాము అప్పు ఇప్పించండి, లేక అప్పు తీసుకోడానికి పర్మిషను ఇప్పించండి అడుగుతున్నాము ఎట్లా తీరుస్తారని అడిగారు గుంటూరు పట్టణం 50 లక్షల రూపా ఆదాయం వున్న పట్టణం మేము 16 లక్షలు కోరాము అంతకు ముందు 13 లక్షలే కాని ఎక్కువ అయిందని 16 లక్షలు అంటున్నారు ఈబడ్జటులో ఈ సంవత్సరమైనా అర్బన్ డె మెంటులో అప్పు ఇప్పించడానికి ప్రొవైడ్ చేయలేదు మా దురదృష్టమేమంటే అక డ్రెయినేజి స్కీము విషయంకూడ విచిత్రంగా వుంది బడ్జెటులో చాల పట్టణాలకు ప్రొ చేశారు. మా పట్టణానికి పని మొదలుపెట్టి చాలకాలం అయింది. ఈ సంవ ఆగిపోయింది. అప్పుగాని, గ్రాంటుగాని లేకుండా ఇండియాలో ఏ పట్టణంలో వచ్చిందా అంటే ఎక్కడాలేదు. అది ఆగిపోకుండా ఈ బడ్జెటులో ప్రొవైడ్ చేయాలని మ చేస్తున్నాను మాకు గ్రాంటు యిప్పించవలసిన అవసరం లేదు ఆ ఆశపోయింది. కనీసం ఎల్.ఐ లోనుగాని, ప్రభుత్వం రుణంకాని వచ్చే అవకాశం కలిగించాలని మనవిచేస్తున్నాను. గుంటు పట్టణంలో ఒక ప్రత్యేక పరిస్థితివుంది. టౌనులో మునిసిపల్ లిమిట్స్‌లో ఎండోమెంట్ లా చాల వున్నాయి ప్రభుత్వ స్థలాల్లో—పోరంబోకుల్లో 500 మంది జనం నివసిస్తున్నారు 30 ఏండ్లనుంచి నివసిస్తున్నారు, 15 ఏండ్లనుంచి ఆందోళన జరుగుతోంది. అనేకసార్లు పోలీస వచ్చి వారిని ఖాళీ చేయించడానికి ప్రయత్నం చేశారు. జరగడం లేదు. ఈ నాడుకూడ లేపే పరి లేదు. వారికి ఉచితంగా స్థలాలు యిప్పించమని అడగడం లేదు కోఆపరేటివ్ కన్‌స్ట్ర సొసైటీలు అని సొసైటీలు ఏర్పాటుచేసి 30 వేలనుంచి 50 వేల రూపాయలవరకు రుణాలు యిస్తున్నా వారు 25–30 సంవత్సరాలలో తీర్చు కుంటున్నారు గుంటూరు పట్టణానికి సంబంధించినంతవ రోడ్ మార్జిన్‌లో వున్నవారికి రుణం యిప్పించినట్లయితే—మాన్యాలు అక్వయిర్‌చేసి, లే అవు చేయించి, ప్లాట్సువేసి యిస్తే వారు 3–4 సంవత్సరాలలో తీర్చుకోవడానికి అభ్యంతరం లేదని మ చేస్తున్నాను.

This House then adjourned till Half-Past Eight of the clo on Thursday, the 3rd March, 1966.